ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, సెప్టెంబరు 2, 2008

12 వ శా. స. XIV స. వాల్యూం -- VIII నంబరు -- 1

శక సంవత్సరము - 1930, భాద్రపదం - 11

**TUESDAY, THE 2nd SEPTEMBER, 2008**

**12 L.A. XIV S. VOL-- VIII No. - 1**

**11 - Bhadra, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( పదునాల్గవ సమావేశము : ఏడవ రోజు)

మంగళవారము, సెప్టెంబరు **2, 2008**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానములను గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము –2)
4. సభా కార్యక్రమము(క్వశ్చన్ అవర్ ముగింపు సమయం గురించి)
5. సభా కార్యక్రమము(గౌరవ సభాపతిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానం గురించి)
6. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(ప్రశ్న నెం.51 మరియు 57 కొనసాగింపు)
7. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు
8. ప్రకటనలు
   1. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పాస్ చేసిన బిల్స్‌ను కౌన్సిల్ ఆమోదించి తిరిగి పంపడం గురించి
   2. 04-09-08 తేదీ నాడు చేపట్టు బిల్సుకు ఎమెండుమెంట్స్ ఇచ్చు గడువు గురించి
9. లఘుచర్చ

   విత్తనాలు, ఎరువుల పంపిణీకి సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రుణాల మాఫీ, కొత్తగా రుణాల పంపిణీతోపాటుగా ఇటీవల సంభవించిన వరదల కారణంగా వాటిల్లిన నష్టం, ప్రభుత్వం తీసుకున్న సహాయ, పునరావాస చర్యల గురించి (మంత్రిగారి సమాధానం)


-------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions for the day.

1. Adjournment Motion given notice of by Sri Ch.Rajeshwar Rao Garu and others regarding the need to regularization of services of unorganised workers, contract employees, lecturers, vocational teachers and other contract employees working in many public and private sectors is disallowed.
2. Adjournment Motion given notice of by Sri E.Rajender Garu and others regarding the need to solve the problems of contract lecturers, village secretaries including contract employees working in various Government departments is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the need to solve the problems of contract and outsourcing employees working in Education, Medical and Health energy and Municipal Administration departments in the State is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to regularize the services of contract employees working in Andhra Pradesh GENCO, TRANSCO and also in various Government departments in the State is disallowed.
5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the power supply interruptions in twin cities of Hyderabad and Secunderabad coinciding with “Ramzan” and “Ganesh Festivals” is disallowed.
6. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to immediate repairs to all the roads i.e., roads in the cities, towns and villages which are badly damaged due to rains and also the stopping the road widening works of National Highways causing inconvenience to the people and also leading to the death of innocent people due to accidents is disallowed.
7. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding release of funds to the Metpally Municipality and to pay salaries to the staff of the said Municipality is disallowed.
8. Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah Garu regarding the need to bring a legislation to purchase red jowar seeds and come to the rescue of many ryots of Nizamabad, Adilabad and Karimnagar District who are dependant on the said crop and they are deprived of remunerative price on account of middlemen is disallowed.

All the Adjournment Motions as mentioned have been disallowed. Hon’ble Members are aware of the procedures to be followed thereafter.

SRI AKBARUDDIN OWAISI(Chandrayana gutta): There is no power supply in various parts of the city since yesterday night even though the festivals of Ramazan and Ganesh are in progress. Namaz, Tarawih everything was offered in darkness. Traffic was jammed as no signals were working. Hon’ble C.M. had convened a meeting and assured that there would not be any interruptions in power supply.

(ఎంఐఎం సభ్యులు తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఈ.రాజేందర్, చాడ వెంకటరెడ్డి తమ తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

("ఉత్తుత్తి హామీలు కట్టిపెట్టు, కాంట్రాక్టు ఉద్యోగులకు మేలు తలపెట్టు" " కాంగ్రెస్ పెద్దల ఇంట్లో సంక్షేమం, పేదలు, కార్మికుల ఇంట్లో సంక్షోభం" అని రాసి ఉన్న ప్లకార్డులను తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రదర్శించసాగారు)

MR.SPEAKER : Owaisi Sab, For the Adjournment Motion given by you, you have two options. You please give notice under a different rule. That can be taken up. If you want an immediate solution, if you are quite serious about it, you can have a meeting with the concerned Minister today itself.

SRI AKBARUDDIN OWAISI: This is the state of affairs after the Hon'ble Chief Minister has convened a meeting regarding arrangements for the Holy Month of Ramazan.

MR.SPEAKER: If there are any discrepancies, the Minister will speak to you and sort it out.

SRI AKBARUDDIN OWAISI: Namaz-e-Tarawih was offered in darkness. There was no power supply at the time of Sahr. This is the position on the first day of fasting of the Holy Month of Ramazan.

(NTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP,CPI,CPI(M),TRS AND BJP)

MR.SPEAKER: Now, I am on the contract workers pertaining to private sector and Government sector and in different departments. Now, that is a very big subject. Four political parties have given the same matter. I would request the Floor Leaders to kindly avail the provisions of rules and come back to the House with a proper notice so that it can be taken up for discussion. If you want to make a mention of it, you can raise it in the Zero Hour. If you want a discussion on that, you may avail under different rules.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

MR.SPEAKER : Yesterday, we have decided that. అట్లాగే ప్రశ్నోత్తరాల సమయాన్ని పదిన్నర గంటలవరకు పొడిగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పదకొండు గంటలకు పూర్తి చేయాలని ఒక అవగాహనకు ఎక్కువ మంది సభ్యుల అభిప్రాయంమేరకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(శ్రీ పి. కేశవ్‌నుంచి అంతరాయం)

అదే ఫ్లెక్సిబిలిటీతో that is the consensus reached. So, in a situation like this, Adjournment Motions have been read out. I have enlightened the provisions. అట్లా అని మీకు తెలియనిది కాదు. I request the Hon'ble Floor Leaders to kindly avail those provisions and come back to the House. Now, we will take up the question hour.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO AIMIM PARTY)

SRI AKBARUDDIN OWAISI: All the people are facing inconvenience due to interruptions in power supply. I could not have my sleep for the entire night yesterday.

MR.SPEAKER: Owaisi Sab, I wish that you should have your complete desired sleep. But you are very anxious that this is a problem which needs immediate attention. This aspect is well taken.

SRI AKBARUDDIN OWAISI: For everything and anything people are asking the MLA. What is the MLA doing? What is your party doing? Everybody is questioning us about the interruptions in power supply and saying that we have to offer our prayers in darkness in spite of extending support of the Government

MR.SPEAKER: Minister will sort out that matter.

SRI AKBARUDDIN OWAISI: From 10 p.m. to till morning, I have been trying all the numbers. Nobody was picking up. There was no staff to attend to the problem. There was no power even in the morning. The same is the situation every day. Night prayers and Tarawih prayers were offered in darkness. The Government is making all false promises and announcements but not supplying proper power. Ganesh festival is about to start. Power consumption is increasing.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రేకల్) ః అధ్యక్షా, రెండు నిమిషాల సమయమివ్వండి.

మిస్టర్ స్పీకర్ ః నర్సింహ్మయ్యగారూ, ఆ అంశంమీద మీరు జీరో అవర్‌లో ప్రస్తావించండి. ఇప్పుడు మీరు ప్రస్తావిస్తే ప్రభుత్వ స్పందన, దానిపైన మీ ప్రతిస్పందన అంటే ప్రశ్నోత్తరాల సమయం పక్కకు పోతుంది. నా కోరిక ఏమంటే మీరు ఆ అంశాన్ని జీరో అవర్‌లో ప్రస్తావించండి. లేదా నోటీసు ఇవ్వండి.

SRI AKBAURDDIN OWAISI : If there is a power shortage, the Government can announce saying that there will be a power cut for four hours for a fixed period. That also is not being announced, and power is disconnected from four to six hours especially at the time of Namaz. There is no power supply in Yakutpura till now.

MR.SPEAKER : Owaisi Sab, I fully sympathize with your agony. I do understand the pressures you have to undergo. That is the reason as to why I advise the Hon'ble Minister to have a meeting with you today itself and sort the matter out.

ఉ.8.40

SRI AKBAURDDIN OWAISI: Both Ramazan and Ganesh festivals are being celebrated at the same time but there are frequent interruptions in power supply. Traffic was jammed yesterday night due to non-functioning of the signals. Sir, you people easily reach your destinations, but how can a common man reach his destination? A common man is not able to reach his destination in time.

MR.SPEAKER: Owaisi Sab, you have just now mentioned about the traffic jam outside. Now, why are you trying to jam the Question Hour? Let it move ahead. I have advised the Minister. He will speak to you and sort out the matter.

SRI AKBARUDDIN OWAISI: Sir, they have jammed our night sleep and prevented us from sleeping. Namaz-e-Tarawih started yesterday night but it had to be offered in darkness. Even after the convening of the meeting by the Chief Minister, things have not improved. Let the Government announce that there will be power cut for two to four hours a day. Power cuts are imposed during religious festivals without any announcements whatsoever. People are not getting their sleep. The whole of the night I have not slept. I had been trying to contact various phone numbers but to no avail. Sir, I will dial the concerned phone numbers right now. You can see for yourselves whether you can get any response from them. If they do not give any response to public representatives, you can imagine the plight of a common man.

MR.SPEAKER: Owaisi Sab, that's what I am trying to tell you. Minister Sab will call immediately have a meeting with you and sort out the matter.

SRI AKBARUDDIN OWAISI: Sir, Hon'ble Chief Minister had assured that there will be uninterrupted power supply. You see today's newspaper Sir. It says, 1,000 people are engaged to attend the problem. Where are those thousand people?

MR.SPEAKER: Owaisi Sab, now you have made yourselves very clear. Minister will call for a meeting and sort out the matter. The Chair has come to your rescue. You should appreciate that. The matter was brought through an Adjournment Motion and it has been disallowed. But while disallowing the Adjournment Motion, understanding the sensitiveness of the matter, I have advised the Minister to have a meeting with you immediately and try to do whatever they can. That is the immediate relief you could get through your Adjournment Motion. I have shown you the solution to the problem. After that meeting, if you feel that things have not improved, you always have the option of coming back to the House.

SRI AKBARUDDIN OWAISI: Sir, C.M. had convened a meeting on Friday itself. In spite of that meeting this is the state of affairs. Is the concerned Minister bigger than the Chief Minister? The Minister cannot solve this problem. If there is really a problem, the Government should declare that there will be a power cut for four to five hour a day. Then, at least the people will know the fixed timings of power cuts.

MR.SPEAKER: After the meeting, if there is a problem, the Government will sort it out. See, Owaisi Sab, the matter before the House is the Adjournment Motion has been disallowed. While disallowing the Adjournment Motion, I have advised the Minister to immediately sort out the matter taking the input from you and come to a conclusion on that. After the meeting, if you feel that matters are not resolved, you can come back to the House and raise your point.

SRI AKBARUDDIN OWAISI: Sir, the issue has not been resolved even after convening of the meeting by the Hon'ble Chief Minster on Friday.. That is the reason why we have come here.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్(సికింద్రాబాద్) : ప్రభుత్వం రెస్పాండ్ అవుతుంది కదా.

మిస్టర్ స్పీకర్ : అదే చెప్పానండి నేను. మినిస్టర్ గారు వెంటనే మాట్లాడతారని చెప్పాను. The issue cannot be solved by stalling the proceedings of the House. You see, the question here is, I have directed the Minister. The Minister will have a meeting with you. After the meeting, if you are not satisfied with the outcome of the meeting, you have the option of coming back to the House. Now, we have to take the Question Hour. But, at the same time, the redressal for you is through a meeting with the Minister, the problem could be solved. Kindly understand and let us move forward.

SRI AKBARUDDIN OWAISI: Sir, you are not understanding the seriousness of the matter.

MR.SPEAKER: Understanding the seriousness of the matter only, I have advised the Minister to look into it immediately. You have a meeting with the Minister.

SRI AKBARUDDIN OWAISI: Sir, there has not been any reaction from the Government's side so far.

MR.SPEAKER: మినిస్టర్ గారూ, మీరు వెంటనే ఈ ఇష్యూ పైన you have a meeting with the concerned Legislators and ensure that necessary action is taken immediately.

جناب محمد علی شبیر: اسپیکر صاحب! آپ کے حکم کے مطابق میں فوراً آفسرس کو بلاتاہوں اور معزز ایم ایل ایز کے ساتھ میٹنگ منعقد کرتاہوں۔ کل پرانے شہر کے الی بن سب اسٹیشن میں 400 کے وی میں major technical problem آنے کی وجہ سے وہاں پر کچھ گھنٹے breakdown ہوا۔ مجھے رات میں ٹیلفون کرکے ممتاز احمد خاں صاحب، ایم ایل اے نے بتایا، اور کہا کہ فوراً کہیں سے divert کرنے کی کوشش کیجئے۔ ہم نے divert کرنے کی بھی کوشش کی ہے، لیکن major problem الی بن سب اسٹیشن میں آنے کی وجہ سے لوگوں کو کافی پریشانی ہوئی۔ ابھی زیرو اور کے بعد میں آفسرس کو بلاکر اس بات کا حکم دیتاہوں کہ دوبارہ اس قسم کی حالت کا اعادہ نہ ہو۔

MR.SPEAKER : Yes, Question No.9797 Minister for Finance.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు శ్రీ పి.రంగనాయకులు "ఉత్తుత్తి హామీలు కట్టిపెట్టు, కాంట్రాక్టు ఉద్యోగులకు మేలు తలపెట్టు" అని రాసి ఉన్న ప్లకార్డును సభలో ప్రదర్శించసాగారు)

శ్రీ పి.రంగనాయకులు (హిందూపూర్) : 5 లక్షల మంది కాంట్రాక్టు ఉద్యోగస్థులు ఈరోజు వీధిన పడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : కాంట్రాక్టు వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని మీరు అడుగుతున్నారు.

శ్రీ ఎం.ఎ.గఫూర్(కర్నూల్) : మీటింగ్ ఏర్పాటు చేయమని చెప్పండి సార్.

MR.SPEAKER : Question No.9797 Minister for Finance.

(అంతరాయం)

Even you would like to stall for another five minutes. Then continue to do so.

(INTERRUPTIONS)

You kindly understand, అదేమో కరెంట్ ఇష్యూ. It is a matter relating to the transformers. The problem will be resolved. పాలసీ మేటర్‌ని ఒక్క నిముషంలో చెప్పమని అడిగితే ఎట్లా చెబుతారండి? How can you call like that? You are all senior Members. మీరు దాని పైన మీ అభిప్రాయాలను, మీ పార్టీ అభిప్రాయాలను in the form of notice, you come to the House.

(INTERRUPTIONS)

You want to have a meeting.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : లేబర్ మినిస్టర్‌తోటి, ఫ్లోర్ లీడర్స్ అందరి సమక్షంలో మీటింగ్ పెడితే మేము ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తాము. బయట లక్షలాది మంది ఉద్యోగస్థులు బాధపడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : రంగనాయకులు గారూ దయచేసి వెనకకు వెళ్లండి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, సంబంధితమైన మంత్రి గారితో నేను చెప్పి వీలయినంత త్వరలో ఈ సమావేశాల మధ్యలో ఎప్పుడో ఒకరోజు మీతో సమావేశం ఏర్పాటు చేయమని కోరతాను.

ఒక రిక్వెస్ట్ అధ్యక్షా, 9797, 9899 క్వశ్చన్స్ రెండూ దాదాపు ఐడెంటికల్‌గా ఉన్నాయి. 9797 ని నోముల నర్సింహయ్య గారూ, గఫూర్ గారు, వీరభద్రం గారు, పాటూరి రామయ్య గారు, మన్నెం రాజయ్య గారు, రంగారెడ్డి గారు, లక్ష్మణ మూర్తి గారు, వెంకట నర్సయ్య గారు, ఎం.నరసింహం గారు ఇచ్చారు. అలాగే 9899కి సంబంధించిన ంత వరకూ ఏ.ఎస్.మనోహర్ గారు, అచ్చన్నాయుడు గారు, దేవినేని ఉమామహేశ్వరరావు గారు, పి.సుజాత గారు, బీ.సి.గోవిందప్ప గారు, సి.హెచ్.వెంకట్రావు గారు, వి.నరేంద్రరెడ్డి గారు ఇచ్చారు. ఈ రెండూ క్వశ్చన్స్ కేవలం పదాలు మార్పే తప్ప మరొకటి కాదు. కాబట్టి తమ అనుమతితో ఆ రెండూ కలిపి చెబుతాను.

MR.SPEAKER : The spirit is the same, రెండూ కలిపి చెప్పండి వారందరూ దానిపైన అడుగుతారు.

ఉ. 8.50

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### 73వ రాజ్యాంగ సవరణ క్రింద ఉద్దేశించిన అంశాల బదిలీ

ప్రశ్న నెంబరు.51 (9797)

సర్వశ్రీ / శ్రీమతి నోముల నరసింహయ్య, ఎం.ఏ. గఫూర్, టి. వీరభద్రం(ఖమ్మం), పాటూరు రామయ్య(నిడుమోలు), సున్నం రాజయ్య(భద్రాచలం), జె. రంగారెడ్డి(మిర్యాలగూడ), కె. లక్ష్మణ మూర్తి(నాగూరు), కె. వెంకట నరసయ్య(మధిర), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం) – గౌరవ ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 13.06.2008 తేదీ గల ప్రణాళిక (VI) శాఖ, ఎం.ఎస్.నెం. 13 జి.ఓ. ప్రకారం, మండలాలలో ప్రణాళికా పనుల గుర్తింపు, ఎంపిక, నిర్వహణలో జిల్లా ఇన్–ఛార్జి మంత్రి సాధికారత, 73 వ రాజ్యాంగ సవరణకు విరుద్ధంగా వున్నదని, జిల్లా ప్రణాళికా కమిటీల (డి.పి.సి.ల) కార్యకలాపాలను తగ్గిస్తున్నదనే విషయం వాస్తవమేనా?

ఆ) అయినట్లయితే, 73 వ రాజ్యాంగ సవరణ క్రింద నిర్దేశించిన అంశాలను బదిలీ చేయడానికి ఏదేని చర్య తీసుకోవడమయిందా; ఈ విషయంలో ఇప్పటివరకు సాధించిన పురోగతి ఏమిటి;

ఇ) లేనట్లయితే, 73 వ రాజ్యాంగ సవరణ క్రింద ఉద్దేశించిన అన్ని అంశాల బదిలీ ఎప్పటిలోగా పూర్తవుతుంది?

**ఆర్థిక, ప్రణాళిక శాఖామాత్యులు (శ్రీ కొణిజేటి రోశయ్య ):**

అ) లేదండీ.

ఆ) 73 వ రాజ్యాంగ సవరణ ప్రకారం రు. 1349 కోట్లతో కూడివున్న 40 కార్యకలాపాలను అప్పగిస్తూ, 29 అంశాలకుగాను, 9 కీలక అంశాలను ఇప్పటికే బదలాయించడమయింది.

ఇ) 73 వ రాజ్యాంగ సవరణలో జాబితా చేసిన మిగిలిన అంశాలను కాలక్రమంగా చేపట్టడమవుతుంది.

MR. SPEAKER : Yes, I will club both the questions.

## గ్రామీణాభివృద్ధికి నిధుల విడుదల

ప్రశ్న నెం. 57 (9899 (ఎస్))

సర్వశ్రీ/శ్రీమతి ఎ.ఎస్.మనోహర్(చిత్తూరు), కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాదపురం), దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), పి. సుజాత(ఆచంట)బి.సి.గోవిందప్ప(కళ్యాణదుర్గం), సి.హెచ్. వెంకటరావు(మైలవరం), వి. నరేందర్ రెడ్డి (మైలవరం – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ) మండలాల వారీగా గ్రామాలలో సి.సి. రోడ్లు వేయడానికి, మురుగు కాల్వలు, భూగర్భ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయడానికి నిధులను విడుదల చేస్తూ, ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, జి.ఓ.లో ప్రతిపాదించిన విధి, విధానాలు, జారీ చేసిన మార్గదర్శక సూత్రాలు ఏమిటి?

ఇ) సమగ్ర గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ఆ పనులను నిర్వహించడంలో స్థానికి ప్రతినిధులకు ఏమైనా పాత్ర వుందా; అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఈ) నియోజకవర్గ అభివృద్ధి పనులను నిర్వహించేందుకు గాను శాసన సభ్యులకు బాధ్యతలను అప్పగించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఆర్థిక, ప్రణాళిక శాఖామాత్యులు (శ్రీ కొణిజేటి రోశయ్య ):**

అ) అవునండీ.

ఆ) అవునండీ. ఇందుకు సంబంధించిన జి.ఓ. ప్రతిని సభాసమక్షంలో ఉంచడమయింది.

ఇ) పంచాయతీరాజ్ శాఖలో అమలులో వున్న నియమావళి ప్రకారం పనులను చేపట్టడమవుతుంది.

ఈ) లేదండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

మండల స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు- ఒక క్రొత్త ప్రణాళిక పథకం- రాష్ట్రంలోని అన్ని గ్రామీణ మండలాల్లోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు, సిసి డ్రైనేజీ పివిసి పైపులతో భూగర్భ డ్రైనేజీ సమగ్ర అభివృద్ధి - ఉత్తరువులను - జారీ చేయడమయింది.

---

ప్రణాళికా ( VI) శాఖ

జి.ఓ.ఎంఎస్ నెం.13

తేదిః 13-6-2008

"రాష్ట్రంలోని అన్ని గ్రామీణ మండలాల్లోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు, సిసి డ్రైనేజీ / పివిసి పైపులతో భూగర్భ డ్రైనేజీ సమగ్ర అభివృద్ధి " అనే ఒక క్రొత్త ప్రణాళిక పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామస్థాయిలోని ప్రజలు పరిశుద్ధ పరిసరాలతో నగరాలు, పట్టణాలలోని ప్రధాన జీవన స్రవంతిలో వారిని చేర్చడానికి వీలుగా వారి భాగస్వామ్య ప్రక్రియను వేగవంతం చేసి, సుగమం చేయాలని ఉద్దేశించడమయింది. 2008-09 సంవత్సరంలో ఒక్కో గ్రామీణ మండలానికి రూ. 90.00 లక్షల వంతున మొత్తం రూ. 992.70 కోట్ల బడ్జెట్‌ను కేటాయించడమయింది.

2. " రాష్ట్రంలోని అన్ని గ్రామీణ మండలాల్లోవున్న గ్రామాలలో అంతర్గత సి.సి.రోడ్లు, సి.సి. డ్రైనేజీలు / పివిసి పైపులతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సమగ్ర అభివృద్ధి " అమలు చేయడానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాలు ఈ క్రింది విధంగా ఉన్నాయిః-

3. అన్ని గ్రామీణ మండలాల్లోని గ్రామాలలో అంతర్గత సి.సి. రోడ్లను వేయడం ( అభివృద్ధి చేయడం) సి.సి. డ్రైనేజీలు / పి.వి.సి. పైపులతో భూగర్భ డ్రైనేజీల నవీకరణ / పునరుద్ధరణ / నిర్మాణం వంటి పనులను చేపట్టడానికి ఈ సంవత్సరం ప్రతి గ్రామీణ మండలానికి రూ. 90.00 లక్షల మొత్తం అందుతుంది.

-2-

4. ఒక్కొక్క గ్రామీణ మండలానికి రూ. 90.00 లక్షల ( రూపాయలు తొంబై లక్షలు) విలువకు మించకుండా, జిల్లాలోని అన్ని గ్రామీణ మండలాల్లో వున్న గ్రామాలలో అంతర్గత సి.సి. రోడ్లు, వేయడం ( అభివృద్ధి చేయడం) సి.సి. డ్రైనేజీలు / పివిసి పైపులతో భూగర్భ డ్రైనేజీల నవీకరణ / పునరుద్ధరణ / నిర్మాణం వంటి పనులను చేపట్టడం కోసం పనులను సిఫారసు/ మంజూరును జిల్లా ఇన్-ఛార్జి మంత్రి మాత్రమే నిర్ణయిస్తారు. ప్రతి మండలానికి రూ. 90.00 లక్షలు మించకుండా జిల్లా ఇన్-ఛార్జి మంత్రి సిఫారసు చేసిన పనులకు పరిపాలక మంజూరులను ఇవ్వడానికి జిల్లా కలెక్టరుకు అధికారమివ్వడమయింది.

5. ప్రభుత్వం నిర్ణయించిన కార్య విధానాలను / ఈ శాఖ ఎప్పటికప్పుడు జారీ చేసిన మార్గదర్శక సూత్రాలను పాటిస్తూ పారదర్శకమైన, శీఘ్రతర విధానంలో మంజూరైన పనులను కలెక్టరు పంచాయతీరాజ్ శాఖ ద్వారా అమలుపరుస్తారు. సమగ్ర ప్రాతిపదికపై మొత్తం నిధులలో కనీసం 16.2 శాతం, 6.6 శాతం నిధులను వరుసగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు చెందిన ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో వినియోగించాలి.

6. ఈ పథకం క్రింద సమకూర్చిన నిధులను, అంతర్గత సి.సి. రోడ్లు, సి.సి. డ్రైనేజీలు / పివిసి పైపులతో భూగర్భ డ్రైనేజీల నవీకరణ / పునరుద్ధరణ / నిర్మాణం/ వేయడం ( అభివృద్ధి చేయడం) వంటి పనులను చేపట్టడానికి మాత్రమే ఉపయోగించాలి. ఏదేని ఇతర ప్రయోజనాల కోసం ఈ నిధులను ఉపయోగించకూడదు.

7. ఈ పథకం క్రింద ఆ విధంగా అభివృద్ధి చేసిన రోడ్లు, డ్రైనేజీల తదుపరి నిర్వహణ, పునరుద్ధరణ వంటి పనులను సంబంధిత శాఖ/ స్థానిక సంస్థ తమ శాఖ నిధుల నుండి చేపట్టడమవుతుంది.

8. పనులను గుర్తించి, ఎంపిక చేయడం, పరిపాలక మంజూరును ఇవ్వడంవంటి విషయాలలో జిల్లా ఇన్-ఛార్జి మంత్రి సలహా పాటించాలి. ఏ పని అయినా చేయటానికి వీలుకానిది అయినచో, ప్రత్యామ్నాయ పని ప్రతిపాదన సూచించడానికి ఆ విషయం జిల్లా ఇన్-ఛార్జి మంత్రికి తెలియపర్చాలి.

-3-

9. నిర్మాణ స్థలం/ ఆస్తి ఏర్పాటు ప్రభుత్వ / స్థానిక సంస్థ స్వంతమై ఉండాలి, ప్రైవేటు భూమి / ప్రాంతంలో పనిని చేపట్టకూడదు. ఇది మొత్తం సమాజం కోసం ఏర్పాటు చేసిన సామాజిక మూలధనం.

10. మండలంలో అమలు చేయాలని ప్రతిపాదించిన పనులన్నింటి మొత్తం అంచనా వ్యయం ఏడాదిలో కేటాయించిన మొత్తానికి అంటే, ప్రతి మండలానికి రూ. 90.00 లక్షలకు మించకూడదు. ఎట్టి వ్యయం పెరుగుదలను అనుమతించడం జరుగదు. అంచనా ద్వారా నిర్వహించవలసిన ఉద్దేశించిన పరిధిని తగ్గించరాదు. అందుచేత, పనులను త్వరితగతిన చేయడం తప్పనిసరి.

11. ఏ పనులను వదిలివేయకుండా, ప్రభుత్వానికి అదనపు బాధ్యత ఏదీ లేకుండా ప్రతిపాదిత పనులకు నిధులను పూర్తిగా సమకూర్చాలి. ఒక పనికి అయ్యే వ్యయంలో కొంత భాగాన్ని ఏదేని ఇతర ఏజన్సీ నిధుల నుండి సమకూర్చినట్లయితే, అట్టి ఇతర ఏజన్సీ వాటా పూర్తిగా ముందుగా జిల్లా కలెక్టరుకు అందిన తరువాత మాత్రమే వాస్తవ మంజూరు / నిర్వహణను అమలు చేయాలి. ఏవేని అట్టి ఏజన్సీల ద్వారా నిధులను అడ్వాన్సుగా లేదా వాస్తవ విడుదలను ముందుగా ఆశిస్తూ ఎట్టి పరిస్థితులలోను డబ్బు విడుదల చేయకూడదు.

12. జిల్లా కలెక్టరు కార్యాలయంలో ప్రతిపాదన అందిన తేదీ నుండి ఏడు నుండి పదిహేను రోజుల లోపల పనులకు సంబంధించిన అన్ని మంజూర్లను ఇవ్వాలి. ఆ తర్వాత పనులను అన్ని విధాలా మూడు నెలల నుండి గరిష్ఠంగా ఆరు నెలలలోపల పూర్తి చేయాలి.

13. పని అమలు ఇదివరకే ఆరంభమైనట్లయితే ఈ పథకం క్రింద ఒకసారి సిఫారసు చేసి, మంజూరుచేసిన పనులను రద్దుచేయకూడదు.

14. వాస్తవ నిర్వహణ సమయంలో ఏవేని మార్పులను / ప్రత్యామ్నాయాలను ప్రభుత్వానికి నిర్దేశించాల్సిన అవసరం లేదు. సమగ్ర కేటాయింపు పరిమితులకు లోబడి అట్టి అన్ని సర్దుబాట్లను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రితో సంప్రదించి జిల్లా స్థాయిలోనే చేయాలి.

-4-

15. ఒక్కొక్క గ్రామీణ మండలానికి రూ.90.00 లక్షల చొప్పున జిల్లాలకు నిధులను విడుదల చేయాలి. విడుదల చేసిన నిధులు, సహాయక గ్రాంటు విడుదల చేయబడిన తదుపరి ఆర్థిక సంవత్సరం చివరన రద్దవుతాయి. ఉద్దేశించిన సమయంలో పూర్తికానట్లయితే, ఈ పనులను చేపట్టిన సంబంధిత శాఖల బడ్జెట్ల పరిధిలోకి తీసుకొని పూర్తి చేయవలసి ఉంటుంది. ఇతర కార్యక్రమాలలో చేసిన విధంగానే త్రైమాసిక ప్రాతిపదికపై నిధులను విడుదల చేయాల్సి ఉంటుంది.

16. సంవత్సరంలో మండలానికి చేసిన మొత్తం కేటాయింపులో నుండి ఒక్కొక్క మండలానికి అయ్యే ఆగంతుక ( కంటింజెంటు) వ్యయం నిమిత్తం ఒక లక్షరూపాయలకు మించని మొత్తాన్ని ఖర్చుచేసేందుకు మండల అధికారులను అనుమతించడమవుతుంది. మంజూరైన పనుల అంచనా విలువలో ఈ మొత్తాన్ని చేర్చాలి. మిగిలిపోయిన ఆగంతుక వ్యయాన్ని సంవత్సరం చివరన పనుల కోసం సమకూర్చాలి.

17. ప్రభుత్వం నిధులను పంచాయతీరాజ్ శాఖలో లాగా సహాయక గ్రాంటు రూపంలో విడుదల చేసి 8443 పిడబ్ల్యు డిపాజిట్లకు జమ చేస్తుంది. వ్యయాన్ని బిల్లువారీగా భరించాలి. బిఆర్ఓ అందిన తర్వాత సంబంధిత పిఎఓలను నిర్దేశిస్తూ పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ వివిధ నిర్వహణ ఏజన్సీలకు అనగా కార్యనిర్వాహక ఇంజనీరు ( పం.రా) సంబంధిత ( డి.డి.ఒ)కు నిధులను కేటాయించి వర్క్స్ అకౌంట్స్ డైరెక్టరుకు ప్రతిని పంపుతారు. ఆ తర్వాత వారు అట్టి మొత్తాల విషయంలో ఎగ్జిక్యూటివ్ ఏజన్సీలు చేసే క్లెయింలను చెల్లించేందుకు సంబంధిత జిల్లాల పే & అకౌంట్స్ అధికార్లకు (డబ్ల్యు & పి) అధికారమిస్తారు.

18. నిర్ధారిత కార్యవిధానాలను, మార్గదర్శకాలను, వివిధ సంహితలు / సంపుటాలలోని నిబంధనలను, ప్రభుత్వ ఉత్తరువులను, ఒప్పందపు షరతులను కేటాయించబడిన ఏజన్సీలు అనుసరించి పనులను నిర్వహించాలి. క్లెయింలను రూపొందించి చెల్లింపుకోసం పంచాయతీరాజ్ శాఖ సాధారణ పనుల విషయంలో ఇపుడు చేస్తున్న విధంగానే పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ద్వారా సంబంధిత జిల్లా పే & అకౌంట్స్ అధికారికి (పనులు, ప్రాజెక్టులు) సమర్పించాలి.

-5-

19. పనులు, ప్రాజెక్టుల సంపుటాలు, సంహితలు, ప్రభుత్వ ఉత్తరువులలో నిర్ధారించిన విధంగా పే & అకౌంట్స్ అధికారి (డబ్ల్యు & పి) క్లెయింలపై ముందుగా తనిఖీలను చేసి బిల్లులను అనుమతించాలి. పే & అకౌంట్స్ వ్యవస్థకు సంబంధించిన అన్ని నిర్దిష్ట నిబంధనలను వారు పాటించాలి.

20. మండలంలో వివిధ పనులపై ఈ పథకం క్రింద చేసే వ్యయానికి పే & అకౌంట్స్ అధికార్లు (డబ్ల్యు & పి) అకౌంట్స్ నిర్వహించాలి. సంబంధిత షెడ్యూలులో ఎగ్జిక్యూటింగ్ ఏజన్సీ వారీగా పనుల వ్యయం నెలవారీ షెడ్యూలును పే & అకౌంట్స్ అధికారి (డబ్ల్యు& పి) రూపొందించాలి. పనులపై అయిన వ్యయాన్ని పే & అకౌంట్స్ అధికారి (డబ్ల్యు & పి) తో ఎగ్జిక్యూటింగ్ ఏజన్సీ సరిచూడాలి.

21. తదుపరి నెల 5వ తేదీనాటికి అందరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లందరి నుండి పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ పనివారీగా వ్యయ వివరాలను పొందాలి. ఆ తర్వాత, తదుపరి నెల 10వ తేదీనాటికి జిల్లావారీగా ప్రభుత్వానికి అనగా ప్రణాళికా శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు సంచిత వివరణను సమర్పించాలి.

22. పే & అకౌంట్స్ అధికారి (డబ్ల్యు & పి) యధావిధిగా నెలవారీ అకౌంట్లను హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరలు (సివిలు)కు పంపాలి.

23. పనులను అప్పగించేటపుడు పంచాయతీరాజ్ శాఖలో అమలులోవున్న నియమావళిని పాటించాలి. అయితే, శాఖీయ పరంగా ఎట్టి పనుల నిర్వహణను చేపట్టకూడదు.

24. అమలుపరచే అధికారులు (ఎగ్జిక్యూటింగ్ ఏజన్సీలు) ప్రతి మండలానికి ప్రత్యేకంగా పనుల రిజిష్టరును నిర్వహించాలి. ఎగ్జిక్యూటివ్ ఏజన్సీలు మండలం వారీ వ్యయ వివరణలను నెలవారీగా జిల్లా కలెక్టరుకు పంపాలి. ఆ తర్వాత ఆయన జిల్లా సంచిత నివేదికను ప్రణాళిక శాఖకు సమర్పిస్తారు.

-6-

25. పనులు జరిగే అన్ని ప్రదేశాలను క్రమం తప్పకుండా సందర్శించి నిర్ణయించిన కార్యవిధానాలు, నిబంధనల ప్రకారం పనులు సంతృప్తికరంగా జరిగేలా చూడడం ఈ పనుల అమలు ఏజన్సీల యొక్క సీనియర్ అధికార్ల బాధ్యత.

26. పనులను సమర్ధవంతంగా అమలుపరిచేందుకు, ఎగ్జిక్యూటింగ్ ఏజన్సీలు కాకుండా ఇతర శాఖల యొక్క జిల్లా సీనియర్ అధికార్లు కనీసం 10 శాతం పనులను తనిఖీచేసేలా జిల్లా కలెక్టరు చూడాలి.

27. ఈ పథకం క్రింద నిర్వహించిన పనులతో కల్పించబడిన మండలవారీ ఆస్తుల రిజిష్టరును జిల్లా అధికారులు నిర్వహించాలి.

28. 8-5-2008 తేదీగల ఆర్థిక శాఖ యు.ఓ. నెం.2383/451/ఎ1/బిజి/08 ద్వారా సదరు శాఖ సమ్మతితో ఈ ఉత్తరువును జారీ చేయడమయింది.

( ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారి ఉత్తరువు క్రింద, వారి పేరిట)

ఎ. కె. గోయల్
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

ఈ క్రింది వారికి

జిల్లా ఇన్-ఛార్జి మంత్రులందరికి,
జిల్లా కలెక్టర్లందరికి,
ఇంజినీర్-ఇన్-ఛీఫ్, పంచాయతీరాజ్ శాఖ, హైదరాబాదు
జిల్లా పరిషత్‌ల ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులందరికి,
చీఫ్ ప్లానింగ్ అధికారులందరికి
డైరెక్టరు, లోకల్‌ఫండ్ ఆడిట్, హైదరాబాదు
జిల్లా ఆడిట్ అధికారులందరికి

జిల్లా ట్రెజరీ అధికారులందరికి
అకౌంటెంట్ జనరలు, ఎ.పి. హైదరాబాదు.
అకౌంటెంట్ జనరలు (సివిలు), ఎ.పి. హైదరాబాదు.
ఖాతాలు, చెల్లింపుల అధికారి, హైదరాబాదు
ఖాతాలు, చెల్లింపుల అధికారి ( వర్క్స్ & ప్రాజెక్టులు), హైదరాబాదు
కమీషనరు, సమాచార, పౌర సంబంధాలు, హైదరాబాదు
డైరెక్టరు, అర్థగణాంకశాఖ, హైదరాబాదు
శాసనసభ సచివాలయము, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాదు

<u>ప్రతి ఈ క్రింది వారికి</u>

శాఖాధిపతులందరికి
సచివాలయ శాఖలన్నిటికి,
గవర్నరు ముఖ్య కారదర్శి
ముఖ్యమంత్రి ముఖ్య కారదర్శి
సిఎం చీఫ్ పబ్లిక్ రిలేషన్ అధికారి ( ప్రెస్)
మంత్రుల వ్యక్తిగత కార్యదర్శులందరికి
వైస్ చైర్మను వ్యక్తిగత కార్యదర్శికి, రాష్ట్రప్రణాళిక బోర్డు
చైర్మను, వ్యక్తిగత కార్యదర్శికి, తెలంగాణా ప్రణాళిక అభివృద్ధి బోర్డు
ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత కార్యదర్శికి
ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ( ప్రణాళిక) వ్యక్తిగత కార్యదర్శికి
ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ( ఆర్థిక) వ్యక్తిగత కార్యదర్శికి
ముఖ్య ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగత కార్యదర్శి ( ఆర్ & ఇ)
జాయింటు డైరెక్టరు, పబ్లిసిటి సెల్, జిఏడి
ఆర్థిక ( ఆర్థిక విభాగం బడ్జెటు / వ్యయం సాధారణ పరిపాలన శాఖ)
ప్రణాళిక శాఖలో అధికారులందరికి, విభాగాలన్నిటికి

// ఉత్తరువు మేరకు పంపడమయింది//

సం/-
విభాగాధికారి

MR. SPEAKER : Yes, Question Nos. 57(9899), 51(9797) had been clubbed. Now, I will begin supplementaries from Narasimahaiah garu..

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది చాలా స్పష్టమైనటువంటి అంశము గ్రామ స్వరాజ్యాలు విరాజిల్లాలని కలలు గని, మా ముందున్నటువంటి బాపూజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం, దానికి సంబంధించినటువంటి ఆర్థిక పరిపుష్టత. వీళ్లంతా అప్పుడప్పుడు గాంధీ గారి జయంతినాడు టోపీలు పెడతారు. నేను మంత్రిగారిని కేటగారికల్‌గా అడుగుతున్నాను. ఫైనాన్స్ మినిష్టరు గారు బాగా అనుభవశాలి కాబట్టి, రెండు మూడు అంశాలు 73 వ రాజ్యాంగ సవరణను అనుసరించి స్టాంపు డ్యూటీ 12 శాతం వసూలవుతుంది, అందులో 5 శాతం స్థానిక సంస్థలకే కేటాయించి, దానిలో మూడు శాతం వీళ్లకు యివ్వాలి. ఇప్పటిదాకా 1:1 నిష్పత్తిలో యిస్తున్నారు. దాదాపుగా రెండు వందల కోట్లు కుదించి గ్రామ పంచాయితీల నుంచి మీ ఖజానాకు లాక్కుంటున్న విషయం నిజమా, కాదా? రెండవది ఏమంటే గతంలో స్థానికసంస్థలకు మొత్తం వృత్తిపన్నులు కేటాయించేవారు. ఈ బడ్జెట్‌లో కేవలం రు. 170 కోట్లకు గాను, రు. 84.30 కోట్లు మాత్రమే విడుదల చేస్తున్నారు, మిగిలినవి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో వేసుకుంటున్నారు, ఇది నిజమా, కాదా? సీనరేజికి సంబంధించి 25:50 నిష్పత్తి చొప్పున గ్రామ పంచాయితీలకు, మండల పంచాయితీలకు యివ్వవలసిన అవసరముంది. సుమారుగా రు. 600 కోట్లు మీ టంకశాలలో వేసుకున్న మాట వాస్తవమా, కాదా? వినోదపన్నుకు సంబంధించి, టాకీస్ యజమానులకు సంబంధించి, వాళ్లకు సంబంధించిన ఇతర స్థానిక సంస్థలకు వచ్చే మొత్తంలో డైరెక్ట్‌గా తీసుకోవడం వల్ల మీరు రు. 40 కోట్లు నష్టపోయారు. దాని సిస్టం మార్చడం వల్ల, స్థానిక సంస్థలకు లేకపోవడం వల్ల రు. 40 కోట్లు నష్టపోయారనే మాట నిజమా, కాదా? ఇంకా దారుణమేమంటే అధ్యక్షా... సర్పంచులకు సంబంధించిన గౌరవ వేతనం రు. 25 కోట్లు గత ప్రభుత్వ కాలంలో రెండు విడతలుగా ఇచ్చేవారు. మీరు వచ్చిన తరువాత ఇప్పటికి ఎన్ని విడతలు ఇచ్చారు? ఇచ్చారా, లేదా చెప్పండి. ఏకగ్రీవం అయిన సర్పంచులకు రు. 5 లక్షలు చొప్పున ఇవ్వాలంటే, మన రాష్ట్రంలో 2,894 గ్రామ పంచాయితీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి, వాటికి ఏమైనా అయిదు పైసల బిళ్ల ఏమైనా ఇచ్చారా? ఇస్తే ఆ వివరాలు చెప్పండి. గ్రామ పంచాయితీలకు ఎన్నికైన వాటికి ప్రోత్సాహక నిధులు ఇస్తామన్నారు, అదీ లేదు. మరీ దారుణమేమంటే, కరువు నిధులు ప్రతి సంవత్సరం రు. 60 కోట్లు ఏదో ఒక రూపంగా స్థానిక సంస్థలకు ఇచ్చేది అది లేకుండా పోయాయి, అవునా, కాదా? తరువాత, ఈ రోజు వున్నటువంటి పరిస్థితుల్లో ఎస్.ఎఫ్.సి.కు సంబంధించి, మన ఆర్థిక సంఘం సిఫారసు మేరకు సుమారుగా రు. 200 కోట్లు కేటాయించారు. మీరు దాంట్లో ఎంతిచ్చారు, ఎంత ఇవ్వలేదో వివరాలు చెప్పండి. ఎందుకంటే అంతా మీ ఖజానాలోనే వుంది, కరెక్టు సమయంలో మీరే చెబుతున్నారు కాబట్టి . 12 వ ఆర్థిక సంఘానికి సంబంధించి ఏటా రు. 317 కోట్లు నిధులివ్వాలి. అది ఇచ్చారా, లేదా? లేదంటే దాన్ని ఏమన్నా ఇందిరమ్మ పథకానికో, సానిటేషన్‌కో మళ్లించారా? ఎస్‌జిఆర్‌పై 22.5 శాతం వల్ల రు. 30 కోట్లు స్థానిక సంస్థలు కోల్పోయాయి. మరీ దారుణాతిదారుణమేమంటే, బిఆర్‌జిఎఫ్‌కు సంబంధించిన నిధులు మండలానికి రు. 90 కోట్లు ఇస్తున్నారు మహాప్రభో, దాంట్లో కొంత శాతం మీరు కట్ చేసారు.

(రు. 90 లక్షలు అంటూ అధికార పార్టీ సభ్యులు గుర్తు చేసారు)

నేను చెబుతున్నాను వినండి... సారీ..... రు. 90 లక్షలు ఇస్తున్నారు, అందులో మీ డబ్బులేదు. బిఆర్‌జిఎఫ్ డబ్బు వుంది. అవునా, కాదా చెప్పండి. ఎందుకంటే బ్యాక్‌వర్డ్ రీజియన్స్ కోసమంటే, ప్రతి మండలానికీ తొంభైయ్యేనా అండీ? అటు చివరన్నటువంటి అభివృద్ధి చెందినదానికీ అంతే, బాగా అభివృద్ధి చెందిన మండలాలకు అంతేనంటే, మీరు మేసినోణ్ణి, మేయనోణ్ణి, బక్కోణ్ణి, దొడ్డోణ్ణి అందరినీ ఒక్క దగ్గరే పెట్టే కార్యక్రమంలో వున్నారు. ఈ రకంగా మీరు చేస్తున్న దాంట్లో ఇప్పటికీ అంటే – ఇంతకుముందు రోశయ్య గారు ప్రతిపక్షంలో వున్నప్పుడు బయటవుండే సలహాలిచ్చేవారు గాని, ఇక్కడ వున్న దివాకర్‌రెడ్డి గారు లేచి అక్కడ

దాకా పొయ్యేవారు మీకు తెలుసు. 29 అధికారాలను బదలాయించారా! వాళ్లు మొత్తం రెండు చేతుల నుంచి నెయ్యి కారంగా, వాళ్లకు తినిపిస్తున్నారా గ్రామపంచాయితీల నుంచి! గ్రామ పంచాయితీల్లో అయిదు పైసల బిళ్లలేదు అధ్యక్షా. లైట్లు వేయడానికి, కనీసం మురికి కాల్వలు తీయించడానికి కూడా డబ్బులు లేవు, ఈ డబ్బులన్నీ మీ ఖజానాలో వేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ... ప్రశ్నలకు సమాధానం వచ్చిన తరువాత చివరిలో విమర్శలు చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఓ.కె.సార్. చెప్పమనండి.

శ్రీ కొణిజేటి రోశయ్య ః అధ్యక్షా, నర్సింహయ్య గారూ... కొద్దిగా ఆగ్రహాన్ని తగ్గించుకుని, మీరు వేసిన ప్రశ్న ఏమిటో వినండి. ప్రశ్నకు, మీరు సంధించినటువంటి ఉప ప్రశ్నలకు ఏమన్నా సంబంధం వున్నదా? సార్.. తేదీ. 13.06.2008 వ తేదీ గల ప్రణాళిక శాఖ, ఎం.ఎస్. నెం. 13 జి.ఓ. ప్రకారం మండలాలలో ప్రణాళికా పనులు గుర్తింపు, ఎంపిక నిర్వహణలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సాధికారత, 73 వ రాజ్యాంగ సవరణకు విరుద్ధంగా వున్నదని, జిల్లా ప్రణాళికా కమిటీల కార్యకలాపాలను తగ్గిస్తుందనే విషయం....

(గౌరవ సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య మరియు శ్రీ కడియం శ్రీహరి గార్లు సార్, టెక్నికల్‌గా మాట్లాడితే ఎట్లా సార్ అంటూ అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

లేదు..లేదు... అధ్యక్షా...నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. మీరు వేసిన ప్రశ్నలకు సమాధానం నా దగ్గర లేక కాదు. నేను సమాధానం డిపార్టుమెంట్ నుంచి తెప్పించుకుని మీకు అన్ని వివరాలు ఎప్పుడు కావాలంటే అప్పుడు చెబుతాను. ఇక్కడే అక్కర్లేదు, బయటైనా చెబుతాను. నేను ఒక్కటే అడుగుతున్నాను. మీరు వేసినటువంటి ప్రశ్న, మీరు సంధించినటువంటి ఉప ప్రశ్నలు వీటిలో సమాధానముంటుందా, దయచేసి మీరు ఆలోచించి చెప్పండి. రెండవది, అయినట్లైతే 73 వ రాజ్యాంగ సవరణ క్రింద నిర్దేశించిన అంశాలను బదిలీ చేయడానికి ఏదేని చర్య తీసుకోబడిందా? ఈ విషయంలో ఇప్పటివరకు సాధించిన పురోగతి, అది చెప్పమన్నారు, చక్కగా నేను చదివి వినిపిస్తాను. అట్లాగ, దానికి సంబంధించినవి అడగండి. ఫైనాన్స్ డిపార్టుమెంట్లో devolution of funds కు సంబంధించి మీరు ప్రశ్నల మీద ప్రశ్నలు వేస్తే, రెడీగా నా దగ్గర సమాధానముండదు. నేను ప్రశ్నలకు సంబంధించినటువంటి సమాధానాన్ని సేకరించి, మీ దగ్గర జవాబులు చెప్పి, మీకున్నటువంటి సందేహాలు నివృత్తి చేసి, మీకు ఎలాంటి సందేహాలు అక్కర్లేదని, ఇవన్నీ కూడా మంచి పనులు చేసేదానికి చేపట్టిన కార్యక్రమాలని చెప్పడానికి వచ్చాను. మీరు ఫైనాన్స్ డిపార్టుమెంట్లో బడ్జెట్‌లో వున్నటువంటి దాని గురించి అడుగుతున్నారు. ఒక్కమాట మాత్రం చెప్పగలను. ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి వారికి రు. 5 లక్షలు ఇస్తామని వాగ్దానం చేసారు, ఇచ్చారా, లేదా, అని. మీకు కూడా గుర్తు వుండే వుంటుంది, మీరు కూడా ఇదే శాసనసభలో బడ్జెట్ మీద మాట్లాడేటప్పుడు ప్రొవిజన్ చూసారు. రు. 151 కోట్లు దాని కోసం ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. Now, it is in the process. వాళ్లను అడుగుతున్నాం, మొన్ననే రెండు రోజుల క్రిందటే ఒక మీటింగ్‌లో కూడా చెప్పాను, రు. 151 కోట్లు రిలీజ్ చేయడానికి ఫైనాన్స్ డిపార్టుమెంట్ తయారుగా వుంది. పంచాయితీరాజ్ వాళ్లతో మాట్లాడినప్పుడు మీరు ఆ వివరాలన్నీ సేకరించి త్వరలోనే పంపిణీకి ఏర్పాటు చేసుకోమని చెప్పాను. ఇంక మిగిలిన విషయాలకు వస్తే, దాదాపు పది, పదిహేను ప్రశ్నలు వేసారు, అది వేరే రూపంలో వస్తే తప్పకుండా సమాధానం చెబుతాను.

శ్రీ కడియం శ్రీహరి ః సార్...

(ఈ సందర్భంలో తమకు అవకాశం కల్పించాలని గౌరవ సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య గారు గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ స్పీకర్ : వారి (శ్రీ కడియం శ్రీహరి) తరువాత మిమ్మల్ని పిలుస్తాను...

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారికి మైకు కట్ చేయబడింది)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, 73 వ రాజ్యాంగ సవరణ ప్రతిని తెప్పించుకొని చూడాల్సిందిగా రోశయ్య గారిని కోరుతున్నాను. మీ వద్ద లేకపోతే నన్ను పంపించమంటే మీకు పంపిస్తాను. దీంట్లో కేటగారికల్‌గా వుంది. రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్‌కు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే నిధులు, మొదటి కేటగిరీ సాధారణ పంచాయితీకి రు. 1000 అనుకుంటే, రెండవ కేటగిరీ అడ్వాన్స్ పంచాయితీకి 2/3 వ వంతు కేటాయించాలి, మూడవ కేటగిరీ వెనుకబడ్డ పంచాయతీకి 1.1/3 వంతు కేటాయించాలి, నాలుగవ కేటగిరీకి 2.1/3 వ వంతు కేటాయించాలని ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు పేర్కొన్నది. ఇది 73 వ రాజ్యాంగ సవరణలో అంతర్భాగంగా వాళ్ల ఫైనాన్షియల్ స్టేటస్‌కు సంబంధించి కూడా డీటేల్సు వున్నాయి.

ఉ.9.00

73 వ రాజ్యాంగ సవరణ గురించి ఒక్కటే అడిగారు కాబట్టి అధికారాలను బదలాయించే దానికి, రెండవ ప్రశ్న లోనే వున్నది దయచేసి చూడండి. దానిని చూస్తే ,అయినచో 73 వ రాజ్యాంగ సవరణ క్రింద పొందుపరచవలసిన అంశాలు, బదిలీ చేయడానికి తీసుకొన్న చర్యలు . బదిలీ చేసే అంశాల్లో డబ్బు వుండదా? రోశయ్య గారు పెద్దలు నా వరకు అయన గౌరవనీయుడు. ఇట్లా టెక్నికల్‌గా, టూ టెక్నికల్‌గా అడ్వకేట్‌లాగా మాట్లాడితే ప్రజాప్రతినిధులుగా వున్న అవతల వారు అల్లాడుతున్నారు. సర్పంచులు తన్నులు తింటున్నారు. ఆమరణ నిరాహార దీక్షకు కూర్చొన్నారు. దాని గురించి ఆలోచించక పోతే ఎట్లా? నా ప్రశ్న ఏదో కాస్త ప్రక్కకు వున్నదనే దానికి సమాధానం తెప్పించుకుని చెపుతామంటే ఇది దాట వేసే వైఖరి. దీనిని అన్ని రకాలుగా నిర్లక్ష్యం చేస్తున్న వైఖరి. నిన్న గాక మొన్న సర్పంచులు తలలు పగలుకొట్టుకున్నారు. ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు. రోజు వారీ జరుగుతున్న తంతే. మీకు గాంధీ గారి మీద విశ్వాసం వుంటే పల్లెటూళ్ళను పట్టుగొమ్మలు చేయాలనుకుంటే డబ్బులు కేటాయిస్తారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి(ఘన్‌పూర్): ప్రశ్న నెం. 9797, 9899 రెండూ కూడా ఒకటే అంశానికి సంబంధించింది కనుక క్లబ్ చేశారు. రోశయ్య గారు అనుభవజ్ఞులు. సాంకేతిక విషయాల జోలికి వెళ్ళకుండా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లు, స్థానిక సంస్థల ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరు ఈ రోజు ఆందోళన బాటలో వున్నారు. మొన్నటికి మొన్న గ్రామ పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు , కార్పోరేటర్స్, చివరికి వార్డు మెంబర్లు, కౌన్సిలర్స్ అందరూ కూడా ఉద్యమ బాటలో వున్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని సమాధానం చెపితే ఉపయోగం వుంటుందని రోశయ్య గారిని కోరుతున్నాను. సాంకేతిక కారణాలను చూపి దాటవేసే కార్యక్రమం చేస్తే మటుకు బాగుండదు. మిగతా సబ్జక్ట్‌లకు వెళ్ళకుండా, 2004 కాంగ్రెస్ పార్టీ manifesto లో చాలా స్పష్టంగా 73, 74 రాజ్యాంగ సవరణల యొక్క స్పూర్తికి అనుగుణంగా అధికారాలన్నింటిని స్థానిక సంస్థలకు బదలాయిస్తామని చెప్పారు. అంతేకాకుండ, స్థానిక సంస్థలకు ఆర్థికంగా పరిపుష్టి కల్పిస్తాం, స్థానిక సంస్థలను సర్వ స్వతంత్రంగా వ్యవహరించే విధంగా చేస్తామని ఆ manifesto లో చాలా స్పష్టంగా చెప్పారు. కాని, ఈ రోజు ఏమి జరిగిందనేది రోశయ్య గారికి

చాలా స్పష్టంగా తెలుసు. 73 వ ఎమెండ్‌మెంట్‌లో పంచాయితీరాజ్ పనులలో గ్రామ పంచాయితీ, మండల పరిషత్ పరిధుల్లో పనులను ఎంపిక చేసి మంజూరు చేసే అవకాశం ఇన్-చార్జ్ మంత్రులకు ఎక్కడ వున్నది? జీవో 13 ద్వారా గ్రామపంచాయితీల, మండల పరిషత్‌ల అధికారంలోకి వెళ్ళి మండల పరిధిలో 90 లక్షల రూపాయల వరకు విలువ చేసే పనులను ఐడెంటిఫై చేసే బాధ్యత ఇన్-చార్జ్ మినిస్టర్‌కు ఇచ్చారు. ఒక మండలంలో కాని, ఒక గ్రామంలో కాని ఏ పని అవసరమో ఇన్-చార్జ్ మినిస్టర్‌కు ఎట్లా తెలుస్తుందో మంత్రిగారిని చెప్పవలసిందిగా అడుగుతున్నాను. మొన్న గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు వేల సంఖ్యలో పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు తరలి వచ్చి ఇందిరా పార్క్ దగ్గర ఆందోళనా కార్యక్రమం చేపడితే, వాళ్ళు ఇందిరా పార్క్ నుండి అసెంబ్లీకి రావడానికి ప్రయత్నం చేస్తే ,వారిని లాఠీలతో కొట్టి తలల పగులకొట్టి పోలీసు కేసులు పెట్టారు. వాళ్ళ డెలిగేషన్ వచ్చినప్పుడు కూడా ముఖ్యమంత్రి గారు మాట్లాడి మీ సమస్యలు ఏమైనా వుంటే రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని చెప్పడం జరిగింది. జీవో 13 అనేది స్థానిక సంస్థల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధుల యొక్క అధికారాలలోకి చొచ్చుకుపోవడం, వారి అధికారాలను హరించడమే అవుతుంది తప్ప మరొకటి కాదు. రెండవది Incharge minister is no way concerned with the rural development. గ్రామాలలో కాని, మండలాల్లో కాని ఏమేమి పనులు అవసరమున్నదో గ్రామ పంచాయితీ నిర్ణయం చేయాలి లేక మండల పరిషత్ నిర్ణయం చేయాలి. Identification of works అనే అధికారాన్ని గ్రామ పంచాయితీలకు ఇవ్వాలి లేకపోతే మండల పరిషత్‌లకు ఇవ్వాలి అంతేకాని ఇన్-చార్జ్ మంత్రి గారు ఐడెంటిఫై చేయడమనేది సరైనది కాదు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అధికారాలు ఇవ్వడంలో కాని, స్థానిక సంస్థలను పరిపుష్టం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంటే వెంటనే జీవో 13 ను రద్దు చేయాలని, ఈ జీవో ద్వారా ఇన్-చార్జ్ మినిస్టర్లకు కట్టబెట్టిన అధికారాలను రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం.

శ్రీ ఈ. రాజేందర్(కమలాపురం): ఆర్థిక శాఖామాత్యులు చాలా టెక్నికల్‌గా మాట్లాడుతున్నారు. 73 వ రాజ్యాంగ సవరణ అంటేనే వాళ్ళ హక్కులు, విధులు, నిధులు తప్ప మరొకటి కాదు. మా విజ్ఞప్తి అయితే ఇదే. ఒక్కటే మేము straightగా అడుగుచున్నాం. గాంధీ గారి వారసులమని మీరు చెప్పకుంటున్నారు. గాంధీ గారు గ్రామ స్వరాజ్యం కావాలని చెప్పారు. రాజీవ్ గాంధీ గారు, 45 సంవత్సరాల తరువాత గాంధీ గారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం రాలేదు. గ్రామ స్వరాజ్యం రావాలంటే, వికసించాలంటే కచ్చితంగా లోకల్ బాడీస్‌ను strengthen చేయవలసిన అవసరం వుంది. వారికే ప్రత్యక్షంగా నిధులు ఇవ్వవలసిన అవసరముందని రాజీవ్ గాంధీ గారు గుర్తించి రాజ్యాంగ సవరణను తీసుకువస్తే, రాజీవ్ గాంధీ గారి పేరు జపించే ఈ పార్టీ, ఈ ప్రభుత్వం వారి యొక్క స్పిరిట్‌ను నాశనం చేసే ప్రయత్నం చేయడమనేది దుర్మార్గమైన చర్యగా టీఆర్ఎస్ భావిస్తుంది. ఈ జీవో వచ్చిన తరువాత గ్రామపంచాయితీలకు SGRY లేదు. ఏ రకమైన ఫండ్ లేదు. ఇది చాలా సీరియస్ అయిన అంశం. మేము గ్రామాలకు వెళ్ళినప్పుడు అనేక మంది గ్రామ సర్పంచ్‌లు డబ్బులు లేక మురికి కాల్వలు బాగు చేయించలేకపోతున్నాం, లైట్లు వేయించలేక పోతున్నాం, అనేక రకాలుగా బాధ పడుతున్నాం దీనికి పరిష్కార మార్గం లేదా అని అడుగుతూ వుంటే మేము ఏమి చెప్పాలో తోచని పరిస్థితి వుంది. కడియం శ్రీహరి గారు చెప్పినట్లు గ్రామాలలో ఏఏ అవసరాలున్నాయో నిర్ణయించే అధికారం, ప్రొపోజ్ చేసే అధికారం గ్రామ పంచాయితీలకే వుండాలి కాని ఇన్-చార్జ్ మినిస్టర్స్‌కు కట్టబెట్టడం అనేది మంచిది కాదు. మన హక్కులు కోల్పోయినప్పుడు, మన హక్కులు ప్రశ్నించినప్పుడు వేరే వాళ్ళ మీద మనం ఎలా రియాక్ట్ అవుతామో వాళ్ళు కూడా అటువంటి పరిస్థితిలోనే వున్నారు కాబట్టి దయచేసి భేషజాలకు పోకుండా గ్రామ పంచాయితీలకు పూర్తి స్థాయిలో అధికారాలు ఇచ్చి నిధులను గ్రామాలలో ఏ ఏ అవసరాలు వున్నాయో వాటికి ఖర్చు పెట్టేటట్లు వారికి అధికారాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : రెండు ప్రశ్నలను కూడా కలిపి వేశారు. అనుభవజ్ఞులు రోశయ్య గారు పంచాయితీ రాజ్ శాఖా మంత్రి గారి తరపున సమాధానం ఇచ్చారు. వాస్తవంగా ఈ 73 వ రాజ్యాంగ సవరణను ఎవ్వరు తీసుకువచ్చారు? ఈ రోజు రాజీవ్ గాంధీ గారి పేరుతో అనేక కొత్త పథకాలను తీసుకువచ్చారు. కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్రాలకు పోయిన తరువాత ప్రక్క దారి పడుతున్నాయని క్రింది వరకు పోవడం లేదని రాజీవ్ గాంధీ గారు భావించి నేరుగా గ్రామ పంచాయితీలకు నిధులను విడుదల చేయడానికి 73 వ రాజ్యాంగ సవరణను చేశారు. స్థానిక సంస్థలకు హక్కులు, నిధులు, విధులు ఇవ్వడానికి వెంటనే 29 అంశాలను స్థానిక సంస్థలకు అప్పచెప్పమని చాలా గట్టిగా ఆ సవరణలో వుంటే, దానిలో ఒకే ఒక అంశం మాత్రం అమలు జరుగుతోంది. ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగడం తప్ప ఏమీ జరగలేదు. 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా 29 అంశాలకు గాను 9 కీలక అంశాలను బదిలీ చేశామని మంత్రి గారు చెప్పారు. ఆ 9 అంశాలు ఏమిటని అడుగుచున్నాను. అలాగే SGRY నిధులన్నీ మళ్ళించబడుతున్నవి. అవన్నీ రద్దు అయిన తరువాత కేవలం REGS క్రింద అక్కడ లేబర్ పనిచేస్తున్నారు తప్ప గ్రామ పంచాయితీల దగ్గర నిధులు లేవు. నిధులు లేవు. ఉత్సవ విగ్రహాలు లాగా వుంటున్న పరిస్థితి. మేము ప్రజా ప్రతినిధులుగా ఎందుకు వుంటున్నామనే నిరాశ, నిస్పృహ, ఆందోళనతో సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, జడ్‌పీటీసీలు , ఎంపీపీలు , ఛైర్మన్లు అంతా తీవ్ర అసంతృప్తితో వున్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. ఎన్నికల ముందు అధికారాలు బదలాయిస్తామని ఏదైతే హామీ ఇచ్చారో ఇప్పటికి కూడా ఇవ్వనటువంటి పరిస్థితి వుంది. ఈ రోజు గ్రామ పంచాయితీల్లో పనిచేసే స్వీపర్లకు అంటే పారిశుధ్యం చేసే వారికి కూడా 6 నెలలుగా వేతనాలు ఇవ్వని పరిస్థితి వుంది. ఇలాంటి సమస్యలను ప్రభుత్వం గుర్తించవలసిన అవసరమున్నది. కరెంట్ బిల్లులు కట్టుకోలేరు. స్వీపర్లకు జీతాలు ఇవ్వలేరు. కొత్త బల్బులు పెట్టలేరు. ఈ రకంగా మొత్తం స్థానిక సంస్థలు నిర్వీర్యమైన పరిస్థితిల్లో మొన్న సర్పంచులు ఆందోళన చేస్తే వాళ్ళ తలలు పగలుకొట్టిన పరిస్థితి వుంది. చాలా అసంతృప్తులు స్థానిక ప్రజాప్రతినిధులలో వున్నదనే విషయాన్ని గుర్తించి తక్షణమే అధికారాలు బదలాయించడానకి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.9.10

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, పంచాయితీరాజ్ వ్యవస్థను ఒకసారి చూస్తే అది ఒక ఉద్యమంగా ప్రారంభమయ్యి, ఒక వ్యవస్థగా ఏర్పడి, ప్రభుత్వంలో ఒక శాఖగా మారింది. దాని యొక్క ప్రధాన ఉద్దేశ్యం గ్రామాలను బలోపేతం చెయ్యడం. ప్రభుత్వం నుండి ఏ మాత్రం నిధులు అందకుండా నిస్సహాయ స్థితిలో ఈ రోజు సర్పంచులు ఉన్నారు. గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చెయ్యలేని పరిస్థితులలో వారున్నప్పుడు ప్రభుత్వం ఇచ్చేటువంటి నిధులను నేరుగా సర్పంచులకు ఇవ్వకుండా, వాళ్లమీద పెత్తనం చేసేవిధంగా ఇన్‌ఛార్జ్‌మంత్రుల విధానం పెట్టడం పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చెయ్యడమే, అపహాస్యం చెయ్యడమే మరియు ఈ వ్యవస్థకు గొడ్డలిపెట్టు వంటిది ఈ జీవో నెం. 13 అని మనవి చేస్తున్నాను. 22 వేల గ్రామాలలో ఎన్నికైన సర్పంచులను అవమానించడానికి తయారుచేయబడిన ఈ జీవోను వెంటనే రద్దు చెయ్యాలి. ప్రత్యక్షంగా చూస్తే ఇదేమీ ఆషామాషీ విషయం కాదు సార్. మంత్రిగారిని నేను నేరుగా అడుగుతున్నాను : 2004 వ సంవత్సరంలో రాష్ట్రంలోని ఆదాయమెంత? గ్రామ సర్పంచులకు ఇస్తున్న కేటాయింపులు ఎంత? ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయమెంత? మీరు అదే దామాషాలో ఇస్తున్నారా లేదా అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఇది కేవలం ఒక కోటి రెండు కోట్లు కాదు సార్, దాదాపు వెయ్యి కోట్ల రూపాయలకు సంబంధించిన జీవో. వెయ్యి కోట్లు ఖర్చు పెడుతూ గ్రామ సర్పంచులను, వార్డు మెంబర్లను,

మండలాధ్యక్షులను, జడ్‌పిటిసిలను ఇందులో ఇన్‌వాల్వ్ చెయ్యకుండా విహారయాత్రగా వచ్చే ఇన్‌ఛార్జ్ మంత్రులను పెత్తందార్లగా పెట్టడమంటే ఆయా జిల్లాల ప్రజలను అవమానించడమే. వారి ఆశలకు ఆకాంక్షలకు ప్రతిరూపంగా సర్పంచులు ప్రణాళికలను రూపొందిస్తారు. ప్లానింగ్ కమీషన్, ప్లానింగ్ కమిటీ ఏర్పాటు చేసుకున్నాము సార్. ఆ కమిటీలలో గ్రామాభివృద్ధి ప్రణాళికలను ఏర్పాటు చెయ్యమని ఇదే ప్రభుత్వం చెబితే ఇప్పటికే ప్రణాళికలు సిద్ధమయ్యాయి. దానికి వ్యతిరేకంగా మళ్లీ ఈ రోజు ప్లానింగ్ కమీషన్‌కు ఇన్‌ఛార్జ్ మంత్రులను పెత్తందార్లుగా పెట్టారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు ఏ జిల్లాకు ఎన్నిసార్లు వచ్చారో అడగండి సార్. మా జిల్లాలో అయితే రెండు సార్లు వచ్చారు. ఒకటి సోనియాగాంధీగారి మీటింగ్ ఏర్పాట్లు చూడడానికి, రెండవసారి వాళ్ల ప్రైవేటు ఫంక్షనుకు అటెండ్ అవడానికి వచ్చారు. వీళ్లా సార్, గ్రామంలో ప్రజల విధానాలను నిర్ణయం చేసేది?

మరొక విషయమేమంటే సార్, ఈ జీవో అనేక అనుమానాలకు, అక్రమాలకు తావు కల్పిస్తోంది. రాష్ట్ర ఖజానాకు బాధ్యత వహించవలసిన ఆర్థిక మంత్రిగారు ఈ జీవో ప్రకారం రు. 992 కోట్ల రూపాయలను ఏవిధంగా కట్టబెట్టబోతున్నారు? ఎంతసేపు మాట్లాడినా ఈ నిధులను ఇన్‌ఛార్జ్ మంత్రులు శాంక్షన్ చేస్తారు అంటారు. ఎవరు చేసినా గ్రామానికి మంచి జరుగుతుంది అనుకుంటే సంతోషం. కానీ ఎవరు చేస్తారు సార్ ఈ పనులు? పరోక్షంగా ప్రభుత్వం యొక్క కార్యకర్తలు తెచ్చుకున్న లిస్టు ప్రకారం మీరు శాంక్షన్ చేస్తారు. అసలు ఈ జీవోలో ఏం చెబుతున్నారంటే transparent and expeditious manner by following established procedures. ఇప్పటికే దీనిపై సమాచార హక్కు చట్టం క్రింద మేము సమాచారం అడగడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం టెండర్లు పిలవము అని ప్రకటించడం జరిగింది. ఎటువంటి పరిస్థితులలోనూ టెండరు విధానం ప్రవేశపెట్టడమంటేనే ఈ ప్రభుత్వం యొక్క దుర్మార్గమైన ఆలోచన వ్యక్తమవుతోంది. సార్, తమద్వారా నేను ప్రభుత్వాన్ని ఒక ప్రశ్న అడగదల్చుకొన్నాను. ట్రాన్స్‌పరెంట్ విధానమంటే ఏమిటనేది స్పష్టంగా చెప్పాలి. ఏజెన్సీలను ఏవిధంగా ఎంపిక చేయబోతున్నారు? టెండరు విధానాన్ని పాటిస్తున్నారా లేద్దా గ్రామ పంచాయితీలకు నిధులను ఎందుకు ఇవ్వడంలేదు? గ్రామ పంచాయితీల తీర్మానం గానీ, సర్పంచుల ప్రమేయం గానీ ఈ జీవోలో మీరు ఎందుకు పెట్టలేద్ను గ్రామంలో వేసే సి.సి. రోడ్లు , డ్రైన్లు ఎక్కడ వెయ్యాలనేది ఏరకంగా నిర్ధారిస్తున్నారు? ఇక సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులను కూడా ఇన్‌వాల్వ్ చేసే విధానాన్ని ప్రవేశపెడతామంటున్నారు, వారికి ఏవిధంగా పనులు కట్టబెడుతున్నారు? ఈనాడు ఒక్కొక్క గ్రామంలో 100 సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు ఉన్నాయి. పంచాయితీరాజ్ వ్యవస్థ అనేది ప్రజలకోసం ఏర్పాటు చేసిన వ్యవస్థ. ఈ వ్యవస్థలో ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోబడిన వాళ్లు ప్రజల గురించి ఆలోచించేవాళ్లు ఖర్చు పెట్టాలి తప్ప గ్రామ స్థాయిలో ఉన్న సర్పంచ్‌ను కాదని ఇక్కడున్న శాసన సభ్యుల పెత్తందారీతనంగానీ, ఇన్‌ఛార్జ్‌మంత్రుల పెత్తందారీతనంగానీ వారిమీద ఉండడానికి వీలు లేదు. మరొక విషయమేమంటే, ఎంపిక విధానంలోగానీ, టెండర్లు పిలిచే ప్రక్రియలో ట్రాన్స్‌పరెంట్ విధానం అవలంబించవలసిన అవసరముంది. సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు, రఘువీరారెడ్డిగారు చాలా సమావేశాలలో కాంగ్రెస్ కార్యకర్తలకు నిధులు కేటాయిస్తామని చెప్పారు. అందుకోసం తెచ్చిందే ఈ జీవో నెం. 13. ఇది పంచాయితీరాజ్ వ్యవస్థకాదుసార్, కాంగ్రెస్‌రాజ్ వ్యవస్థ. దీనిని ఖచ్చితంగా తెలుగదేశం పార్టీ వ్యతిరేకిస్తూ, మేము అడిగిన విషయాలకు మంత్రిగారు సమాధానం ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

డా. కె. రోశయ్య ః అధ్యక్షా, ఒక్కొక్కరు ప్రశ్న వేస్తేనే సమాధానం చెప్పడానికి తడబడే వయసు నాది. ఇంతమంది ఒకేసారి అనేక ప్రశ్నలు వేస్తే వాటికి సమాధానం చెప్పడం కష్టం . కొంచెం శాంతంగా వింటే నా దగ్గర ఉన్న సమాచారం మీతో పంచుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మొదటగా గ్రామ పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని అంటున్నారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు ః మేము అనడం కాదు సర్పంచులు అంటున్నారు సార్.

డా. కె. రోశయ్య ః అచ్చన్నాయుడు నీకు ఎన్నో సార్లు చెప్పాను కనీసం ఒక మాట చెప్పినతరువాత గౌరవించడం నేర్చుకోండి. ఈ రన్నింగ్ కామెంటరీ ఆపలేకపోతే బయటకు వెళ్లి కూర్చోండి. అధ్యక్షా, గ్రామ పంచాయితీ వ్యవస్థను ఎవరు నిర్వీర్యం చేశారో ఒకసారి గతంలోకి చూడండి.

(ప్రధాన ప్రతిపక్షం నుండి అంతరాయం)

దయచేసి ఓపికతో వినండి. ఎన్నికైనటువంటి సర్పంచులుగానీ, పంచాయితీ మెంబర్లు గానీ ఏరకమైనటువంటి ప్రాధాన్యత లేకుండా గ్రామానికి ఒక నోడల్ అధికారిని వేసిన రోజులు ఎవరి కాలంలోవి? ఎన్నికైనటువంటివారిని తీసి అవతల పారేసి, ప్రజల ఆలోచనలతో సంబంధం లేకుండా ఒక మంత్రి నోడల్ ఆఫీసర్‌ను పెట్టి, ఆయనతో కార్యక్రమాలు నడిపించినటువంటి వారు ఈనాడు గ్రామ స్వరాజ్యానికి విఘాతం కలిగిందంటారా?

శ్రీ కడియం శ్రీహరి ః రోశయ్యగారు ఇది పద్ధతేనా?

డా. కె. రోశయ్య ః శ్రీహరిగారు పెద్దమనిషిగా మాట్లాడడం గుర్తుపెట్టుకోండి. మీరు నాకు సలహా చెప్పేటప్పుడు మీ కుడిచేతివైపున కూర్చున్న వ్యక్తి ఏం మాట్లాడారో మీరు వినలేదా?

(అంతరాయం)

అధ్యక్షా, మన దేశంలో 73,74 అమెండ్‌మెంట్ ను స్వర్గీయ రాజీవ్‌గాంధీ తెచ్చారు. గ్రామ వ్యవస్థకు ఆర్థికతోడ్పాటునిచ్చి అభివృద్ధిచెయ్యాలి, దానిని శక్తి వంతమైన సంస్థగా తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఆయన దీనిని తీసుకురావడం జరిగింది. ఆనాడు అంగీకరించినా అంగీకరించకపోయినా ఈనాడు ఆయన ఆశలను, ఆశయాలను అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షదాయకం . అధ్యక్షా, 29 సబ్జెక్ట్‌లను గ్రామపంచాయితీలకు అప్పగించమన్నారు. "Agriculture including the agriculture extension, land improvement, implementation of land consolidation and soil conservation, minor irrigation, water management and watershed development, animal husbandry, dairying, poultry and fisheries, social forestry and forestry, minor forest produce, small scale industries including food processing, industries, khadi, village and cottage industries, rural housing, drinking water, fuel and fodder, roads, culverts, bridges, waterways and other means of communication, rural electrification including distribution of electricity, non-conventional energy sources, poverty alleviation programmes, education including primary and secondary schools, technical training and vocational education, adult and non-formal education, libraries, cultural activities, markets and fairs, health, sanitation including hospitals, PHCs., dispensaries, family welfare, woman and child welfare, social welfare including handicap and mentally retarded welfare, all the welfare of the weaker

sections, in particular scheduled castes and scheduled tribes, public distribution system and maintenance of community assets."
ఉ.9.20

బ్రాడ్ క్లాసిఫికేషన్ 29 కాని ఇప్పటివరకు ట్రాన్సఫర్ చేసినవి బ్రాడ్‌గా లెక్కవేస్తే 9, వాటిని సబ్ డివైడ్ చేస్తే ఒక్కొక కార్యక్రమంలో ఎన్ని ఉన్నాయో 40 వరకు వస్తాయని చెప్పా, మొదటిది agriculture and cooperation including the agriculture extension, watershed management and water development, risk management, natural calamities. ..

(INTERRUPTIONS FROM SRI K. SRIHARI)

నో అబ్జక్షన్ శ్రీహరిగారు, 29బ్రాడ్ క్లాసిఫికేషన్స్ కూడా మీకు సర్క్యులేట్ చేయడానికి ఏమి అభ్యంతరం లేదు. దీంట్లో రహస్యం ఏమి వుంది.

(అంతరాయం)

శ్రీహరిగారు ఒకసారి హౌస్‌లో చెప్పిన తరువాత సర్క్యులేట్ చేస్తానండి మీ మాట మీద గౌరవంతో అని చెప్పాను. దాని మీద అక్కరలేదు. ఒక్కటి ఇన్‌చార్జ్ మినిస్టర్ ఇవాళ షికారుకు వస్తారు. ఏమి ఏమి కేశవ్‌గారు, వారి సహజమైనటువంటి మాట ఎదో మాట్లాడారు. నేను దానిమీద ఏమి అభ్యంతరం తీసుకోవడం లేదు. విహారానికి వెళ్లే వారు వుంటారు. లేకపోతే విశ్రాంతి తీసుకొనే దానికి వెళ్లే వారు వుంటారు. లేకపోతే ఆహ్లాదంగా చూసే వాళ్లు వుంటారు. రకరకాలుగా వుంటారు పెద్దమనుషుల్లో. కాని ఒకటి టిడిపి రెజ్యూమ్‌లో కేశవ్‌గారు అది నోట్‌చేసుకోండి, జి.ఒ.ఆర్.టి. నెం .55, తేది 25.10.2001, "decentralized planning, dovetailing of foodgrains available under Food for Work Programme, Chair Persons of D.D.R.C., the District Minister Incharge will decide the priorities and sanction the works for incurring the expenditure with the funds under Decentralized Planning.

అంతేకాకుండా 2001లోనే మరొక జి.ఒ. ద్వారా ఏమి చెప్పారు అంటే "The District Minister will decide the priorities and sanction the works for incurring the expenditure with the funds released under Neeru-Meeru Programme.

2002లో జి.ఒ.ఎం .ఎస్. నెం .3లో తేది 18-2-2002 మరొక జి.ఒ. ఇచ్చినారు.

SRI N. CHANDRABABU NAIDU: They are additional funds.

శ్రీ కె.రోశయ్య: వారు చెప్పింది చెప్పారు అందరు చెప్పిన తరువాత నేను జవాబు చెప్పేదానికి అన్నా అవకాశం ఇవ్వాలి కదా?

మిస్టర్ స్పీకర్: వారిని పూర్తి చేయనీయండి. You have asked lot of supplementaries. He is responding to them. Let the Hon'ble Minister complete his reply.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఇప్పుడు గౌరవనీయులైన సభ్యులు అడగవలసినవి అడగారు, నేను జవాబు చెబుతున్నాను నాకు స్వేచ్ఛ కావాలి నా జవాబు మీరే రాసిఇస్తామని అంటే ఎలా? నేను చెప్పేది చెప్పాలి కదా అధ్యక్షా, అదేమి జవాబు అని అంటే మీకు నచ్చినట్టుగా మీ భాషలో నేను చెప్పవద్దు .

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, మేము గవర్నమెంటులోవున్నప్పుడు ఆ రోజు రోశయ్యగారు లేరు కాని ఆ రోజు ఈ ఇస్యూస్ అన్నీ కూడా వచ్చాయి వారికి ఉండేటటువంటి హక్కు ఉపయోగించి వివిధ

రకాలైనటువంటి క్వొశ్చన్సు వేశారు. మేము సమాధానం కూడా చెప్పాము. మేము గవర్నమెంటులో వున్నప్పుడు మీరు కూడా సభలో ఉన్నారు. మీరు కూడా క్వొశ్చన్సు వేశారు. మేము సమాధానం చెప్పాము. ఈ రోజు మేము అడిగే దానికి కరెంటు కొశ్చన్‌కు సమాధానం చెప్పాలి కదా? కరెంటు కొశ్చనుకు సమాధానం చెప్పడం లేదు. గత గవర్నమెంటులో జరిగినటువంటివి అని చెప్పి తప్పించుకుందామని అనే ప్రయత్నం తప్పా ఆ రోజున ఇదే హౌస్‌లో నేను ఫైనాన్సు మినిష్టర్‌గా చెప్పాను. అందరం కూడా చెప్పాము. అదే విధంగా వాళ్ల అడిగినటువంటి అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాము. ఆ రోజున వాళ్లు కూడా గొడవ చేశారు. కాని ఆ రోజున చాలా సుస్పష్టంగా చెప్పాము. ఎందుకు పెట్టాము, ఏ విధంగా ఇచ్చాము చెప్పాము . ఈ రోజు మీరు గవర్నమెంటులో వున్నారు మిమ్ములను అడుగుతున్నాము. మీరు సమాధానం చెప్పాలి తప్పా, ఆ గవర్నమెంటులో ఇలా చేశారు, ఈ గవర్నమెంటులో చేశారు అని తప్పించుకొనేందుకు ప్రయత్నం చేయవద్దు, ఆర్థిక మంత్రిగారు మేము అడిగిన అటువంటి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రామకృష్ణుడుగారి సలహా విన్నాను. పాతవి వద్దు అండీ, ఇప్పుడు రిలవెంటుగా చెప్పండని, 73 రాజ్యాంగ సవరణ ఎప్పుడు వచ్చిందండీ చెప్పండి, 1992 ఇప్పుడు ఎందుకు ఇది. ఇది కావాలా, కాని ఒకటి అడుగుతున్నాను.

(అంతరాయం)

ఒక క్రమ పద్ధతిలో ప్రభుత్వం అనేది కంటిన్యూస్‌గా వుంటుంది. ఈ ప్రభుత్వంలో మేము కొత్తగా చేసింది ఏమి లేదు. మీరు గతంలో మంచిది అనుకొన్న విధానాలు అమలు చేశారు. వాటిని కొన్ని అమలు చేశాము. కొన్ని చేయలా? ఇది కూడా గుర్తు పెట్టుకోండి. మీరు జన్మభూమిని అమలుచేశారు. జన్మభూమికి ప్రజల దగ్గర నుంచి 1625 కోట్ల రూపాయలు కంట్రిబ్యూషన్ వచ్చింది అని చెప్పారు. నేను వారిని అడిగాను. ఇవాళ కాదు ఆ నాడే అయ్యా 1625 కోట్ల రూపాయల కంట్రిబ్యూషన్ ప్రజల పేర్లు కనీసం అప్పుడు 5 కోట్ల రూపాయలు పైన వున్నటువంటి ప్రముఖుల పేర్లు ఇస్తే, మీరు కృతజ్ఞతలు చెప్పినా చెప్పకపోయినా నేను చెబుతున్నాను. వారి వివరాలు ఇవ్వమన్నాము, మాకు ఏమి తెలుసండి, వాళ్లు డిమాండ్ డ్రాఫ్టు అక్కడే పడేసి వెళ్లి పోయారు. 1625 కోట్ల రూపాయలకు మా దగ్గర వివరాలు లేవు. కావాలంటే బ్యాలెన్సు చూసుకోండి, పేర్లు లేవు మా దగ్గర, ఆ డబ్బు తీసుకొచ్చి పోస్టు బ్యాక్సులో వేసివెళ్లిపోయారు. మాకు ఎట్లా తెలుస్తుంది, వాళ్లు పని చెప్పినటువంటి వాళ్లు ఇప్పుడా దబాయించేది. నోడల్ ఆఫీసర్సును వేసిన వాళ్లా దబాయించేది నేను ఒకటే మనవి చేస్తున్నాను. జి.ఒ. నెం .13 ఒకసారి చూడమని కోరుతున్నాను. మీ దగ్గర కాపీస్ ఉన్నాయి, ఒకవేళ లేదు అంటే నేను పంపిస్తాను. జి.ఒ. నెం .13లో మేము రీటరేట్ చేసి చెప్పింది ఏమంటే వర్క్స్ అన్ని పాత పద్ధతిలోనే, మీరు ఎవరో చెప్పారని మీరు ట్రాన్సుపరెంటుగా చేయలేదు, ఒకవేళ మీరు గతంలో ట్రాన్సుపరెంట్‌గా చేసి వుండకపోతే ఆ క్లాసిఫికేషన్‌కు వస్తే ఇది కూడా అట్లాగే వస్తాయి, లేదా మీ క్లాసిఫికేషన్ ట్రాన్సుపరెంటుగా సబబుగా జరిగిందని అనుకుంటే ఇది కూడా అలాగే వస్తాయి. మేము చెప్పినటువంటి ఉత్తర్వుల స్పిరిట్ ఒకటే. ఇన్‌చార్జీ మినిష్టర్ ఫైనల్ అప్రూవల్ ఇస్తారు. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చేది ఆయన కాదు. జిల్లా కలక్టర్,

(అంతరాయం)

ఇన్‌చార్జీ మినిష్టర్ సిష్టమ్ కూడా మేము కొత్తగా వచ్చిపెట్టింది కాదు. వారే పెట్టారు, మంచిది అనుకున్నాము మేము కొనసాగిస్తున్నాము. మీరు ఏ పనులు అప్పగించారో మేము దాదాపు అవే అప్పగించాము. మరి కొన్ని వాళ్ల పెట్టమని అడిగితే వద్దు అని చెప్పాము. సర్వీస్ చేయడానికి వెళ్లమని చెప్పాము. కనుక ఇన్‌చార్జీ మినిష్టర్

జిల్లాలో వచ్చినటువంటి ప్రపోజల్సు అన్నిటిని కన్సాలిడేట్ చేసుకొని ఆయన ఫైనల్ అప్రూవల్ ఇస్తాడు. కాని అడ్మినిస్ట్రేషన్ ఆయన కాదు. వాటిని అమలుచేసేది ఆయన కాదు. సూపర్‌విజన్ చేసేది ఆయన కాదు. పంచాయితీరాజ్ వింగ్ వర్క్సు క్యారీ ఔట్ చేస్తుంది. వర్క్సు కూడా విచ్చల విడిగా ఏవిపెడితే అవి చేసుకొనే దానికి మనకు అసెంబ్లీ నియోజకవర్గం డివలప్‌మెంటు ఫండ్ ఉండేది కొంత ఫ్రీడమ్ ఉండేది. దీనిలో కూడా ఫ్రీడమ్ ఇస్తే ఏమి అవుతుందో ఎందుకని చెప్పి చాలా సార్లు చాలా రిప్రజంటేషన్సు వస్తే కూడా ముఖ్యమంత్రిగారు కాదు అన్నారు. సి.సి. రోడ్సు ఇంటర్నల్‌గా ఉండేటట్లు డ్రైనేజ్ కట్టుకొనేందుకు ఎక్కడైనా గ్రామాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజి కావాలంటే పైప్సుతో కనస్ట్రకన్ చేసుకొని దానికి వీటికి మాత్రం ఇవ్వడం జరిగింది. నిన్న కాకమొన్న మా సిఎల్‌పి జరిగితే చాలామంది సభ్యులు కాదండీ మాకు కొంచెము వెసులు బాటు ఇవ్వాలి కొన్ని గ్రామాల్లో మరి అవసరాలు వుంటాయి.సిసి రోడ్సు అక్కరలేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి అని అడగడం జరిగింది. ఎన్ని అడిగినప్పటికి కూడా గవర్నమెంటు ఇచ్చిన జి.ఒ.లో స్పెసిఫిక్‌గా ఈ రకమైనటువంటి క్యాటగిరి వర్క్సు ఇవ్వమన్నాము. తరువాత బిల్సు పేమెంటు చేసేది కూడా ఇన్‌చార్జీ మినిస్టర్ కాదు, డిపార్టుమెంటు వాళ్లు ఆఫ్టర్ స్క్రూటిని చేస్తారు. అయితే 5 లక్షల వరకు ఉన్నటువంటి వర్క్సుకి...................................

(అంతరాయం)

ఉ.9.30

అయితే 5 లక్షల రూపాయల వరకు వున్నటువంటి పనులను ఇది వరలో వారు వుండగానే పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్ నామినేషన్ ఇవ్వవచ్చు అని వారే చెప్పారు. అదే పద్ధతి మేము కొనసాగిస్తున్నాము. మేము కొత్తగా ఒక మాట చెప్ప లేదు. పాత పద్ధతిలోనే కొనసాగించమన్నాం. మేము మార్పు చేయ లేదు. ఆ వర్క్ ఇది వరకు వారు చేసిందే, ఆ రోజు వారు ఉత్తమము అని భావించి, ఈ వేళ అధికారం నుండి బయటకు వెళ్లిన తర్వాత, అది ఉత్తమము అయినది కాదు, చెడ్డది అని వారు అంటే వారి రెండు నాల్కల ధోరణి బయట పడుతుంది. మేము అట్లా అనడం లేదు. అది పద్ధతి. ఆ పద్ధతినే కొనసాగించమన్నాము. ఇంతకంటే వేరే ఏమి లేదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః మీరు అందరూ ఒక సారి కూర్చోండి. It is very important question. మీరు మీ మీ views ఎక్స్‌ప్రెస్ చేశారు. You have questioned the Government. You have criticized the Government. The Minister to the best of his information available on the subject enlightened the House. మళ్లీ చెప్పింది చెప్పకుండా, any thing specific if you have, you kindly ask.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు రెండు విషయాలు చెప్పారు. గతంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు జన్మ భూమి పనుల విషయంలో గాని, ఫుడ్ ఫర్ వర్క్ పనుల విషయంలో గాని డిడిఆర్‌సి ఇంఛార్జీ మినిస్టర్ ద్వారానే శాంక్షన్స్ ఇస్తారని అన్నారు. గతంలో జన్మభూమి పనులలో, ఫుడ్ ఫర్ వర్క్ పనులలో చాలా అక్రమాలు జరిగినాయి, అవినీతి జరిగినాయి ఈ పనులు కూడా పసుపు పచ్చచొక్కాలకే వెళ్లాయని చెప్పి, అప్పటి ప్రతి పక్ష నాయకుడు, ఇప్పటి ముఖ్యమంత్రి గారు ప్రతి గ్రామములో, ప్రతి సమావేశములో చెప్పడం జరిగింది. అయితే ఎస్ అని అనుకోవడం జరిగింది. అనాడు జన్మభూమి , ఫుడ్ ఫర్ వర్క్‌ల ఇంఛార్జీ మినిస్టర్ ద్వారా శాంక్షన్ చేయడం ద్వారా అవినీతి అక్రమాలు జరిగినాయని చెప్పిన కాంగ్రెసు పార్టీ అనాడు వున్న ప్రతి పక్షం నాయకుడు, అదే తెలుగు దేశం ప్రభుత్వంలో పొందుపరిచిన విధానాలను

ఇప్పుడు మేము అవలంభిస్తున్నామని చెప్పుకోవడంలో సిగ్గు లేదండీ. సిగ్గు అని పించడం లేదా, అనాడు విమర్శించారు.

(అంతరాయం)

అధ్యక్షా, ప్రభుత్వాన్ని నేరుగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. మీరు స్థానిక సంస్థలను పటిష్టం చేస్తామని అంటున్నారు. స్థానిక సంస్థల ద్వారా ఎన్నికైన గౌరవ ప్రజాప్రతినిధులను గౌరవిస్తామని చెబుతున్నారు. ఈ జీ వో నెంబర్ 13 తీసుకొని వచ్చారు. ఈ జీ వో ద్వారా స్థానిక సంస్థల గౌరవ ప్రజా ప్రతినిధులకు పనులను ఎక్కడ చూపిస్తారు? పనులను గుర్తించడంలో గాని, పనులను ఎగ్జిక్యూట్ చేయడంలో గాని, పనులను పర్యవేక్షించడంలో ఎక్కడ కూడా ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేదు. అనాడు జన్మభూమిలో గాని, ఫుడ్ ఫర్ వర్క్‌లో గాని పనులను గుర్తించడములో గాని, పనులను పర్యవేక్షించడంలో గాని అధికారం గ్రామ పంచాయితీలకు ఇవ్వడం జరిగింది. ఈ జీ వో నెంబర్ 13 ద్వారా 992 కోట్ల రూపాయలు ఏవి అయితే మీరు గ్రామ పంచాయితీలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇస్తున్నారో, ఈ పనులను గుర్తించే అధికారం, ఈ పనులను ఎగ్జిక్యూట్ చేస్తే అధికారం, పనులను పర్యవేక్షించే అధికారం స్థానిక మండల పరిషత్తులకు, గ్రామ పంచాయితీలకు ఇవ్వమని అడుగుతున్నాము. ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వం జలయజ్ఞాన్ని కాస్త ధన యజ్ఞంగా మార్చి......

మిస్టర్ స్పీకర్: శ్రీహరి గారు మీరు ఇప్పుడు కూర్చోండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్: అధ్యక్షా, గత ప్రభుత్వ కాలంలో కూడా పొరపాట్లు జరిగినప్పుడు, పొరపాట్లు కూడా జరిగినాయి అని ఆ రోజు మేము చెప్పాం. మీరు మొత్తం దాని రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం కూడా చేశారు. ఇప్పుడు మేము చెబుతున్నదేమిటంటే, అయ్యా ఇక్కడ స్థానిక సంస్థలకు, పార్టీ సమస్య కాదు. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఏమి చేసింది? కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఏమి చేసింది? రేపు తెలుగు దేశం పార్టీ వాళ్లు ట్రెజరీ బెంచెస్‌లోకి పోతారనుకోండి. వాళ్లు ఈ జీవో నెం.13 చెబుతారు. ఇప్పుడు మీరు జీవో నెం. 55 చెబుతున్నారు. రేపు వారు జీవో నెం.13 చెబుతారు. కాబట్టి ఇక్కడ పరస్పరం వాదన కోసం కాదు. ఈ రోజు మేము ఏమి చెబుతున్నాము? 73, 74 రాజ్యాంగ సవరణ రాజీవ్ గాంధీ వున్నప్పుడు తీసుకొని వచ్చారు. 73, 74 రాజ్యాంగ సవరణకు కట్టుబడి వున్నారా, లేదా? 73, 74 రాజ్యాంగ సవరణకు మేము కట్టుబడి లేము. మేము స్వతంత్రంగా చేసుకుంటామని చెప్పమనండి. మాకు ఏమి అభ్యంతరం లేదు. 73, 74 రాజ్యాంగ సవరణ ఇక్కడ, ఇక్కడ పార్టీ సమస్య కాదు. లోకల్ గవర్నమెంట్ సార్, అక్కడ వున్నటువంటి ప్రజలకు సంబంధించినటువంటి ప్రాథమిక అవసరాలు. అక్కడ గ్రామ సర్పంచ్ స్థాయిలో గాని, మండల స్థాయిలో గాని వారు పరిష్కారం చేసుకోవాలని, వారికి విధులు, నిధులు అప్పజెప్పితే వాళ్లు మంచిగా పరిపాలన చేసుకుంటారని 73, 74 రాజ్యాంగ సవరణ వచ్చింది. మీరు కట్టుబడి వుంటే, ఈ రకమైనటువంటి దొంగ జీవోలను ఎందుకు తెస్తున్నారు? ఇవి గవర్నమెంట్ డబ్బులు. మీ స్వంత డబ్బులు ఎట్లా చేసుకుంటారో మీ ఇష్టం. ఇక్కడ మేము చెబుతున్నదేమిటంటే కాంగ్రెసు పార్టీ వారు మండల ప్రెసిడెంట్‌లు వున్నారు. కాంగ్రెసు పార్టీ జిల్లా పరిషత్తు సభ్యులు వున్నారు. ఇక్కడ కాంగ్రెసు పార్టీ సర్పంచులు వున్నారు. మీరు వాళ్ల కోసమేనా చెప్పండి? మీరు 73, 74 రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో లోకల్ బాడీస్‌కు ఈ డబ్బులు అప్పజేప్పాలి. ఈ డబ్బులు కూడా మీ స్వంత డబ్బులు కావు. ఇప్పుడు గౌరవ రోశయ్య గారు 40 అంశాలలో 29 మేము గుర్తించి, 9 అప్పజేప్పినాము అని అంటున్నారు. డబ్బులు లేకుండా 9 అప్పజేప్పితేనేమి? 99 అప్పజేప్పితేనేమి? వాళ్లు ఈ రోజు గ్రామాలలో ఒక చిన్న పని, బోరు చెడిపోతే ఈ రోజు బాగు

చేసుకోవడానికి ఈ రోజు వాళ్ల దగ్గర డబ్బులు లేవు. మండల ఆఫీసుకు పోతే, మండల అభివృద్ధి అధికారి ఏమి అని అంటాడు అంటే, గ్రామ పంచాయితీలకు అప్పజెప్పినాం. మాకు సంబంధం లేదని అంటాడు.

( అంతరాయం )

MR. SPEAKER: Yes Finance Minister garu, రాజేందర్ గారు మీరు ఒక నిమిషం కూర్చోండి. మీకు కావాల్సింది సమాధానం కావాలనా వద్దా? మీరు ఒకసారి అడిగారు వారందరూ అడిగారు. Minister should be able to reply కదా, కేవలం మేము మాట్లాడుతాము. కూర్చుంటామంటే కాదు కదా ఇది. You have already asked once. You please sit down. మంత్రిగారిని ఒకసారి చెప్పనీయండి. మీరు అడుగుతారు. కూర్చుంటారంటే కాదు కదా, నాలుగు ఉపప్రశ్నలు వచ్చాయి. Lot of things have come up. Let him reply. మీరు ఒకసారి అడిగారు కూర్చోండి. మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను గౌరవనీయులు శ్రీహరి గారికి ఒకటి మనవి చేస్తున్నాను. కొంచెం మీకు కోపం వుండవచ్చు కాని, వాడే భాష కొంచెం సరళంగా వుంటే మీకు గౌరవం పెంచుతుంది. సభకు గౌరవం పెంచుతుంది. మీరు సిగ్గు లేదా అని అంటారు. నేను రెండు కలిపి అంటాను. ఏమిటి ఉపయోగం చెప్పండి. ఇది పద్దతా? ఇది పద్దతి అని మీరు చదువుకున్నటువంటి వారు, దయచేసి చెప్పండి.

(అంతరాయం)

అధ్యక్షా, మేము శ్రీహరి గారికి డౌట్ రావాలని, నేను లేను. మా రాజ శేఖర రెడ్డి గారు గాని, మా కాంగ్రెసు పార్టీ గాని చెప్పలేదని అంటే, మీరు ఏమైనా అనాలి. అసలు అనకుండా లేవడంతోటే మీకు సిగ్గు లేదా అని అంటే ఎందుకు? అంత ఆవేశం వద్దు.

ఉ.9.40

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నన్ను చెప్పమంటారా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ కె. శ్రీహరి : మీరు రిఫరెన్స్ ఏమి ఇచ్చారు? దానిని విమర్శించారు కదా. దానిని ఎలా ఫాలో అవుతారు?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఎన్.టి.రామారావును పర లోకానికి పంపించి రోజూ బొమ్మకు దండ వేసి దండము పెడుతున్నాం. ఎలా పెడుతున్నారు?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు మీరు ఒక్క నిమిషం కూర్చోండి. The House should be in order now. Please go back to your seats.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

శ్రీ ఇ. రాజేందర్ : మా హక్కులను కాపాడాలి. ఈ సభలో డీసెన్సీ ఉందా?

MR. SPEAKER: My appeal to all the Members. Questions started at 8.45 AM. Almost one hour it has taken different turns.

శ్రీ పి. కేశవ్ : రోశయ్యగారు సూటిగా సమాధానం చెప్పకుండా ఏమి మాట్లాడుతారు సార్?

మిస్టర్ స్పీకర్‌: మీరు అడిగే సమయంలో కాని, వారు జవాబు చెప్పే సమయంలో కాని I am advising the Members. I am advising the Ministers also. Kindly be restrained so that the subject is not deviated. Please sit down.

( శ్రీ కె. శ్రీహరికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు)

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, నేను గత ప్రభుత్వం చేసిన నిర్ణయాలను గురించి చెప్పాను.

మిస్టర్ స్పీకర్‌: Now I request the members kindly to go back to your seats. మీరు సీట్లలో కూర్చున్న తర్వాత issue will be resolved.. ఈ విధంగా పోడియం వద్దకు రావడం మంచిది కాదు, మీరు ముందు కూర్చోండి. You have to be seated. శ్రీహరి గారూ, మీరు కూర్చోండి. మాటకు మాట అని కాదు. Please be seated. First go back to your seats.

(రోశయ్య క్షమాపణలు చెప్పాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు నినాదాలివ్వసాగారు )

MR. SPEAKER: I would like to reiterate once again. మీరు ఈ విధంగా వచ్చి పట్టుబట్టటం బాగుండదు. మీరు ఎవరెవరు ఏమి మాట్లాడారో అంతా రికార్డ్ అయి ఉంది. Everything is on record. There is nothing to hide. Every thing is open. To set the House in order, you have to cooperate.

శ్రీ పి. కేశవ్ (పోడియం దగ్గర నిలబడి) : సభ వాయిదా పడడానికి ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది, , సభ్యులను రెచ్చగొట్టి సభను వాయిదా వేయించుకోవడానికి ప్రయత్నిస్తోంది.

(అంతరాయం)

శ్రీ కె. శ్రీహరి : సార్, ....సార్....ఒక్క నిమిషం ఇవ్వండి.

MR. SPEAKER: My appeal is - మీరు ఫస్ట్ వెళ్లి కూర్చోండి. You first go back to your seats. You hae to sit down.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

శ్రీహరిగారూ, ముందు మీరు కూర్చోండి. I would like to set the records straight. నేను మాట్లాడుతున్నప్పుడు మీరు కూర్చోవాలి. Kindly be seated. ఈ ఇష్యూ అంతా ప్రొవకేషన్ అయిపోయింది.

శ్రీ కె. శ్రీహరి : ఎవరు దానికి కారణం సార్?

మిస్టర్ స్పీకర్ : ఇష్యూ ప్రొవకేషన్ అయినపుడు, I am not talking about degree of provocation. ఏ డిగ్రీలో ప్రొవకేషన్ జరిగింది అన్నది ఇష్యూ కాదు. The issue here is that you have to be restrained. You can question the Government. You can criticize the Government. The Government while replying should be specific to the questions. At the same time, the Government have an opportunity of rebutting the criticism. ఆ విధంగా విమర్శ వస్తే, definitely I would like the Government to be restraint. ఈ విధంగా సబ్జెక్టు స్టార్ట్ అయినపుడు, మీరు ఒకసారి చూడండి, 73,74 రాజ్యాంగ సవరణలతోపాటు, జి.ఓ. నంబరు 13 ఇష్యూ కూడా వచ్చింది. అది ఏ విధంగా ఎక్కడెక్కడ డీవియేట్ అయిందో తెలుసు, whoever has done it, however it has gone, every thing is on record. .....

(శ్రీ పి. కేశవ్ నుండి అంతరాయం)

డా.ఎన్. జనార్దన రెడ్డి : రోశయ్యగారిని క్షమాపణలు చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య : సార్, శ్రీహరిగారు ఏదో మాట్లాడలనుకుంటున్నారు. సభ సజావుగా జరగాలని నేను కోరుకుంటున్నాను. మీరు అనుమతి ఇస్తే, ముందు వారికి అవకాశం ఇవ్వండి. తర్వాత నేను జవాబు చెపుతాను.

(రోశయ్య క్షమాపణలు చెప్పాలంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం దగ్గర నిలబడి అంతరాయం కల్గించసాగారు)

శ్రీ కె. రోశయ్య : సభ వాతావరణం ......

MR. SPEAKER: I will handle it. I will finish one by one. Srihari garu and then anybody from this side.

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్, మీకు మా మాట వినపడదు. రోశయ్యగారు చెప్పితేనే వింటారు.

మిస్టర్ స్పీకర్ : ముందు శ్రీహరిగారు మాట్లాడుతారు, తర్వాత రాజేంద్రగారు మాట్లాడుతారు.

ఉ.9.50

శ్రీ కె. శ్రీహరి : అధ్యక్షా, రోశయ్యగారి వయస్సు, రోశయ్యగారి రాజకీయ అనుభవాన్ని మేము తప్పకుండా గౌరవిస్తాము. సార్, మంత్రిగారు సభా వ్యవహారాల్ని చక్కగా నడిపించే విధంగా,

బాధ్యతాయుతంగా చక్కదిద్దే ప్రయత్నం చేయాలి. కాని దురదృష్టం ఏమిటంటే, నేను నాలుగున్నర సంవత్సరాలు బయట ఉండి చూశాను. ఈ రోజు ప్రత్యక్షంగా చూస్తున్నాను. వారు కొన్ని సందర్భాల్లో వారి అనుభవాన్ని మరచిపోతారు, వారి వయస్సును మరచిపోతారు, వాస్తవాల్ని మరచిపోతారు. ప్రతిపక్షాన్ని ప్రొవకేట్ చేసే విధంగా మాట్లాడుతాడు. కాని రోశయ్యగారూ, ఎవరో మొట్టమొదటిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికై వచ్చిన వారు కాని, రాజకీయ విషయాలపైన అవగాహన లేని వ్యక్తి, పరిపాలనకు సంబంధించిన విషయాలపై అవగాహన లేని వ్యక్తి మాట్లాడితే అది సబబుగా ఉంటుంది. కాని మీలాంటి వ్యక్తి ఈ రకంగా ప్రొవకేట్ చేసి మాట్లాడటం సరైంది కాదు. గుర్తు పెట్టుకోండి.

రెండవది సార్, మేము అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా మంత్రిగారు దాటవేశారు. జి.ఓ. నంబరు 13 మీద మేము ప్రశ్న వేశాం. గతంలో జన్మభూమి, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌ల్లో అవకతవకలు జరిగాయి, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యకర్తలు, పచ్చా చొక్కాల వాళ్లే పంచుకున్నారని అప్పటి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, ఇప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు పదే పదే ప్రతి సమావేశంలో చాలా తీవ్రంగా విమర్శలు చేశారు. మేము అధికారంలోకి వస్తే, వాటన్నింటిని రద్దు చేస్తాము, జన్మభూమి కార్యక్రమం రద్దు చేస్తాము, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ రద్దు చేస్తామన్నారు. ఈరకుగా స్థానిక సంస్థల నుండి అధికారాల్ని తీసేసుకునే విధానాన్ని రద్దు చేస్తామని ఆనాడు వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. కాని ఈనాడు జి.ఓ. నంబరు 13 ద్వారా ఏమి జరిగింది చివరకు? 73వ రాజ్యాంగ సవరణ యొక్క స్ఫూర్తికి విరుద్ధంగా స్థానిక సంస్థల నుండి, ప్రజల ద్వారా ఎన్నుకోబడిన సర్పంచులు, ఎం.పి.టి.సి.లు, జెడ్‌పిటిసిలు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు ఎవరయితే ఉన్నారో వాళ్లందరి యొక్క అధికారాలను మీరు లాగేసుకోని ఆ సంస్థల్ని నిర్వీర్యం చేసే విధంగా ఈ జి.ఓ. 13ను జారీ చేసి, దాని ద్వారా పనుల్ని ఎంపిక చేసే అధికారాన్ని ఆ జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌కు కట్టబెట్టడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌కే వర్కులను గుర్తించి, రికమండ్ చేసే అధికారాలు ఇవ్వడం అంటే, ఇది నేరుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు ప్రభుత్వ సొమ్మును , ప్రజా సొమ్మును దోచిపెట్టడానికి మాత్రమే ఈ జి.ఓ.ను తీసుకుని వచ్చారని అర్థమవుతోంది. కాబట్టి నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, మీరు మాట మాటకి ఎన్టీ రామారావు ముచ్చట తీసుకుని వస్తారు. రోశయ్యగారూ మీరు మీ గుండె మీద చేయి వేసుకుని చెప్పండి. మీరు చెన్నారెడ్డిగారి యొక్క తులాభారం గురించి ఏం మాట్లాడారు? నాకు ఆ మాటలు ఇప్పటికీ గుర్తు ఉన్నాయి. పుట్టబోయే బిడ్డ భూమి మీదకు రావాలంటేనే భయపడుతున్నాడు, ఎందుకంటే చెన్నారెడ్డిగారి అవినీతి ప్రభుత్వాన్ని చూసి అని చెప్పిన మీరు, తిరిగి అదే చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. అటువంటి వారు ఈ విధంగా ఎన్టీ రామారావు గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు.

జి.ఓ. నంబరు 13 విషయమై నేను ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారిని కోరుతున్నాను. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల తరఫున మీకు విజ్ఞప్తి చేసేదేమిటంటే, 73వ రాజ్యాంగ సవరణ యొక్క స్ఫూర్తిని మీరు కాపాడండి. రాజీవ్‌గాంధీ ఆశయాల్ని కాపాడండి. రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో, రాజీవ్‌గాంధీగారి ఆశయాలకు అనుగుణంగా జి.ఓ. నంబరు 13 ను రద్దు చేయండి. లేకపోతే పనుల్ని గుర్తించి, ఎగ్జిక్యూట్ చేయించే బాధ్యతలను ఆ గ్రామ పంచాయితీలకే ఇచ్చి, ఆ రూ. 992 కోట్ల రూ.ల యొక్క పనుల్ని తిరిగి గ్రామ పంచాయితీలే ఎగ్జిక్యూట్ చేసే విధంగా జి.ఓ.కు సవరణ తీసుకుని రావలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలు మొదలైనప్పటి నుండి చూస్తున్నాను. ఇందిరా పార్క్ దగ్గర ప్రతి రోజు 15,20 టెంట్లు వేసుకుని అనేక వర్గాల వాళ్లు ధర్నాలు చేస్తూ ఉన్నారు. కంట్రాక్టు లేబర్ వర్కర్స్ కాని, కాంట్రాక్టు లెక్చరర్లు కాని ఈ విధంగా అనేక వర్గాల వాళ్లు ధర్నాలు చేయడం మాకు వినతిపత్రాలు ఇచ్చి, అసెంబ్లీలో తమ సమస్యల్ని ప్రస్తావించమంటూ కోరడం జరుగుతోంది. కాని ఇక్కడ పరిస్థితి చూస్తే చాలా బాధాకరంగా ఉంది. బయట వాతావరణం అట్లా ఉంటే, ఇక్కడ ఈ హౌజ్ ఇలా నడవడం మన డిగ్నిటీకి మంచిది కాదు.

అధ్యక్షా, తమరితో కూడా మేము నిన్న చెప్పుకున్నాము. ఏ పార్టీ ఎమ్.ఎల్.ఏ. అయినా సరే వారి హక్కుల్ని గౌరవించాలి. వారి సమస్యల్ని పరిష్కరించడంలో మీరైనా మా రెస్క్యూకి రావాలని చెప్పుకున్నాము. మేము స్వయంగా మా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ దగ్గరకు పోయి, ఈ డబ్బులు మీరే ఖర్చు పెట్టండి, ఈ డబ్బులకు మీరే శాంక్షన్ ఇవ్వండి, ఈ డబ్బుల్ని మీ కార్యకర్తలకే ఇవ్వండి, కనీసం ఏయే పనులు ఎక్కడెక్కడ చేయాలి అనే విషయాలను అయినా మాకు వదలమని చెప్పాము. ఎందుకంటే స్థానికంగా ఉండే మాకు ఏయే పనులు చేయాలో తెలిసే ఆస్కారం ఉంటుంది. గౌ.ముఖ్యమంత్రిగారి దగ్గరకు కూడా పోయాం సార్. మీరు ఎమ్.ఎల్.ఏ.లను అగౌరవపరచవద్దు. సార్, ఏ విషయం మీద చర్చ జరిగినా, భూములు ఎందుకు అమ్ముకుంటున్నారంటే, భూములమ్మే దుకాణం మీరే పెట్టారంటారు, కంట్రాక్టు వ్యవస్థ ఎందుకు వచ్చిదంటే, ఆ వ్యవస్థను తెచ్చింది మీరేనంటారు, ఇట్లా ఏ విషయం గురించి అడిగి నా, కౌంటర్ అటాక్ చేసి ఇష్యూని క్లోజ్ చేసే ప్రయత్నం తప్ప, దాంట్లో వాస్తవాన్ని బయటకు తీసి ఏమైనా ఆచరిద్దామనే ఆలోచన లేకపోవడం దురదృష్టకరం. మేము రోశయ్యగారిని సూటిగా ఒకటే అడుగుతున్నాము. ఆనాడు మీరు తప్పు అన్నారు. మేము అనేక మంది మంత్రులు దగ్గరకు పోయినపుడు చెపుతూ ఉంటారు, మాకు ఒక్క బావి ఇవ్వమంటే ఇవ్వలేదు, ఒక్క రోడ్డు ఇవ్వమంటే ఇవ్వలేదని, అవన్నీ తప్పు అని ఆనాడు మీరంతా ఆక్రోశించి, వాళ్ల తప్పుల్ని ఎలుగెత్తి చాటి, ఈరోజు అదే సాంప్రదాయాల్ని కొనసాగించడం భావ్యం అవుతుందా అని మిమ్మల్ని అడుగుతున్నాను.

రెండవది, ఈరోజు వాళ్లు అధికారంలో ఉండొచ్చు, రేపు వీళ్లు ఉండొచ్చు. మధ్యలో మా పరిస్థితి ఏంటి? వాళ్లు ఇవ్వకపోయి, మీరు ఇవ్వకపోతే ఇక స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఎలా పనులు చేయించుకోగల్గుతారు? 73వ రాజ్యాంగ సవరణను తీసుకుని వచ్చింది రాజీవ్ గాంధీగారే కాబట్టి, వారి ఆశయాన్ని కొనసాగించే బాధ్యత మీ మీద ఉంది. కాబట్టి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ప్రయార్టీస్‌కు అనుగుణంగా పనులు అలోకేట్ చేయమని చెప్పి కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్న సూటిగా ఉందని పదే పదే చెప్పాను. మొట్ట మొదట దాంట్లోనే డి.పి.సి. లను నిర్వీర్యం చేసే పరిస్థితి ఉందని చెప్పాను. జి.ఓ. 13 గురించి స్పష్టంగా చెప్పాను. ఆ జి.ఓ.లోని విషయాన్ని పక్కకు పట్టించే విధంగా ఏది పడితే అది మనకు ఉన్న మాటల చతరతతో కప్పిపుచ్చుకోవడం సరైంది కాదు. The Incharge Minister of the district alone shall exercise the choice of recommendations and sanction of the works. ఆయన శాంక్షన్ చేసే పరిస్థితి ఉందని మీ జి.ఓ.లోనే ఉందండీ. వారు వ్రాసిందో, వీరు వ్రాసిందో, దాన్ని మీరు incorporate చేసుకున్నారో అనవసరం. వారు వ్రాసి ఉన్నట్లయితే, ప్రజలు వారికి ఇచ్చిన గుణపాఠం మీకు కూడా మరో ఆరు మాసాల్లో రాబోతున్నది. మేము అడిగింది ఎందుకు పక్కకు పెడతారు? మేము అడిగిన దానికి జవాబు చెప్పండి.

(శ్రీ వి.వసంతకుమార్ నుండి అంతరాయం)
ఆగవయ్యా వట్టి వసంత్‌కుమార్. నువ్వు ఎన్ని రోజులుంటావు?

73వ రాజ్యాంగ సవరణ జాబితాలోని మిగిలిన అంశాలు చేపట్టబడ్డాయా అని అడిగితే 29 లో 9 ఇచ్చామన్నారు. ఆ తొమ్మిదిలోనే వ్యవసాయం గురించి కూడా చెపుతున్నారు. రోశయ్యగారూ, ఏ సర్పంచ్ అయినా ఆదర్శ రైతుల్ని ఎంపిక చేశాడా? ఎట్లాగండీ మీరు అంత ఆలోచనారహితంగా మాట్లాడితే? జిల్లా మంత్రి వాళ్లకు సంబంధించిన వాళ్లనే ఎంపిక చేయాలంటూ ఉన్న జి.ఓ. కూడా ఉంది. చూపించనా? వ్యవసాయాన్ని మీరు గ్రామ పంచాయితీకి ఇచ్చారు. గ్రామ పంచాయితీ తీర్మానంతోనే మీరు ఇచ్చారా? అందుకనే నేను ఇంతకు ముందే చెప్పాను, పది మంది మంత్రులకు సంబంధించిన డబ్బు అంతా మీ ఖజానాలోనే ఉంది. స్థానిక సంస్థలకు ఇవ్వలేదని చెప్పాను. మీరు దాన్ని వినడానికి సిద్ధంగా లేరు. మీరు స్ట్రేయిట్‌గా ఆన్సర్ ఇవ్వండి. వాళ్లు చేసినా, మీరు చేసినా ఒక చట్టబద్ధత ఉంది. దొంగలు దొంగలు ఊర్లు పంచేసుకుంటే అది చట్టబద్ధత అవుతుందా? మీరు పరిపాలన చేసి తెచ్చిందే కదా ఇన్‌ఛార్జ్ వ్యవస్థ. కాకపోతే వారు కాస్త ఎక్కువ చేశారు. వారి కంటే ఎక్కువ మీరు చేస్తున్నారు. అప్పుడు మిమ్మల్ని ఉంచలేదు. ఆ తర్వాత వాళ్లను ఉంచలేదు. ఇప్పుడు మళ్లీ మిమ్మల్ని ఉంచరు. అది మరచిపోతున్నారు. రోశయ్యగారికి సవినయంగా మనవి చేస్తున్నాను. ప్రతి దానికి తెలుగుదేశం వాళ్లను మీరు ఎన్టీఆర్‌ను పొడిచారు, అక్కడకు పంపించారు, మళ్లీ మొక్కుతున్నారు అంటే, ఆ గాంధీగారిని ఎందుకు మొక్కుతున్నారండీ? మద్యపానరహిత సమాజం కావాలన్నాడు. పల్లెటూర్లు పట్టుగొమ్మలు కావాలన్నాడు. నాశనం చేసింది మీరే కదండీ ! అది కూడా చెప్పండి. పోనీ రాజీవ్‌గాంధీ గారి స్ఫూర్తినే మీరు తీసుకుంటే, రాజీవ్‌గాంధీ శిష్యులే అయితే, 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా మీరు స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వండి. 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తి ప్రధాత రాజీవ్‌గాంధీగారే.
ఉ . 10 .00

మీరు చేస్తున్న తీరు ఏమిటి ? పాపం చచ్చిన తరువాత చెట్టుపేరు చెప్పుకుని కాయలమ్ముకునే దానిలాగా ఉండకండి . నేను అడిగిన రెండు ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పండి . రోశయ్యగారూ, మీరు మాటలతో ట్విస్ట్ చేయవచ్చుగానీ వినే వాళ్లు అర్థం చేసుకునే వాళ్లు చాలామంది ఉన్నారు . వెనుకటికి ఒక పెద్దమనిషి చనిపోయే కాలంనాటికి ఒక గేదెను సంపాదించుకున్నాడు ఇద్దరు కొడుకులు ఉంటే , తల, కండ్లు మూతివైపు తమ్మునికి ఇచ్చి, మీలాంటి అన్నమాత్రం వెనుకభాగం తీసుకున్నాడట . నువు మేత వెయ్యాలిరా, నేను పాలు పిండుతా, పని ఇద్దరం సమానంగా పంచుకుందావని అన్నాడుట . స్థానికసంస్థలను నిర్వీర్యం చేసి, వాళ్లు మేత వేసేవాళ్లు, మీకు ఓట్లు ఇప్పించేవాళ్లు మిమ్ములను గెలిపించేవాళ్లు, మీరు పాలు పితుక్కుని, మీ ఇష్టమొచ్చిన పద్ధతిలో చేసేవారు ఉన్నారు . ఆ రకమైన పరిస్థితి చేయవద్దండీ. దీనిని నిర్వీర్యం చేస్తే మీరు మాటలతో అదరగొట్టడానికి మీకు పిహెచ్‌డి ఉంది నేను మీ తరువాతనే వస్తాను . దయచేసి ఈ క్వశ్చన్‌కు సంబంధించి సూటిగా చెప్పండి .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, నేను సభ ప్రారంభమయినప్పటికీ చాలా ప్రశాంతంగా సభ జరుపుకుందామని సమాధానపూర్వకంగా చెప్పాను . వెనుకకు వెళ్లి, నేను ప్రొవోక్ చేశానా, వారు చేశారా అది కూడా వద్దు . ఏది ఏమైన ఇన్‌చార్జి మినిస్టరుగారికి సర్వాధికారాలు ఇస్తున్నారు .

ఇదివరకు కానిస్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ అని ఇచ్చాము . మీకు తెలుసు . పార్లమెంటు సభ్యుడికి సంవత్సరానికి రు . 2 కోట్లు వస్తుంది . తన పరిధిలో ఉన్న నియోజకవర్గంలో తనకు నచ్చిన కార్యక్రమాలకు వారు మంజూరు చేస్తారు . అక్కడ కొన్ని అపోజిషన్ పార్టీలు ఉంటాయి . ఇస్తారా అంటే, అది మీకు తెలుసు, నాకు తెలుసు, మీ పార్లమెంటు సభ్యుడు ఎట్లా చేస్తారో, మా పార్లమెంటు సభ్యుడు ఎట్లా చేస్తారో అందరికీ తెలుసు . అసెంబ్లీ కానిస్టిట్యుయెన్సీ ఫండ్ ఇస్తే దానిని మనం ఎట్లా ఖర్చు పెట్టామో ఎవరిగుండెమీద వారు చేయివేసుకుని ఆలోచించండి . పార్టీలకు అతీతంగా చేశామా, లేక వారి పార్టీవారు వారికి సూచించిన విధంగా చేశామా అనేది ఎవరికి వారు ఆలోచించుకోవాలి . నేను సమాధానం కోరడంలేదు . మన గ్రామీణ ప్రాంతాలలో అభివద్ధి కొరవడింది . లేకపోతే మా దగ్గర సమృద్ధిగా డబ్బు ఉండి కాదు . పోయినసారి బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు రు . 990 కోట్లు గ్రామీణప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం కేటాయింపు చేస్తున్నపుడు, మీరందరూ, చర్చించారు, మీ అందరి ఆమోదంతోనే బడ్జెట్ పాస్ చేసుకున్నాము . ఆ ప్రకారంగానే ఇప్పుడు ఇస్తున్నాము . మా ఉద్దేశ్యం క్రమక్రమంగా గ్రామాలు అభివృద్ధి కావాలి . రాజీవ్‌గాంధీ గారు చెప్పిన సవరణలలో ఉన్న స్ఫూర్తిని మేము గౌరవించేవాళ్ల ము . ఆ స్ఫూర్తిని , గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని మేము చాలా నిధులు ఇస్తున్నాము . పవర్‌కు కట్టలేకుండా ఉన్నారు అన్నారు . మైనర్, మేజర్ పంచాయతీలు గాని పవర్ బిల్లులు చెల్లించడంలేదు, రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తుంది . అట్లా కాదంటే నేను కనుక్కుని, I will offer necessary explanation. వెనుకటిరోజులలో మైనర్ పంచాయతీలకు నిధులు లేవని చేస్తూ వచ్చాము . ఇటీవల మేజర్ పంచాయతీలు కూడా మాకు నిధులు లేవని అంటే వాటికి కూడా చెల్లించడానికి అంగీకరించడం జరిగింది . చంద్రబాబు నాయుడుగారు అంజయ్యగారి మంత్రివర్గంలో ఉండగా, వారు కూడా ప్రొవిన్షియలైజేషన్ ప్రారంభించారు . మునిసిపల్‌స్టాఫ్ వస్తే కూడా మీరు ప్రొవిన్షియలైజేషన్‌కు ఒప్పుకుంటారా అంటే కావాలని అడిగారు కానీ మా ట్రాన్స్‌ఫర్స్ మాత్రం మునిసిపాలిటీలలోనే వేయాలని అన్నారు . పంచాయతీలు అలాకాదు, ప్రొవిన్షియలైజేషన్ అంజయ్యగారి టైంలో వచ్చింది . కాలానుగుణంగా మార్పులు వస్తున్నాయి . వాళ్లమీద భారం తగ్గించి వారికి ఎంత శక్తి ఉంటే దాని ప్రకారంగా ఇద్దామని గవర్నమెంట్ చేసె పనులు గవర్నమెంట్ చేస్తూ, పంచాయతీరాజ్ వారికి కావలసిన నిధులు వాళ్లకు అనేక కార్యక్రమాలలో ఇస్తూ, రూరల్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ గురించి ఎన్ని జరుగుతున్నాయో వాళ్లకు కూడా తెలుసు . వెనుకటిరోజులలో ఒక నియోజకవర్గంలో ఒక గ్రామానికి మంచినీరు సరఫరా కావాలంటే పథకం రావాలంటే భగీరథ ప్రయత్నం చేసేవారు . ప్రతి చిన్నగ్రామానికి కూడా ఆదాయంతో నిమిత్తం లేకుండా వాటర్‌సోర్స్ ఉంటే, ఓపెన్‌వెల్స్ ద్వారా తీసుకునే నీళ్లు హైజీనిక్‌గా లేకుండా, వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంటే వాళ్లకు కూడా ఇస్తున్నాము . అర్బన్ డెవలప్‌మెంట్‌కు ఇస్తున్నాము . వాళ్ల అధికారాలు తగ్గించడం కానీ, వాళ్ల నిధులలో కోత పెట్టడం గానీ కాదు, డిడిఆర్‌సి కివెళ్లినపుడు అందరూ కలుస్తుంటారు . రోడ్లు కూడా ఏ రోడ్ ఏ గ్రామంలో ఇంటర్నల్‌గా కావాలనేది ఆ గ్రామ సర్పంచ్ గాని, లేక ఆ గ్రామంలో ఉండే పెద్దలుగానీ చెబితే తప్ప ఇన్‌చార్జి మినిస్టరుకు తెలియదు . ఆ ప్రాసెస్‌కు సంబంధించినంతవరకు శాంక్షన్ ఇస్తారు . శాంక్షన్ ఇచ్చిన తరువాత ఇంప్లిమెంటేషన్ గవర్నమెంట్ మిషనరీ ద్వారా జరుగుతుంది . అందులో ఎలాంటి ఆలస్యం ఉండదు . అభివృద్ధికి రు . 90 లక్షలు కాంగ్రెస్ ప్రతినిధికి ఇచ్చి, నర్సింహయ్యగారి లాంటి కానిస్టిట్యుయెన్సీకి తగ్గించే పరిస్థితి లేదు . ఇక్కడ గట్టిగా అరుస్తుంటారు కాబట్టి ఇంకా కొంత అదనంగా కూడా ఇస్తూ ఉంటాము . డబ్బు ఇవ్వడంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో ఏమాత్రం తక్కువ చేయడంలేదు . రాజేందర్‌గారు అడిగారు .

జనరల్‌గా వారు మీరు అంటే జరుగుతున్న మాట వాస్తవం . మీరు కొంతకాలం మాతో ఉన్నారు . మేము ఏమన్నా పాపం చేసి ఉంటే అందులో భాగం మీకు కూడా ఉంటుంది . కొత్త స్నేహాలు చేస్తున్నారు కాబట్టి అవతల వాళ్లు మంచిచేసినా, చెడుచేసినా పక్కన ఉన్నవాళ్లకు కూడా అంటుతుంది . ఇది డెమొక్రటిక్ గవర్నమెంట్, ప్రజల వాంఛలను, ఆకాంక్షలను ఆచరణ చేయడానికి వాటిని దృష్టిలో పెట్టుకుని , ఏదిచేసినా ప్రతిపైసా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఖర్చుచేస్తున్నాము తప్ప మరొకదానికి కాదు, మళ్లించము అనేమాట మనవిచేస్తున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మేము ఏమన్నా తిరిగి అంటే బాధపడతారు , అది వద్దు . కాబట్టి కామెంట్ చేయకుండా వూరుకోండి . మొత్తం మీద ఈ పేళ డిస్కషన్ అంతా సర్పంచ్‌లకు లేకపోతే స్థానికసంస్థలకు సంబంధించిన నిధులు , విధులు గురించి జరుగుతున్నది . జరిగేపనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా, లేకపోతే పనులు చేసే కాంట్రాక్టర్లుగాని, పార్టీలకు సంబంధించి కార్యకర్తలు గానీ వాళ్లు ఏమన్నా భోజనం చేస్తున్నారా ? అనే యాంగిల్‌లో చర్చ జరిగింది . ఇప్పుడు స్థానిక సంస్థలకు సంబంధించి 73, 74 రాజ్యాంగ సవరణను బట్టి ఏదయితే నిధులు, విధులు ఇవ్వాలో అవి ఇవ్వాలి . అందులో తేడా ఉండవద్దు . ఇప్పటికే వారికి సంబంధించి విధులు డెల్యూషన్‌లో చాలావరకు జరిగాయి . డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీ వీటికి సంబంధించి రెగ్యులర్‌గా మీటింగ్స్ గానీ వీటికి సంబంధించిన విధులు నిర్ణయించడం, సేకరణ గానీ జరుగుతుంది . ఇంకా స్థానికసంస్థలకు ఇవ్వాల్సిన నిధులలో ఇప్పటికే 9 శాఖలకు సంబంధించి విధులు అప్పగించాము . స్థానికసంస్థలకు సంబంధించిన నిధులు ఎంత ఇవ్వాలనేది స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ప్రతి సంవత్సరం నిర్ణయిస్తుంది . వాళ్లు ఇచ్చిన నిర్ణయం మేరకు డివల్యూషన్ ఆఫ్ ఫండ్స్ ఇవ్వడం జరుగుతుంది . ఒక్కొక్క మండలానికి రు . 90 లక్షలకు ఇస్తున్న సిమెంటు రోడ్లు, డ్రైనేజ్‌కి ఇస్తున్న నిధులు. These are not part of the State Finance Commission నిధులు . పంచాయతీ వ్యవస్థద్వారా, రాజ్యాంగబద్ధంగా స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఏదయితే నిర్దేశించిందో ఆ మేరకు పంచాయతీలు ఇవ్వకపోతే అది తప్పు . రోశయ్యగారు కూడా అదే చెప్పారు . డిస్‌క్రిషన్ అనేది ఎట్లా ఇవ్వాలనేది, నేను ఎంపిగా ఉన్నపుడు సుమారు 15 సంవత్సరాల ముందు ప్రారంభం అయింది . ముందు రు . 1 కోటి ఇచ్చారు . పార్లమెంటు కానిస్టిట్యుయెన్సీలలో ఎక్కడెక్కడయితే ఒక పని తప్పనిసరిగా చేయాలని అన్నపుడు, వేరు క్యాటగరీలలో వర్క్ ఇచ్చి మన డిస్‌క్రిషన్ మేరకు అవకాశం ఇచ్చిన పద్ధతి పార్లమెంటులో ముందే ప్రారంభించడం జరిగింది .

ఉ.10.10

మన రాష్ట్రంలో కూడా క్రూషియల్ బ్యాలెన్సింగ్ వర్క్స్ అని ఒక్కొక్కసారి ఇవ్వడం, ఒక్కొక్కసారి ఎంఎల్ఏలకు ఇవ్వడం, కాన్‌స్టిట్యుయెన్సీ డవలప్‌మెంట్ ఫండ్స్ ఇవ్వడం, క్రూషియల్ బ్యాలెన్సింగ్ ఫండ్స్ అని ఇన్‌ఛార్జ్ మంత్రుల దగ్గర పెట్టడం జరిగేది. అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జరిగింది, అంతకు ముందు వున్న తెలుగుదేశం ప్రభుత్వంలోనూ, దానికి ముందున్న కాంగ్రెస్ ప్రభుత్వం లోనూ జరిగింది. ఎంఎల్ఏలు కాని, ఎంపిలు కాని, వారి డిస్క్రెషన్ మీద ఇచ్చేవారు.

మేము మొన్న ప్రజాపథానికి పోయాము. అక్కడ మంచి నీటికి కాని, ఇంకా ఏమైనా అవసరాలు వుంటే శాంక్షన్ చేయడానికి శాసన సభ్యులకు కొంత డబ్బు ఇవ్వడం జరిగింది. పోయినసారి ఎంఎల్ఏ లకు రు.50

లక్షలు, ఇన్‌ఛార్జ్ మంత్రులకు వారి సెగ్మెంట్స్‌లో ఖర్చు చేసేందుకు రు.50 లక్షలు ఇవ్వడం జరిగింది. ఎంఎల్ఏలకు ఎందుకు ఇచ్చారు, స్థానిక సంస్థలకు ఎందుకు ఇవ్వలేదని ఆ రోజు ఎవరూ అడగలేదు. గౌరవ ప్రతిపక్ష సభ్యులకు ఇచ్చిన రు.50 లక్షల డబ్బులను వారు ఖర్చు పెట్టుకున్నారా లేదా ? ఏ ఒక్కరైనా కాని, ఆ రోజు స్థానిక సంస్థల ద్వారా కదా చేయాల్సింది. మంచినీరు కాని రోడ్లు కాని, వేయాలంటే స్థానిక సంస్థల ద్వారానే చేయాలి కదా, స్థానిక సంస్థల ద్వారా కాకుండా మాకు ఎందుకు ఇచ్చారని ఒక్కరు కూడా అడగలేదు. గౌరవ ప్రతిపక్ష సభ్యులు ఎందుకు అడగలేదు ?

(తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

అట్లాగే అంతకు ముందున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాని, అంతకు ముందున్న తెలుగుదేశం ప్రభుత్వం కాని, దాని తరువాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం కాని, మొన్న 2 సంవత్సరాల క్రిందట కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే వరకూ కూడా, ~~ఈ~~ టెర్మ్‌లో మొదటి రెండు సంవత్సరాలలో కూడా హౌజింగ్‌కు సంబంధించిన కోటా అంతా ఎంఎల్ఏలకు ఇన్‌ఛార్జ్ మంత్రులకు ఇస్తున్నాము, కొంత సిఎం దగ్గర కూడా కోటా వుండేది. ఆ కోటా కూడా ఎట్లా ఇచ్చేవారము ? ఆ ఇచ్చిన వారు కూడా మా పార్టీకి ఓటు వేసిన వాడు అవునా కాదా అనేది చూసుకుని ఇచ్చామా లేదా ? మీరు గుండెల మీద చేయి వేసుకుని చెప్పండి.

2 సంవత్సరాల క్రితం వరకూ కూడా, ఇందిరమ్మ ఫేజ్ 1 మొదలు అయినంత వరకూ కూడా గడచిన 10, 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ కూడా ఎంఎల్ఏల కోటా ఇస్తే, లేక ఇన్‌ఛార్జ్ మంత్రుల కోటా ఇస్తే, – సపోజ్, పులివెందులలో నాకు కోటా ఇచ్చారు. నేను తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసిన వారికి ఇవ్వలేదు. ఇచ్చానని చెప్పానా ? ఆ రోజున తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నపుడు ఇన్‌ఛార్జ్ మంత్రులు వుండేవారు. They were taking care of the Telugu Desam Party interests even in Pulivendula. ఎప్పుడో సంవత్సరానికి, 2 సంవత్సరాలకూ 1000 ఇళ్లు ఇచ్చేవారు. అందులో 500 ఇళ్లు ఎంఎల్ఏలకు అనేవారు, మిగతా 500 ఇళ్లు ఇన్‌ఛార్జ్ మంత్రులకు అనేవారు. ఆ ఇన్‌ఛార్జ్ మంత్రులు తెలుగుదేశం పార్టీ వారికే ఇచ్చేవారు. మేము కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ఇచ్చేవాళ్లము.

ఆ రోజు స్థానిక సంస్థలకు సంబంధించి బాధ పడ్డారా ? ఎవరూ పడలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 3 సంవత్సరాలలోనే ఇందిరమ్మ అనే సాట్యురేషన్ కాన్‌సెప్ట్ మొదలు పెట్టాము. సాట్యురేషన్ కాన్‌సెప్ట్ మొదలు పెట్టి విలేజ్‌ను 3 గా డివైడ్ చేసాము. ఒక మండలానికి సంబంధించి 20 గ్రామాలు వుంటే, 3 సంవత్సరాలలో అన్ని గ్రామాలనూ కంప్లీట్ చేయాలని చెప్పాము. ఆ విధంగా మేము చేసాము. ఒక్క గ్రామం ఇందిరమ్మ గ్రామం అయినపుడు, లేకపోతే ఒక వీధి ఇందిరమ్మ వీధి అయినపుడు ఇల్లులేని వారికందరికీ ఇళ్లు ఇప్పించే ఏర్పాటు చేసాము. మీరు ఎక్కడైనా చెప్పండి.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

ఒక్క చోటయినా ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వకపోయినా, ఫలానా తెలుగుదేశం పార్టీ వారికి ఇల్లు శాంక్షన్ చేయకపోతే, తీవ్రమైన చర్యలను తీసుకుంటామని చెప్పడం జరిగింది, ఆ విధంగా శాంక్షన్ చేసారు కూడా. గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. సాట్యురేషన్ కాన్‌సెప్ట్ ఇంతకు ముందు ఎప్పుడైనా వుండేదా ?

( తెలుగుదేశం సభ్యులచే తిరిగి తీవ్ర అంతరాయం )

58 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో 2006వ సంవత్సరం వరకూ సాట్యురేషన్ అనే కాన్సెప్ట్ ఎప్పుడైనా వుందా ? మేము అధికారంలోకి వచ్చిన తరువాతనే సాట్యురేషన్ అనే కాన్సెప్ట్ వచ్చింది. ఈ సాట్యురేషన్ కాన్సెప్ట్‌లో ఒక గ్రామం ఇందిరమ్మ గ్రామం అయినపుడు అందరికీ ఇచ్చామా లేదా ?

డా. నాగం జనార్ధన రెడ్డి ః సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్

డా. వైఎస్. రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే ప్రశ్నే లేదు. అవి బలోపేతం కావాలనే ఉద్దేశ్యంతో గ్రామ లెవెల్‌లో ఎలక్షన్లు కూడా యునానిమస్‌గా జరిగితే మంచిదనే ఉద్దేశ్యంతో ఆ గ్రామాలలో ఎన్నికలు యునానిమస్‌గా చేస్తే ఇన్సెన్టివ్స్ కూడా ఇచ్చాము. రు. 5 లక్షలో, రు.10 లక్షలో ఇన్సెన్టివ్స్‌గా ఇచ్చాము.

( తిరిగి అంతరాయం )

అది న్యాయంగా అయితే పోయిన సంవత్సరమే ఇవ్వాల్సింది. పోయిన సంవత్సరం ఇవ్వడానికి బడ్జెట్ కన్‌స్ట్రెయింట్స్ వుండి ఇవ్వలేకపోయాము. ఈ సంవత్సరం 151 కోట్లు కేవలం యునానిమస్‌గా ఎలక్ట్ అయిన గ్రామాలకు సంబంధించిన బడ్జెట్‌గా బడ్జెట్‌లో కేటాయించాము, రిలీజెస్ కూడా చేసాము. అధ్యక్షా, ఈ రు.151 కోట్లు కూడా స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీలకు పోవలసిన డివొల్యూషన్స్ కావు. ఎక్కడైనా స్థానిక సంస్థలకు సంబంధించిన డబ్బు వారికి వెళ్లేలా చూస్తున్నాము.

పోయిన సంవత్సరం అనుకుంటాను మునిసిపాలిటీలలో సిబ్బంది 3, 4, 6 నెలల నుంచి జీతాలు లేకుండా వుంటే – మునిసిపాలిటీలలో సిబ్బందికి జీతాలు చెల్లించవలసిన బాధ్యత స్థానికంగా వున్న ఆ మునిసిపాలిటీది. అయినా కూడా రు.33 కోట్లను మునిసిపాలిటీలకు ఒకే విడతలో రిలీజ్ చేసి మొత్తానికి మొత్తం మునిసిపల్ సిబ్బందికి జీతాలు చెల్లించిన ఘనత మాది. ఇది స్థానిక సంస్థలను బలోపేతం చేయడం కాదా ? వాటికి డివొల్యూషన్స్ ఇవ్వడానికి ప్రతి నిధిని ఇస్తూ ఎక్కడెక్కడ అయితే అవసరం వుంటుందో, అక్కడ మళ్లీ అదనంగా ఇచ్చే ఏర్పాటు చేసాము. కొన్ని చోట్ల కరెంట్ బిల్స్ కట్టలేక, చిన్న చిన్న పంచాయతీలు కరెంటు బిల్స్ కట్టలేకపోతే ......

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

This is not correct.

డా. నాగం జనార్ధన రెడ్డి ః సర్ ఇది క్వశ్చన్‌కు ఆన్సరా ?

మిస్టర్ స్పీకర్ ః మొత్తం పూర్తి చేయనిస్తే తెలుస్తుంది.

( తెలుగుదేశం సభ్యులు ' గ్రామ స్వరాజ్యాన్ని కాపాడండి ' అని నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు )

వారితో మాట్లాడిన తరువాత తీసుకున్న నిర్ణయం ఇది. మీరు కావాలంటే వెళ్లి అడగండి. You please go back to your seats. ఇది రాజ్యాంగం 73, 74 సవరణలపై వచ్చిన ప్రశ్న, జిఒ నెం 13 మీద వచ్చిన ప్రశ్న.

( తిరిగి అంతరాయం )

మీరు అనేకం మాట్లాడారు. Let the Chief Minister complete. వారు ఇప్పుడు పూర్తి చేస్తారు.

( తిరిగి అంతరాయం )

Please go back to your seats. మీరు కూర్చుంటే సభ ఆర్డర్‌లోకి వస్తుంది, సిఎం గారు పూర్తి చేస్తారు.

ఉ.10.20

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. చెబుతాను. మీరు కూర్చోండి.

( అంతరాయం )

మీరు వెళ్లి కూర్చోండి.

( స్థానిక సంస్థలకు అధికారాలు కావాలి కావాలిఅనీ, గ్రామ స్వరాజ్యాన్ని కాపాడండిఅనీ పోడియం వద్ద ఉన్న గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు )

మీరు ముందు మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

( అంతరాయం )

ముందు ఇక్కడ నుండి మీరు వెళ్లి మీ మీ సీట్లలోకూర్చోండి. ఇష్యూ క్లోజ్ అవుతుంది.

( పోడియం వద్ద ఉన్న గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు )

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, మిత్రులందరూ తరచూ పోడియం వద్దకు వచ్చి సభా గౌరవాన్ని కాపాడండి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడని మాట్లాడేవారే ఇలా చేస్తే ఎలా? వారే పోడియం వద్దకు వచ్చి చెడగొడుతున్నారు. సభ ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారు. వెనుకటికి ఒక కథ ఉంది. చెబుతాను. ఒకతను తల్లిని హత్య చేసి పట్టుపడితే, కోర్టులో విచారణ ఉంది. అప్పుడు జడ్జిగారు చివరగా నీ కోర్కె ఏమిటని అతనిని అడిగితే తల్లి లేని వాడిని కనికరించి వదలమన్నట్లుగా వీరి కథ ఉంది. వారే గోల చేశారు. వారే కాపాడమని అంటున్నారు. ఇది ఎలా?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీరు మీ మీ సీట్లలోకి వెళ్లండి.

( పోడియం వద్ద ఉన్న గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలను చేరుకున్నారు )

డా. నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, సబ్మిషన్....

మిస్టర్ స్పీకర్ః 10.30కి క్వశ్చన్ అవర్ ముగియాలి. జనార్ధనరెడ్డిగారు మీ సబ్మిషన్ ఏమిటి?

డా. నాగం జనార్ధనరెడ్డిః గౌరవ ముఖ్యమంత్రిగారు అప్పుడు మాట్లాడుతూ, మొట్టమొదటి సంతకం స్థానిక సంస్థలకి అధికారాలను బదలాయిస్తూ చేస్తామన్నారు. నాలుగు సంవత్సరాల నాలుగు నెలలయింది. ఇంతవరకూ వాటి ఊసు ఎత్తలేదు. మేము అడిగిన ప్రశ్న ఏమిటి? సమాధానం ఏమిటి? 73వ రాజ్యాంగ సవరణ గురించి స్థానిక సంస్థలకు బదలాయిస్తున్న అధికారాల గురించి ఈరోజు ఉత్తర్వు నెంః13లో మొత్తం అధికారాలన్నింటిని ఇన్‌ఛార్జ్ మంత్రికి కట్టబెట్టిన దాని గురించి అడుగుతూ ఉంటే ముఖ్యమంత్రిగారు ఏమోమో మాట్లాడుతున్నారు? ఇందిరమ్మ గ్రామాలని అంటున్నారు. గ్రామంలో ఎన్నికయిన సర్పంచ్, వార్డ్ మెంబర్స్ ఉన్నారు. ఈ నలుగురు సభ్యులను ఎలా ఇచ్చారు? వీరిని చట్టప్రకారంగా ఎవరు నియమించారు. ఏ స్థానిక సంస్థల చట్టం ఈ నలుగురిని నియమించాలని చెబుతుంది? ఎవరు అధికారం ఇచ్చారు? ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే ఈ విషయం మీదనే మాట్లాడమనండి. దీనికే కన్‌ఫైన్ అవ్వమనండి. ప్రతీదానికీ ఎదురుదాడి ఆయుధం అంటే ఎలా? ఉత్తర్వు నెంః13 విత్‌డ్రా చేస్తారా లేదా? దాని గురించి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ః 10.30 ని.లకు క్లోజ్ చేద్దాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఈ గ్రామ కమిటి ఛైర్మన్ గురించి జనార్ధనరెడ్డిగారు అడిగారు. ఇందిరమ్మ గ్రామ కమిటి ఛైర్మన్ సర్పంచ్. ఈ గ్రామ కమిటీలో నలుగురు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేసే పద్ధతి ఏర్పాటు చేసాము. దానికి కారణం గ్రామాలలో గ్రామ మహిళా సమాఖ్య ఉంది. గ్రామ మహిళా సమాఖ్యకి సంబంధించిన సభ్యులు ఎన్నికలలో గెలిచి ఉండరు. గ్రామ సర్పంచ్‌కి సంబంధించి ఛైర్మన్‌గా ఉంటారు. ఆయన ఆధ్వర్యంలో జరుగుతుం ది కాబట్టి స్థానిక సంస్థలను బలోపేతం చేసే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా వారికి ఒక రిప్రజంటేషన్ ఉండాలనే ఉద్ధేశ్యంతో పెడితే అది తప్పు అంటే ఎలా? ఏ ఒక్క చోటా తప్పు చేయడం లేదు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడంలో ఎన్నో పనులు చేస్తున్నాము. మొన్నీమధ్యనే చేసాము. ప్రైమ్ మినిస్టర్ గ్రామీణ సడక్ యోజన క్రింద గ్రామాలలో ఇంటర్ కనెక్టింగ్ రోడ్లకి సంబంధించి రు.1200 కోట్లు కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ చేసింది. ఇంతకుముందు ఎప్పుడయినా జరిగిందా? ఏ ఒక్క రోజూ జరిగింది కాదు....

( అంతరాయం )

నాబార్డ్ నుండి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న 9 సంవత్సరాల్లో మొత్తం నిధులను దాని క్రింద రు.708 కోట్లు శాంక్షన్ అయితే, ఈ నాలుగు సంవత్సరాల మా పరిపాలనలో రు.2,134 కోట్లు శాంక్షన్ అయ్యాయి. ప్రైమ్ మినిస్టర్ గ్రామీణ సడక్ యోజన క్రింద వారు అధికారంలో ఉన్న 9 సంవత్సరాల్లో రు.920 కోట్ల పనులు చేపడితే మేము అధికారంలరోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల్లో రు.2,423 కోట్లు శాంక్షన్ అయ్యాయి. ఎన్ని చోట్ల లెక్క పెట్టినా కొత్తగా బ్యాక్‌వర్డ్ రీజిన్ గ్రాంట్ ఫండ్ ఏర్పాటు చేశాము. 2007-08 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం రు.300 కోట్లు అదనంగా జిల్లా ప్రజా పరిషత్తులకు, మండల ప్రజా పరిషత్తులకు, గామ పంచాయితీలకు ప్రత్యేకంగా నేరుగా ఇస్తున్నాము.

**ఉ.10.30**

జిల్లా పరిషత్తులకు సంవత్సరానికి రు. 300 కోట్లు, బ్యాక్‌వర్డ్ రీజియన్స్ గ్రాంట్స్ కు సంబంధించిన నిధుల్లో రు. 150 కోట్లు నేరుగా పంచాయతీల సర్పంచులకిస్తున్నాం. రు. 80 కోట్లు ఎమ్‌పిపిలకిస్తున్నాం. రు. 60 కోట్లు జడ్‌పిపిలకిస్తున్నాం. అట్లాగే 12వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా ప్రతి సంవత్సరం సగటున రు. 300

కోట్లిస్తున్నాం. స్టేట్ ఫైనాన్స్ కమీషన్ క్రింద ఎంతెంత ఇవ్వాలో అంతా ఇస్తున్నాము. ఎక్కడా తక్కువ చేయడం లేదు. తప్పూ చేయడం లేదు. ఒకవైపు విధులు సక్రమంగా చేస్తున్నాము. మరొకవైపు నిధులూ సక్రమంగా ఇస్తున్నాం.

MR.SPEAKER: Yes, I have decided to close the question hour by 10.30 am.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిః చేసుకోండి అధ్యక్షా, నాకేమీ అభ్యంతరం లేదు. Just I will take half a minute. నేనల్లా చెప్పేది ఒకటే. జన్మభూమి ప్రోగ్రాం, ఫుడ్‌ఫార్ వర్క్ ప్రోగ్రాం, నీరు మీరు ప్రోగ్రాం లాంటివి వాళ్లు చేసినప్పుడు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పచ్చ చొక్కావాళ్లు ★★ * భోంచేశారని నేను చెప్పింది వాస్తవం. నేను కాదనటం లా. నిజంగా ★★ భోంచేశారా లేదా మీరు? ఇప్పుడు మేమిచ్చే డబ్బుసిమెంట్ రోడ్లకు అవునా కాదా? సిమెంట్ రోడ్లలో తినడానికి అవకాశముండదు కదా? ఇదీ సంగతి అధ్యక్షా వేరే ఉద్దేశం కాదు.

MR.SPEAKER: Yes, the issue is closed now. The rest of the questions are deemed to have been answered except the postponed questions.

(తెలుగుదేశం మరియు సిపిఎమ్ పార్టీ సభ్యులు ప్రొటెస్ట్ చేస్తామంటూ పట్టుపట్టసాగారు.)

All the protests are registered. ఒక్క నిమిషం కూర్చోండి. Then you will be loosing the short notice questions. Now, register your protest.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, 73వ రాజ్యాంగ సవరణకు సంబంధించి జిల్లా ప్లానింగ్ కమిటీలకు అధికారాలివ్వకుండా నిర్వీర్యం చేశారని మేమన్నాం. నిన్నముఖ్యమంత్రి గారు మాట్లాడారు. రోశయ్య గారూ మాట్లాడారు.

మిస్టర్‌స్పీకర్ః నర్సింహయ్య గారూ, ఒక్క నిమిషం...... నిన్న బిఏసి కాదు కాని ఫ్లోర్ లీడర్స్ సమావేశంలో The suggestion here was……. అంతకు మొదలు పది గంటలకు షార్ప్‌గా క్లోజ్ చేస్తున్న క్వశ్చనవర్‌ను పదిన్నరకు క్లోజ్‌చేయాలని, the rest of the postponed and short notice questions అన్నీ కూడా పదిన్నర తరువాత టేకప్ చేయాలని మీరు చేసిన రిక్వెస్ట్ మేరకు డెసిషన్ తీసుకున్నాం.

డా. ఎన్.జనారన్‌రెడ్డిః మేం ఒప్పుకోలేదు సార్........

## సభా కార్యక్రమము
## (క్వశ్చన్ అవర్ ముగింపు సమయం గురించి)

మిస్టర్‌స్పీకర్ః అవును...... దానిని మీరు యాక్సెప్ట్ చేయలేదు. I am talking about the decision taken yesterday. నిన్న అనుకున్నదేమిటంటే అంతకు మొదలున్నట్లు క్వశ్చనవర్ పది గంటలకు కాకుండా By 10.30 am sharp we will close the question hour. క్వశ్చనవర్ మధ్యలో వున్నా సరే we will stop the matter and close the matter. 10.30 to 11.00 will be the short notice

* Expunged as ordered by the Chair.

questions అని ఒక అంగీకారానికి వచ్చాము. పదిన్నర కాగానే ఒక ప్రశ్న అసంపూర్తిగా వున్నా, ఆపివేయాలి. ఒకవేళ నిరసన తెలపాలనుకున్నా All the protests will be registeredఅనుకున్నాం. Mr.Gafoor Saab this is the decision yesterday we have taken ప్రశ్నోత్తరాలు కాని, స్వల్ప వ్యవధి ప్రశ్నలు కాని ఏదో ఒక సమయానికి క్లోజ్ చేస్తేనే మనం ఆరోజు చేపట్టాలనుకున్న అంశాలు చర్చకు వస్తాయని, దానివల్ల rest of the agenda complete అవుతుందనుకున్నాం.అందువల్ల We have closed it at 10.30 am. పదిన్నర తరువాత నిరసన తెలపాలనుకుంటే Protest will also be registered. That is what we have taken a decision. That is very clear. అంతకు మొదలున్నట్లు పది గంటలకు కాకుండా ఒక అరగంట పెంచాలని నిన్న ఎక్కువ మంది సభ్యులు రిక్వెస్ట్ చేసినందున ఆ డెసిషన్ తీసుకున్నాం. Mr.Janardhan Reddy garu you have not agreed. But, all the other Floor Leaders have agreed. The only reason was మిగిలిన అజెండా పూర్తి చేయటానికి సహకరిస్తుందన్న ఆలోచనతో డెసిషన్‌తీసుకోవటం జరిగింది. But, you kindly understand. Unless you support, the House cannot move on. మీరు ప్రొటెస్ట్ చేస్తామంటూ మీరు వారిని విమర్శిస్తారు. దానిపై మళ్లీ వారికి సమాధానం చెప్పే వీలుంటుంది.అందుకు మనమేమన్నామంటే Protest will be registered after 10.30. It will be registered. అందువల్ల పదిన్నర తరువాత ప్రొటెస్ట్ చేస్తామంటే It will not be possible. మీరు నిరసన తెలిపితే చాలు. అది రిజిస్టర్ అవుతుంది. It is not a question of one minute or ten minutes. కనుక దయచేసి అందరూ సహకరించండి. Do you all have to cooperate. ఏదో ఒక చోట ఆపకపోతే It will go no where. I am not talking subject related to protest. This is a decision taken. I request to kindly cooperate in this. I am only implementing the suggestion made by you. ఇది నా నిర్ణయం కాదు. మీరే తీసుకున్న నిర్ణయం .) You want to register your protest. That will be registered. ఇది నిన్న మీరు తీసుకున్న నిర్ణయం. మీరు తీసుకున్న నిర్ణయాన్నే నేను అమలు చేస్తున్నాను. దానిని అమలు చేయకపోతే I will be failing in my duties. This is the decision we have taken. If you want to change it you advise me. మళ్లీ దానిని మార్చాలని మీరు భావిస్తే చెప్పండి. మళ్లీ ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని నిర్ణయం తీసుకోవచ్చు. I shouldered the entire responsibility. This is the conclusion of the decision. You see I am not entering into the subject. But, this is the decision taken. నిన్నఅందరం కలిసి కూర్చొని నిర్ణయం తీసుకున్నాం. మళ్లీ మార్చాలనుకుంటే You kindly advise me then I will call you all and we will take a decision on this. Yes, if you want to change it then you come back to me and advise me then I will take the view. We have to close at a certain point. Now, we will leave it here. I am taking only short notice questions. All the protests whatever you wanted is registered.

(సిపిఎం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

Is it the way?

I am not disputing that. let me call every one of you then we will take a decision. అందరం కలిసి చర్చించిన తరివాత ఒక నిర్ణయం తీసుకుందాం I a m not getting into the subject. మీ అందరితో చర్చించటం జరుగుతుంది. Then, I will change it. If you want a change then I will call all of you and change the decision. అప్పుడు మీ నిర్ణయం చెప్పండి.

(INTERRUPTIONS)

House is adjourned for 10 minutes.
(The House adjourned at 10.39 am).

(After break, the House re-assembled at 10.58 a.m. with the Hon'ble Speaker in the Chair.)

*****

శ్రీ పి. కేశవ్ ః సార్, ప్రొటెస్ట్ . మమ్ములను మీ ఛేంబర్‌లోకి పిలిచి మాట్లాడుతామన్నారు గానీ మమ్మల్నెవరినీ పిలవలేదు.

MR. SPEAKER : I have invited all Floor Leaders to my Chamber. But ఎవ్వరూ రాలేదు.

డా. నాగం జనార్ధన్ రెడ్డి ః మాకు ఇన్ఫర్మేషన్ లేదు.

MR. SPEAKER : The Secretary has been directed to inform all the Floor Leaders. He came and told me that you all have been informed.

శ్రీ పి. కేశవ్ ః మాకు భాస్కర్‌రెడ్డిగారు ఇక్కడ చెప్పారు సార్ .

డా. నాగం జనార్ధన్ రెడ్డి ః మాకు ఎటువంటి సమాచారం లేదు సార్?

మిస్టర్ స్పీకర్ ః భాస్కర్ రెడ్డిగారు చెప్పారని కేశవ్‌గారు చెబుతున్నారు కదా !

శ్రీ పి . కేశవ్ ః కమ్యూనికేషన్ గ్యాప్ పెట్టుకుని మమ్ములను ఇగ్నోర్ చేస్తే ఎలా సార్?

MR. SPEAKER : What do you want me to do now ? Shall I call you all again ? Nomula Narasimhaiah garu , Nagam Janardhan Reddy garu, I request everybody to listen. మొన్న మనం తీసుకున్న నిర్ణయం ఏమంటే – పది గంటలకు క్వశ్చన్ అవర్ క్లోజ్ చేయాలి, అలాగే 10.30 గంటలకల్లా షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ పూర్తి చేయాలనుకున్నాం . అయితే అది సరిపోదంటే, మళ్లీ మొన్న గౌరవ ఫ్లోర్ లీడర్స్, మీ పార్టీ రిప్రజెంటేటివ్స్‌తో మాట్లాడితే, except Telugu Desam Party, all other Parties agreed, ఒక అరగంట టైము పెంచి we will close the Question Hour by 10.30 a.m. అని ఒప్పుకున్నారు. అలాగే షార్ట్ నోటీస్ క్వశ్చన్స్‌ను 11.00 గంటలకు ముగిద్దామన్నారు. ఈరోజు అదే పద్ధతి అమలు చేసే ప్రయత్నం చేశాను. ముఖ్యమంత్రిగారు 10.30 గంటలకు క్లోజ్ చేశారు. అప్పుడు క్వశ్చన్ అవర్ క్లోజ్ అయిందని నేను చెప్పాను. అయితే మీరు పట్టుబట్టారు. లేదు, లేదు, ప్రొటెస్ట్ తెలియజేయడానికి మాకు కంపల్సరీగా అవకాశం కావాలని కోరారు. Then, మిమ్ములను సంప్రదించి మళ్లీ నిర్ణయం చేద్దామని I tried to invite you. Any way, going by the mood of you……… and this is not a very good trend . But since you have requested me, I will definitely go by it and kindly be very brief in your protest and close it.

ఉ.11.00

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఇప్పుడే నేను విన్నాను మీరు ఎవర్నో పంపించారు మేము రాలేదనే మాటను. మీకు ఏమి ఇన్‌ఫామ్ చేస్తున్నారో మాకు తెలీదు. ఎవరూ మా దగ్గరకు రాలేదు, మమ్మల్ని ఎవరూ పిలవలేదు. ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచారని మీరు చెబుతున్నారు కానీ ఎవరూ మమ్మల్ని పిలవలేదు.

మిస్టర్ స్పీకర్ : మిమ్మల్ని ఒకవేళ పిలవకపోతే I will definitely ......

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మీరు కూడా ఓపికగా వినాలి.

MR.SPEAKER : What I will do is...... మీకు information రాకుండా ఉంటే I will take back my word. I will also verify from my Office as to why they have not informed. అది నే ను వెరిఫై చేస్తాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : కాదండి. మీరు స్వీపింగ్ రిమార్కులు చేస్తున్నారు. ఆ రిమార్కులు ప్రజల్లోకి వెళ్లి పోతున్నాయి. మేమేదో తప్పు చేసినట్లు, మీరు మంచి చేసినట్లు, మీరు కరెక్ట్ అయినట్లు, మేము రాంగ్ అయినట్లు. అది మంచి సాంప్రదాయం కాదు.

మిస్టర్ స్పీకర్ : ఏ ఇష్యూలో చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఈ విషయంలోనే. ఇప్పుడు మీరు ఏమన్నారు, మేము పిలిస్తే రాలేదన్నారు. ఫ్లోర్ లీడర్స్‌ని మీరు పిలిస్తే రాలేదని అన్నారు. ఫ్లోర్ లీడర్స్‌ని మేము పిలిచినప్పుడు రాలేదని మీరు అన్నప్పుడు మమ్మల్ని పిలవకుండా, మీరు ఎందుకు రాలేదని మమ్మల్ని అడగాలి కదా. మీరు చెప్పడమేమిటి? మేము ఏమంటున్నాం అంటే......

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారూ ఒక్క నిముషం,

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మేమందుకే అవిశ్వాస తీర్మానం పెట్టాము.

మిస్టర్ స్పీకర్ : మీరు దయచేసి వినాలి. ఫ్లోర్ లీడర్స్ దగ్గరకి స్పీకర్లు స్వయంగా వెళ్లి పిలవరు. ఇక్కడ నడుస్తున్న సాంప్రదాయం మా అసెంబ్లీ స్టాఫ్‌కి డైరెక్షన్ ఇస్తారు. వాళ్లకు డైరెక్షన్ ఇవ్వడమే కాదు, సభ వాయిదా పడే సమయంలో కూడా I requested all the Floor Leaders to come to the Speaker's Office to resolve the matter. ఆ తరువాత ఫ్లోర్ లీడర్స్ అయినా సరే, ఫ్లోర్ లీడర్స్ కాకపోయినా వారి పార్టీ తరపున ఎవర్నన్నా పంపించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. That has been mentioned very clearly. ఒక వేళ తెలుగుదేశం పార్టీకి, మీకు గానీ అటువంటి సమాచారం రాకపోతే I will verify from my Secretariat as to why they have not informed and I definitely initiate action if they have not informed. But they have very categorically told me that all the Floor Leaders of the respective parties have been informed అని వారు చెప్పారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఈ రోజే కాదు ప్రతి రోజు కూడా సభలో మీరు రోజు, రోజుకి రూల్స్ మారుస్తుంటారు. నిన్న మా పార్టీ చాలా స్పష్టంగా చెప్పింది. ఒక ప్రొసీజర్ ప్రకారం చెప్పినప్పుడు ఆ ప్రొసీజర్ ప్రకారం పోవాలి గానీ day by day నిన్న ఒకటి, ఈరోజు ఒకటి, రేపొకటి ఎట్లా అధ్యక్షా మీరు రూల్స్ అన్నీ మార్చేస్తే.

మిస్టర్ స్పీకర్ : అంటే నన్ను ఏమి చేయమంటారు మీరు చెప్పండి?

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మేము చెప్పడం కాదు. నాలుగున్నర సంవత్సరాలుగా ఒక రూల్ ఫాలో అయ్యారు. ఈ 5, 6 నెలలు ఒక రూల్ ఎందుకు ఫాలో కాలేరు. ఒక ఎజెండాలోనో, ఎవరన్నా ఇచ్చిన ఎజెండాలోనో ఒక ఇస్యూ ఉంటుంది. ఆ ఇస్యూని బేస్ చేసుకొని ఒకసారి చేయడం, లేదా ఇంకొకటి చేయడం ఇది కరెక్ట్ కాదు.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారూ, దీంట్లో ఒక క్లారిఫికేషన్. ఈ మార్పులు, చేర్పులు నేను చేయలేదు. దయచేసి వినండి. I would like to set the record straight. నేను చెప్పేది, మొన్న ఫ్లోర్ లీడర్స్ అందరిని పిలిచాము. ఫ్లోర్ లీడర్స్ రాని పరిస్థితుల్లో మీ పార్టీ రిప్రజెంటేటివ్స్ వచ్చారు. అప్పుడు మొన్న ఒక నిర్ణయం తీసుకున్నాం. ఫ్లోర్ లీడర్స్ని పిలిచినప్పుడు మీరు రాలేదు, మీ పార్టీ రిప్రజెంటేటివ్ వచ్చారు. తరువాత 10.00 గంటలకు క్వశ్చన్ అవర్ క్లోజ్ కావాలని అన్నాం. ఆ ఆలోచన ఎందుకు తీసుకున్నామంటే మీ పార్టీ తరపున ఎజెండా పూర్తి కావడం లేదన్నారు. కాబట్టి క్వశ్చన్ అవర్కి ఒక పరిమితి పెడితే బాగుంటుంది అని దాని పైన మీ అభిప్రాయాలు చెప్పండని అడగడం జరిగింది. దాంట్లో 10.00 గంటలకు క్వశ్చన్ అవర్, 10.00 గంటల నుంచి 10.30 గంటలకు షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం. 10.00 గంటలకు కాదు 10.30 కి పూర్తి కావాలని నిన్న సూచించారు. కానీ తెలుగుదేశం పార్టీ ఒక్కటి అంగీకరించలేదు కానీ మిగతా పార్టీలన్నీ అంగీకరించాయి. By general consensus I have agreed. ఈరోజు మీరేమన్నారు, లేదు, లేదు మాకు ఖచ్చితంగా ప్రొటెస్ట్ కావాలన్నారు. I only told the Members తీసుకున్న నిర్ణయం ఈ విధంగా ఉందని చెప్పాను. మరలా మార్పు కావాలంటున్నారు కాబట్టి ఛాంబర్కి వెళ్లి నిర్ణయం తీసుకుంటానని పిలిచాను. మీరు రాలేదు. నాకు ప్రొటెస్ట్ కావాలన్నారు. I have agreed for your protest. నిరసన తెలపమని మీకు అవకాశం ఇచ్చాను. మీరు దీని పైన నన్ను క్లారిఫికేషన్లు ఈ విధంగా అడుగుతున్నారు. I am only enlightening you what has happened. Enough is enough. Now kindly register your protest.

శ్రీ ఎన్.కిరణ్కుమార్రెడ్డి : సార్, సజెషన్ ఎవరిచ్చారు? 10 గంటలకు క్లోజ్ చేయాలని సలహాను వారి డిప్యూటీ లీడర్ గారు ఫ్లోర్ లీడర్స్ మీటింగులో చెప్పడం జరిగింది. పార్లమెంటులో ఈ సిస్టమ్ ఉంది, ఈ సిస్టమ్ని అడాప్ట్ చేస్తే బాగుంటుందని 10 గంటలకు చేయాలి బాగుంటుందని సలహా చెప్పారు. అందరూ ఒప్పుకొన్నారు. నిన్న ఏమి చేశారు, 10 గంటల వరకు వద్దు, 10.30 గంటల వరకు టైము పెట్టండి, 10.30 నుంచి 11.00 గంటల వరకు షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ అని నిన్న ఎవరు చెప్పారు సార్? ఎక్సెప్ట్ తెలుగుదేశం. Yesterday another Deputy Leader came and did not agree with the previous Deputy Leader's decision. నిన్న ఒక్క తెలుగుదేశం తప్ప అన్నీ పార్టీలు ఒక నిర్ణయానికి వచ్చాయి. మీరు దాన్ని ఇంప్లిమెంట్ చేశారు. స్వీపింగ్ రిమార్కులు చేస్తే ఎట్లా సార్? ఏ విధంగా సభను రన్ చేయాలో మీరు ఫ్లోర్

లీడర్స్‌ని పిలచి కోఆర్డినేట్ చేసి చేస్తున్నారు. రోజుకొక పద్ధతిలో మాట్లాడుతున్నారంటే ఎలా? వాళ్ల లీడర్ ఏమి చెబుతున్నారో వాళ్ల డిప్యూటీ లీడర్‌కి తెలియదు, వాళ్ల డిప్యూటీ లీడర్ ఏమి చెబుతున్నారో ఇంకొక డిప్యూటీ లీడర్‌కి తెలియక పోతే ఎట్లా సార్? రోజుకొక మాట మాట్లాడుతుంటే ఎట్లా సార్? Let there be clarity on what they are speaking or what their party is thinking or let them talk to their Leader and say.

MR. SPEAKER : On the protest and after that we will close the matter. Now register your protest.

శ్రీ కిమిడి కళా వెంకట్రావు : సార్, ప్రభుత్వానికి ఏది నచ్చితే వారికి ఏ విధంగా బాగుంటుందనుకుంటే ఆ విధంగా తీసుకు వెళ్లి చెప్పడం తప్ప, తమరు ప్రొటెస్ట్ చేయమని ఇప్పుడు అడిగారు. ప్రొటెస్ట్ చేయమని చెబుతున్నారు, అక్కడ నుంచి చీఫ్ విప్ గారు ఏదో మాట్లాడారు. డైవర్ట్ చేశారు. ఇవన్నీ మరచి పోయి ఏదో కథలు చెబుతున్నారేంటండి వీళ్లు? నిన్న ఏమి పిలిచారు, నిన్న ఏమనుకున్నారు మొన్న మేము వెళ్లేటప్పటికి వారు ఏమనుకుంటున్నారు, 10 గంటలకు క్వశ్చన్ అవర్ అయిపోవాలి, అరగంట తరువాత షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ అయిపోవాలని మేము వెళ్లక ముందే వాళ్లు మాట్లాడుకున్నారు? మళ్లీ నిన్నకూర్చున్నారు. నిన్న కూర్చున్నప్పుడు ఏమి మాట్లాడుకున్నారు, తమరు ఛైర్ నుంచి డైరెక్షన్ ఇచ్చిన తరువాత ప్రజలందరూ చూస్తున్నారు అరగంట ముందు ఏమి మాట్లాడుకున్నారో. అక్కడ నుంచి డైరెక్షన్ వచ్చాకే కదా సభ వాయిదా పడింది. చీఫ్ విప్ గారు, ముఖ్యమంత్రి గారు ఎవరికి కావాల్సింది వాళ్లు మాట్లాడుతూ, శాసన సభా వ్యవహారాల మంత్రి ఉన్నారు, వారు చెప్పింది కూడా వాళ్లు వినని వాళ్లు. వీళ్లు మాకు చెప్పేది ఏమిటండి? అసలు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ ఎక్కడుందండి? ఆ ప్రభుత్వం లో క్రమశిక్షణ ఎక్కడుందండి? వీళ్లు మాకు చెప్పేదేమిటండి?

MR. SPEAKER : The final decision is ఇక ముందు ఛాంబరులో మాట్లాడేదేమి లేదు, ఏదున్నా ఇక్కడనే మాట్లాడదాం. ఒక నిర్ణయానికి వద్దాం. అది బెటర్. That would be the best way. చంద్రబాబునాయుడు గారూ on your protest.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఒక్కటే మీరు కూడా ఒక సబ్‌మిషన్ ఇచ్చి మీరన్నారు కాబట్టి మీరు ఇదే సభలో నోముల నర్సింహయ్య గారిని ప్రొటెస్ట్ చేయమన్నారు. వారు ప్రొటెస్ట్ చేస్తారు, మేమందరం కూడా ప్రొటెస్ట్ చేద్దామని అనుకొన్నాం. మీకు అక్కడ నుంచి డైరెక్షన్ వచ్చింది. మేము చూస్తూనే ఉన్నాం, ఇదేమీ రహస్యం కాదు. వెంటనే మీరు మార్చేసి సభను వాయిదా వేసి వెళ్లారు. ఈ విధంగా చేస్తే ఏమౌతుంది? మాకు ఒక ఇంప్రెషన్ రావాలి. మీరు ఈ సభను రన్ చేస్తున్నారనే ఇంప్రెషన్ వస్తే మేము మీ మాట వింటాం. అదే కాంగ్రెస్ పార్టీలో చీఫ్ విప్ లేదా ముఖ్యమంత్రి గారు రన్ చేస్తున్నారనే అభిప్రాయం వస్తే తప్పకుండా మా హక్కుల కోసం మేము పోరాడతాం. అందుకనే మా సెంటిమెంట్లు దెబ్బతిన్నాయి కాబట్టే మీ మీద అవిశ్వాస తీర్మానం కూడా పెట్టాం. ఇది వాస్తవం, అది కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి.

# సభా కార్యక్రమము
## (గౌరవ సభాపతిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానం గురించి)

MR.SPEAKER : One minute, since you have made those comments........

(INTERRUPTIONS)

Please sit down. ఇప్పుడు when I am running the House వారిని పిలిచినప్పుడు ఇటు నుంచి అబ్జెక్షన్స్ వచ్చాయి. 10.30 గంటలకు you have to close the House అని మీరు చెప్పారు. ముఖ్యమంత్రి గారిని ఏ విధంగా ఎలో చేస్తున్నారని మీరన్నారు. నిన్ననే చెప్పారు కాబట్టి మీకు నిరసన తెలపడానికి అవకాశం ఎలా ఇస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. అయినా ఇప్పుడు ప్రొటెస్ట్ కొరకు అవకాశం ఇస్తున్నాను. కానీ నిన్న తీసుకొన్న నిర్ణయం గురించి చెబుతున్నాను. నిన్న తీసుకొన్న నిర్ణయం 10.30 గంటలకు క్లోజ్ కావాలని. క్లోజ్ అయిన తరువాత వాళ్లు మాట్లాడతామన్నారు. సరే దానిపై మాట్లాడితే అబ్జెక్షన్ వచ్చింది. అబ్జెక్షన్ వచ్చినప్పుడు shall we continue with this or shall we change the procedure అని మిమ్మల్ని పిలిచాను.

ఉ.11.10

మిస్టర్ స్పీకర్ ః అబ్జెక్షన్ వచ్చినపుడు, that is fine. If you want to register your protest, I will allow you to register your protest. ఆ తరువాత certain remarks are coming in. This is not good. If you have remarks against me, you kindly reserve it and as and when the motion comes up for discussion you take it up. దీంట్లో everybody is taken into confidence.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, అందుకే మీకు రిమైండ్ చేసింది. మేము ఒక నోటీస్ ఇచ్చాం, ఆ నోటీస్ ఏమయ్యిందని మేము రిమైండ్ చేసాము.

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు, చంద్రబాబు నాయుడు గారూ.. మీరు నోటీస్ ఇచ్చారు, నోటీస్‌పైన ఏమయ్యిందని మీరు అడుగుతున్నారు. ఒక్కనిమిషం మీరు కూర్చోండి. మీ పార్టీలో మీరు తెలుసుకోవాలి. మీరు నోటీస్ ఇచ్చిన తెల్లవారే మీ పార్టీలో శ్రీహరి గారిని నేను పిలిచాను, వారికి స్పష్టంగా చెప్పాను, ఈ నోటీస్‌కు 14 రోజుల సమయం వుంటుంది, బిఏసీ నిర్ణయం తరువాత మీ నోటీస్ వచ్చింది. అంటే బిఏసీ 6 వ తేదీ జరపాలని నిర్ణయం తీసుకున్న తరువాత, మీరు నోటీస్ ఇచ్చారు. నోటిస్ ఇచ్చారు కాబట్టి 14 రోజుల పీరియడ్ వుంటుంది కాబట్టి, అది వీలు కాదు, మీకు బహుశా అవకాశం వుండకపోవచ్చు, ఆ విషయాన్ని మీరు పార్టీలో చర్చించుకుని, మీరు నాకు వచ్చి సమాధానం చెప్పండని వారికి చెప్పడం జరిగింది. I have asked him to come and meet me. వారు ఇంతవరకు రాలేదు. ఇప్పుడు మీరు నిలబడి, ఇంత సెన్సిటివ్ ఇష్యూపైన how can you be so casual about it? You have to verify with your party people because you are leader of your party. I have suggested that to your deputy leader. అదే చెప్పాను. మిగతా పార్టీ వాళ్లకు కూడా చెప్పాను. మీరు మీ పార్టీల్లో తెలుసుకుని, you just come back to me. మీరు నోటీస్ ఇచ్చిన తరువాత ఈవిధంగా రాజ్యాంగపరమైన ఒక అవసరముంది, ఆ అవసరం ఏదైతే వుందో, అది ఇందులో ఫిట్ కావడం లేదు, if you have any suggestion, you come back to me and if you have nothing to say then you leave it to me then I will take a decision and announce it. అది

అనౌన్స్ చేస్తాను గాని, వారు రాకముందే నన్ను అడగడమనేది భావ్యం కాదు. చూడండి.. మీరు మాట్లాడినట్లు నేను మాట్లాడలేను.

With all respects to the Leader of Opposition, you have to rise upto the occasion. మీరు కూడా దయచేసి మీ పార్టీలో అడగండి. నేను అడిగానా, లేదా, టిఆర్ఎస్ వాళ్ల నుంచి కూడా నోటీస్ వచ్చింది. వారిని పిలిపించి చెప్పాను, మీరు కూడా మీ పార్టీలో విచారణ చేసుకుని వచ్చి నాకు చెప్పండి. ఆ 14 రోజుల మ్యాండేటరీ పీరియడ్ వుందని మీ దగ్గరేమైనా సజెషన్స్ వున్నాయా, లేకపోతే ఎట్లా అని అన్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇది రహస్యమేమీ కాదు. మేము ఎప్పుడైనా నోటీస్ ఇవ్వవచ్చు. మీరు రూల్స్ మాట్లాడారు, నిన్న కూడా మాట్లాడారు. ఎక్కడా రూల్స్‌లో లేదు. 14 రోజుల వర్కింగ్ డేస్ వుండాలని రూల్స్‌లో లేదు. మీరు చదువుకోండి, మాకు చెప్పండి. 14 days అని వుంది తప్ప, 14 days తరువాత టేకప్ చేస్తారని లేదు. అట్లా అంటే, 14 రోజులు అసెంబ్లీ వున్నప్పుడే చెయ్యాలని రూల్‌లో ఎక్కడా లేదు. మేము కూడా రూల్స్ చదువుకునే చేసాం, మేం కూడా రాజకీయాల్లో ముప్పై ఏళ్లు వున్నాం, మీరు కూడా వున్నారు.

మిస్టర్ స్పీకర్ : అదే నేను కూడా చెప్పాను. 14 రోజుల పీరియడ్ ఏదైతే వుందో, ఆ పీరియడ్‌ని చెప్పాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అవునండి, 14 రోజులంటే మళ్లీ అసెంబ్లీని పిలవకూడదని లేదు. అసెంబ్లీని ఎప్పుడూ ప్రోరోగ్ చెయ్యలేదు. The Assembly is going on. మీరు ఎప్పుడైనా పిలవచ్చు. మీరు ఎప్పుడైనా అసెంబ్లీని సమన్ చేయవచ్చు. 14 రోజుల తరువాత మీరు సమన్ చెయ్యండి. మాకేం అబ్జెక్షన్ లేదు.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారూ.. మీరు బహుశా తెలిసే మాట్లాడుతున్నారు అనుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మాకు తెలిసి కాదండీ, మీరు తెలిసి మాట్లాడుతున్నారని మేము అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : అందుకే మీకు చెప్పాను, మీ పార్టీ వాళ్లకు చెప్పాను. మీ పార్టీ వాళ్లతో మాట్లాడి, మీ పొజిషన్ ఈ విధంగా వుంది, మీకు పూర్తి అవగాహన వుంది కాబట్టి, దానిపైన you come and advise me since the House has to adjourn sine die on 6th September, 2008. అంతలోపు చెయ్యడానికి ఏమైనా స్కోప్ వుందా? Or do you have any other suggestion, I have asked him to come back to me. వారి నుంచి సజెషన్స్ ఏమన్నా వస్తే, I will look into it.

Since the matter pertains to the Chair, it is the question of confidence on the Speaker. I will definitely make sure that this subject comes up for discussion. I will definitely fix up the date for taking it up. దీనికి రూల్స్ వుంటే అమెండ్ చేసే అధికారం సభాపతికి

వుంటుంది, రాజ్యాంగం సవరణ చేసే అధికారం సభాపతికి లేదు కదా? So, within that scope I am trying to take it up. అటువంటి సెన్సిటివ్ మేటర్స్‌ని, - you have every right to take it up. But at the same time, I have advised your party people, explained the position and asked them to discuss the matter within your party and come back to me. That is the position.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ గారి నుంచి అభ్యంతరాలు )

MR. SPEAKER: Ramakrishnudu garu! Please see the Article 179 (c) of the Constitution of India.

SRI. Y. RAMAKRISHNUDU: Sir, Point of Order.

MR. SPEAKER: Please be seated.

SRI N. KIRANKUMAR REDDY: Speaker sir, let me quote the Article 179(c). It is very clearly stated in the Article.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Let him readout the constitutional provisions.

(శ్రీ ఎం.ఏ. గఫూర్ గారు "అది చర్చ ఎట్లా అవుతుంది సార్" అంటూ అంతరాయం కలిగించసాగారు)

గఫూర్ గారూ... మీరు చూడండి.. constantly, మీరు ఛైర్‌ను ఈ విధంగా nag చేస్తుంటే, నేను అలా వూరుకొని ఎలా వుంటానండి? I have to set the records straight, other wise, how will the House go on?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, Article 179©, page 151 of the Constitution written by P.M. Bakshi. It is very clear. " Vacation and resignation of and removal from the Office of Speaker and Deputy Speaker. "

I go to © " May be removed from the Office by the Resolution of the Assembly passed by the majority of all the then Members of the Assembly, provided that no Resolution for the purpose of Clause ©, shall be moved unless atleast fourteen days notice has been given of the intention to move the Resolution. "

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO TDP)

It is clear that fourteen days notice has to be given. He was Chief Minister for nine years. It is shameful on his part, he is the Opposition Leader, if he does not know the Constitution and if he passes sweeping remarks against the Speaker, it is very bad. నేను ఆయన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. కాన్‌స్టిట్యూషన్‌లో వుండే 14 రోజుల్లో స్పీకర్ గారికి నిర్ణయం తీసుకునే అధికారముంది, హౌస్‌కు intimate చేసే అధికారముంది. వర్కింగ్ డేస్ అని ఎవరు చెప్పలేదు. 14 days ఎప్పుడవుతుంది సార్? వాళ్లు నోటీస్ ఇచ్చిన దానికి 9 వ తేదీ 14 days అవుతుంది. దీన్ని అలౌవ్ చేసి, చర్చకు పెడతారా లేదా అనేది స్పీకర్ గారు దీన్ని హౌస్‌కు ఇంటిమేట్ చేస్తారు whether it is allowed, disallowed చర్చకు ఎప్పుడు తీసుకుంటారనేది స్పీకరు గారు నిర్ణయం తీసుకోవాలి. ఇంతమాత్రం తెలియకున్నా he is functioning as a Leader of Opposition. I am sorry to say this.

శ్రీ యనమల రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెబితే మేము వినవలసినటువంటి అవసరం లేదు. అంత అవసరం లేదు, అంత ఎక్స్‌పర్ట్ కూడా కాదు. రూల్స్ గాని,

రాజ్యాంగంలో గాని ఆయన చదివినటువంటి, 179 © గాని ఇవన్నీ చాలా క్లియర్‌గా వున్నాయి. మూడు స్టేజెస్‌లో వుంటుంది. మేము నోటీస్ ఇచ్చాము. నోటీస్ ఇచ్చిన తరువాత ఏమయ్యిందని అడిగే హక్కు కూడా మాకు వుంటుంది, నిన్న కూడా మా సభ్యులు అడిగారు, అంతకుముందు వాళ్ల సభ్యులు అడిగారు, ఈ రోజున మా లీడర్ గారు అడిగారు. అయితే నోటీస్ ఇచ్చిన తరువాత అలౌవ్ చేసారా, లేదా నోటీస్ ఏమయ్యిందనేది మేము అడిగాము. అది ఒక స్టేజ్. నోటీస్ ఇచ్చిన తరువాత అలౌవ్ చేయడానికి, డిస్ అలౌవ్ చేయడానికి, మోషన్ తీసుకోవడానికి, కన్సెంట్ తీసుకోవడానికి దానికి టైం వేరు. మోషన్ కన్సెంట్ తీసుకోవడం ఎప్పుడంటే, 14 days తరువాత తీసుకోవాలనేది క్లియర్‌గా దాంట్లో వుంది. అందుచేత నోటీస్ ఎప్పుడివ్వాలనే దాంట్లో లేదు, ఎప్పుడైనా నోటీస్ ఇవ్వవచ్చు. నోటీస్ ఇచ్చిన తరువాత, అలౌవ్ చేస్తున్నారా లేదా అనేటువంటిది, అలౌవ్ చేసిన తరువాత కన్సెంట్‌కు 14 రోజుల తరువాత బిజినెస్‌లో లిస్టు చేసి, ఆ లిస్టు చేసిన తరువాత, 14 days తరువాత తీసుకోవాల్సిన అవసరం వుంది. ఇది స్పెసిఫిక్‌గా అక్కడ వుండే రూల్. తరువాత, మోషన్‌కు 50 మెంబర్స్ కూడా లెగిస్తే, దాన్ని డిబేట్‌కు అలౌవ్ చెయ్యవలసిన అవసరం వుందనేది థర్డ్ స్టెప్. అందుచేత ఈ స్టెప్స్ చాలా క్లియర్‌గా వున్నాయి. మన రాజ్యాంగంలో క్లియర్‌గా వుంది, కౌల్ అండ్ షక్దర్‌లో క్లియర్‌గా వుంది, రూల్ 71లో క్లియర్‌గా వుంది, ఇవన్నీ కూడా క్లియర్‌గా వున్నాయి. అందువల్ల మేము ఇనిషియల్ గా అడిగేది, మేము నోటీస్ ఇచ్చాం, టిఆర్ఎస్ వారు నోటీస్‌లు ఇచ్చారు, ఈ నోటీస్‌లు అలౌవ్ చేసారా, లేదా, చేస్తే ఎప్పుడుతీసుకుంటారనేది మీ ఇష్టం. అలౌవ్ చేసారా, లేదా అనేటువంటిది స్పీకర్ గారు చెప్పాలి. తీసుకుంటే 14 days తరువాత ఎప్పుడు లిస్ట్ చేస్తారనేది స్పీకర్ గారి ఇష్టం. మనం చూసామధ్యక్షా. పార్లమెంట్‌లో ఇటువంటి చరిత్రలున్నాయి. 1951 లో నోటీస్ ఇస్తే తరువాత తీసుకున్నవి వున్నాయి, అదేవిధంగా 1966 లో తీసుకున్నటువంటివి వున్నాయి, 1986 తీసుకున్నటువంటివి వున్నాయి. అందుచేత లోక్‌సభలో నో కాన్ఫిడెన్స్ మోషన్ తీసుకున్నారు, removal of Speaker తీసుకున్నారు, పంజాబ్ అసెంబ్లీలోతీసుకున్నారు, ఇవన్నీ కూడా వున్నాయి. స్పీకర్ మీద ఇచ్చింది గాని, గవర్నమెంట్ మీద ఇచ్చింది గాని ఏ సందర్భంలో కూడా రిజెక్ట్ చేయలేదు, డిస్ అలౌవ్ చేయలేదు. అందుచేత మాకు నోటీస్ అలౌవ్ చేసారా, లేక డిస్ అలౌవ్ చేసారా అనేది అడిగే హక్కు మాకు వుంది.

మిస్టర్ స్పీకర్ : అందుకే, I will set the records straight. ఎప్పుడైతే నోటీస్ మీరు ఇచ్చారో, నోటీస్ అందిన తరువాత, రూల్స్ గాని, కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్స్ గాని, చాలా స్పెసిఫిక్‌గా వుంది 14 రోజులని. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో మీ సలహా ఏమిటని, మీ డిప్యూటీ లీడర్ గారిని పిలిచి అడగడం జరిగింది. వారిని అడిగిన తరువాత, అటువంటి పరిస్థితుల్లో మీ పార్టీలో డిస్కస్ చేసి, I have asked him to come back. మీ దగ్గర నుంచి సమాధానం రాలేదు. రానప్పటికీ, definitely I will take action అనే మాట, ఇటువైపు నుంచి ఒక సభ్యుడు అడిగినప్పుడు, I will definitely enlighten the House. ఈ హౌస్‌ను ఆ ఇచ్చిన నోటీస్‌పైన ఏం చేస్తాము, ఎప్పుడు టేకప్ చేస్తామనేది తెలుపుతాను అన్నాను. కానీ ఆ ప్రొవిజన్.. ఎందుకంటే, ఆ 14 రోజులనేది, 9, 10 వ తేదీ తరువాత వస్తుంది. In this situation, what is your advice అనే మాట మీద పిలవడం జరిగింది. He is probably discussing it within your party. మధ్యలో ఇప్పుడు, ఈ రోజు Leader of the opposition has raised the subject. Subject raise చేసారు కాబట్టి, I have made it clear. ఈ రోజు అడిగినా, నిన్న అడిగినా.... you see, it is for the Speaker to react on a subject of such nature, which is very sensitive. I also sought your opinion on that. ఇది తీసుకురావద్దనే మాట అనడం లేదు, ఇక్కడ వున్న నిబంధనలు ఈ విధంగా వున్నాయి, within the provisions, do you have any suggestions? If you have no

suggestions, leave it to the chair - నేను తప్పనిసరిగా నిర్ణయం తీసుకుంటాను. ఏ రోజు టేకప్ చేద్దామనే మాట చెప్తాను .

(INTERRUPTIONS)

Yes, that is the provision.
ఉ. 11.20

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, శ్రీహరి గారు మీతో డిస్కస్ చేశారు. మేము కూడా డిసైడ్ చేసుకున్నాం. మేము ఇచ్చినటువంటి నోటీస్ రూల్స్ ప్రకారం, రాజ్యాంగ ప్రకారం వుంది. That is our confidence. అందువలన దానిని ఎలా చేయమని మా యొక్క సజెషన్. ఎందుకంటే, హౌస్ ప్రోరోగ్ కాదు. హౌస్ మీ చేతుల్లో వుంది. రూల్స్ ఎలా చేస్తున్నాయి. డేట్ ఫిక్స్ చేయండి.

మిస్టర్ స్పీకర్: నేను అదే చెపుతున్నాను. This is not conveyed to me. I have asked your deputy leader to let me know the suggestions, if any. I have already taken a decision to have a discussion on the motion.

శ్రీ యమల రామకృష్ణుడు: డిసైడ్ చేయమని చెప్పుతున్నాం.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

డా. కె. రోశయ్య: వారు నోటీస్ ఇచ్చినట్లుగా ప్రభుత్వానికి తెలియగానే మొట్టమొదట మేమే పాలక పక్షం నుండి, ప్రభుత్వం పక్షం నుండి మేమే అడిగాం సర్, మీ మీద నోటీస్ ఇచ్చారంట కదా? దీనికి వారి యొక్క ఒపినియన్ తీసుకుంటాను. నేను కూడా చూస్తానని తమరు చెప్పారు. ప్రశాంతంగా ఆలోచిద్దాం అని మీరు, మేము కూడా అనుకున్నాము. ఎడ్జర్నమెంట్ మోషన్ ఇస్తున్నారు. మీరు వచ్చి ఎవ్వరూ అడగకుండానే ~~ఈ~~ రోజున వచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్లు అన్నింటిని పేరు పేరున చదివి reiterate చేశామంటున్నారు. అంతటితో ఆగలేదు. దాని మీద ఇంకా కొంత వివరణ ఇచ్చేందుకు పట్టు పడుతున్నారు. అలాగే మీరు no confidence motion మీరు స్పీకర్ గారికి ఇచ్చిన తరువాత స్పీకర్ గారు సభలో స్పష్టంగా మీరు అడగకుండా మా నోటీస్ ఏమైందని అడగలేదు. సభ దృష్టికి వచ్చింది కాబట్టి మేమే అడిగాం. ఆ తీర్మానాన్ని టెక్నికల్ గ్రౌండ్ మీద పారిపోవడానికో స్పీకర్ గారి మర్యాదను కాపాడకుండా వుండడానికి మేము తయారుగా లేము. వారున్నా, మరొకరు వున్నా ఆ చైర్‌కు వున్న మర్యాదను కాపాడడమే మా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం. గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తాం తప్ప గౌరవాన్ని దిగజార్చేదానికి, నానా రకాల మాటలు అనడానికి మేము సిద్ధంగా లేము. మీ ద్వారా వారిని అడుగుతున్నాను. Re-assemble అయినా తరువాత మీరు మాట్లాడండి. మీరు చెప్పింది ప్రొటెస్ట్ చేస్తామన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా చంద్రబాబు నాయుడు గారిని మాట్లాడమన్నారు. ప్రొటెస్ట్ చేసేది వదలి పెట్టి వేసి వారు మరల దీనిలోకి వచ్చారు. ఎవ్వరు డీవియేట్ అయ్యారు? దీని మీద కాదు, ప్రొటెస్ట్ మీద మీరు మాట్లాడమంటే మేము no confidence motion ఇచ్చాం అందుకనే.. అన్నారు. మింగిల్ చేయవద్దు. We will take up the No Confidence Motion at appropriate time.

(శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి నుండి అంతరాయం)

(జనార్ధన్ రెడ్డి గారూ మీరు మారరు. నేను మానవుడిని కాబట్టి నల్గురు ఏమనుకుంటారో అని చూచి అప్పుడప్పుడు సర్దుకుంటాను. అది లేని వారికి నేనేమి ఏమి చెప్పేది.)

అధ్యక్షా, మీరు ఎవ్వరిని కన్సల్ట్ చేయనక్కర లేదు. మీరు టైం ఫిక్స్ చేయండి నోటీస్ వారు ఇచ్చారు. చైర్ యొక్క గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత చైర్ మీద వున్నటువంటి మీ కంటే మాకే ఎక్కువగా వుంది. కనుక టైం, డేట్ ఫిక్స్ చేయండి. We will take it up. అయితే దానిని ప్రక్కన పెట్టి, ఈ రోజున జరిగిన చర్చ ప్రశ్నోత్తరాల సమయంలో దానిని ప్రొటెస్ట్ చేస్తామన్నారు చేయమనండి. టైంను consume చేస్తున్నారనే ఆవేదన వున్నా కూడా మీరు రూల్స్ ప్రకారం మాట్లాడటానకి పర్మిట్ చేశారు కాబట్టి మాట్లాడమనండి.

SRI N. KIRANKUMAR REDDY: I would like to quote the rule position.

MR. SPEAKER: What is the rule position?

SRI N. KIRANKUMAR REDDY: **ఎప్పుడైనా నోటీస్ ఇచ్చిన సందర్భాలలో అడ్మిట్ చేయడం జరిగిందని** రాముకృష్ణుడు గారు అన్నారు. **it** was always admitted. సార్, వారు చెప్పిన దానికి భిన్నంగా వున్నది దీనిలో. As claimed by them, the notice was not admitted in all the instances.

Here I would like to quote an example. Page 103, foot note No.57 **" A notice of motion of no-confidence in the Deputy Speaker of the Provisional Parliament, which was received on 11th October, 1951, was not proceeded with on the ground that the notice was short of the prescribed period of fourteen days, as the session was scheduled to adjourn sine die on 16th October, 1951. "**

ఇక్కడ ఒక substantive motion కు నోటీస్ ఇవ్వడం జరిగింది. The speaker has to decide on it. 14 రోజుల ముందు లేక 14 రోజుల తరువాత లిస్ట్ చేస్తారా? It is for the Speaker to decide on the subject. 14 రోజులు సెషన్స్ లేని దానికి ముందు instances లేకుండా ఈ No confidence motionను తీసుకోకుండా రిజెక్ట్ చేసిన సందర్భాలున్నాయి.

(Interruptions from Sri K. Srihari)

It is for the Speaker to decide on the issue. స్పీకర్ గారు, వారు ఇచ్చిన నోటీస్ మీద ఒక డెసిషన్ తీసుకోండి. There are instances, wherein the notices were rejected. Therefore, I would like to straighten the records. ఎప్పుడైనా కాని ప్రతి అంశంలో తీసుకున్నారని చెప్పారు కాబట్టి I had to keep the records straight.

MR. SPEAKER: There is no dispute on that. ఇచ్చిన తీర్మానం సమయం లేదని రెజెక్ట్ చేసే ప్రసక్తే లేదు. తప్పనిసరిగా the resolution will be taken up for discussion.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేశారు.)

Now, I request the Leader of Opposition to register the protest.

ఉ. 11.30

శ్రీ నారా చంద్రబాబునాయుడు : పూర్తిగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే పరిస్థితి వస్తోంది. అంతే కాకుండా 73,74 రాజ్యాంగ సవరణలు తీసుకువచ్చి స్థానిక సంస్థలకు అధికారాలు ఏవయితే ఇచ్చామన్నారో ఆ ఇచ్చిన అధికారాలను కూడా వెనుకకు తీసుకునే పరిస్థితి కి ఈ ప్రభుత్వం వచ్చింది.

MR. SPEAKER: You are on protest. దీని పైన బాగా చర్చ జరిగింది. కేవలం నిరసన అని చెప్పారు కాబట్టి confine to the protest. అన్ని పార్టీల వాళ్ళు దీని గురించి నిరసన తెలపాలి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఇంతకు ముందు ఏ సాంప్రదాయం వున్నదో దానినే ఫాలో అవుతున్నాం. కొత్త సాంప్రదాయాలు ఏమీ పెట్టడం లేదు. మీరు కావాలంటే రికార్డులు చూచుకోవచ్చు. నేను సాంప్రదాయం ప్రకారమే పోతున్నాను.

MR. SPEAKER: Please complete it now.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(ప్రశ్న నెం.51 మరియు 57 కొనసాగింపు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు : 24 గంటలు రాజీవ్ గాంధీ గారి పేరు స్మరిస్తూ, వారు తీసుకువచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణలకు వ్యతిరేకంగా స్థానిక సంస్థలను బలోపేతం చేస్తామని చెప్పుకుంటూనే ఆ సవరణలను పూర్తిగా అమలు చేయకుండా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వం పని చేస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 64 అంశాలు స్థానిక సంస్థలకు ఇస్తే 54 అంశాలను మరల వెనుకకు తీసుకోవడం జరిగింది. ఇసుక రేవులను పంచాయితీ రాజ్ సంస్థలకు ఇచ్చి సర్పంచ్‌లను, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులను, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులను పెడితే వారిని తీసివేసి మరల ఆ అంశాన్ని ప్రభుత్వం తీసేసుకుని వాళ్ళకు వచ్చే రెండు వందల కోట్ల రూపాయల డబ్బులు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ప్రవ ర్తిస్తోంది. మరొక ప్రక్క పంచాయితీలకు వేసే కమిటీలు కూడా ముఖ్యమంత్రి గారు చెప్పిన దాని ప్రకారం నామినేట్ చేసుకుంటున్నారు. అది ఒక పంచాయితీలు కాని, మండలప్రజా పరిషత్ కాని ఎలక్టెడ్ బాడీ. అక్కడ వర్క్స్ కమిటీ వుంటుంది. వర్క్స్ కమిటీ పనులను చూస్తారు. పార్లల్‌గా మరొక కమిటీని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ఎంఎల్ఏలకు దొడ్డి దారిన పనులన్నింటిని అప్పచెప్పేందుకు, పంచాయితీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన దానికి నిరసనగా, మరొక ప్రక్క 10 ,11 ఫైనాన్స్ కమీషన్లు నిధులు మొత్తం ఇస్తే , 11 వ ఫైనాన్స్ కమీషన్ నిధులు, స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నిధులు అన్నీ ఏవో మైనర్ పంచాయితీలకు కడుతున్నామని రోశయ్య గారు చెప్పారు. మీరు కట్టడం లేదు. మీరు స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుండి కాని, ఫైనాన్స్ కమీషన్ నుండి నిధులు వస్తే ఆ నిధులను కట్ చేస్తున్నారు తప్ప మీరు నిధులేమి ఇవ్వడం లేదు. ఆ విధంగా వచ్చిన 450 కోట్ల రూపాయలను ఎడ్జెస్ట్ చేసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మొత్తం ప్రభుత్వ నిధులు ఇస్తే ఈ రోజు స్టేట్ ఫైనాన్స్ కమీషనో లేక 12వ ఫైనాన్స్ కమీషన్ నిధుల నుండి కట్ చేస్తున్నారు. సీనరేజ్ సెస్ కింద 2006-2007 నుండి 500 వందల కోట్ల రూపాయలు కట్ చేశారు. మొత్తం వాళ్ళకు న్యాయంగా రావలసిన డబ్బులు రాకుండా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 64 రకాల అధికారాలు ఇస్తే 54 రకాల అధికారాలను మరల తీసేసుకున్నారు. కొత్తగా ఇవ్వడం పోయి అధికారాలను తీసేసుకొని స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. గ్రామ పంచాయితీలలో వుండే

అధికారాలను, అధికారులను ఎప్పుడైనా ట్రాన్స్‌ఫర్ చేయాలంటే స్థానిక సంస్థలను అడిగి చేసే సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చి మీ ఇష్ట ప్రకారం చేస్తున్నారు. జీవో నెం. 13 తీసుకువచ్చి గ్రామస్థాయిలో పనులన్నింటికి కూడా మీరు పెత్తనం చేయాలనుకుంటున్నారు. జీవో కూడా జారీ చేశారు. దాని ప్రకారం కలెక్టర్లు కాంగ్రెస్ ఎంఎల్ఏల ను, కాంగ్రెస్ మంత్రులను ఎక్కడెక్కడ పనులున్నాయో లిస్ట్ ఇవ్వమని అడిగారు. దీని మీద మీరు బాధ పడాలి. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ గ్రామాల్లో కూడా పనులన్నింటిని మీరే ఐడెంటిఫై చేసి ఆ పనులన్నీ మీ ద్వారా ఇవ్వాలనుకొంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడో జారీ చేసిన జీవోకు అనుగుణంగానే మేము పనులన్నింటిని ఇస్తున్నామంటున్నారు. జన్మభూమి పథకంలో ప్రజల కాంట్రిబ్యూషన్ వుంటుంది కాబట్టి, ఎవ్వరిదైతే కాంట్రిబ్యూషన్ వుంటుందో వారికి నామినేషన్ పద్ధతిపై పనులు ఇచ్చే అధికారం తెలుగుదేశం పార్టీ ఆ రోజు ఇచ్చింది తప్ప ప్రభుత్వ పనులేవి కూడా నామినేషన్ పద్ధతిలో ఇవ్వలేదు. ఇది వాస్తవం . మీరు వాస్తవాలను వక్రీకరిస్తు న్నారు. అర్ అండ్ బీలో, పంచాయితీరాజ్‌లో, ఎడ్యుకేషన్‌లో , ఇరిగేషన్‌లో మొదలైన వాటిలో నామినేషన్ ఇచ్చారు. అప్పుడు పనికి ఆహార పథకంలో ఎంప్లాయిమెంట్ కోసం వేజస్ కోసం పనులు ఇస్తే మీరు ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకంలో కూడా అదే విధంగా మీరూ పెట్టారు. అదే పనిగా భోంచేస్తున్నారు. ★★ తిన్నారని ముఖ్యమంత్రిగారు పదే పదే అన్నారు. ఈ రోజు జల యజ్ఞం ధన యజ్ఞంగా మారింది. హైదరాబాద్‌లో ఆస్తులన్నీ కొట్టివేశారు. భూములన్నీ కొట్టివేశారు. వీళ్ళు కొట్టి వేసిన తరువాత కార్యకర్తల నుండి ఒత్తిడి వస్తే నామినేషన్ పద్ధతిలో పనులిస్తామని ఇష్టమొచ్చినట్లు చెప్పుచున్నారు. మీరూ, మీ కార్యకర్తలు ఈ రాష్ట్రాన్ని రాబందుల్లాగా మొత్తం దోచుకునే పరిస్థితి వచ్చింది.

(తెలుగు దేశం పార్టీ శాసనసభ్యుల హర్షధ్వానాలు)

ప్రజల రక్తాన్ని త్రాగే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా మీరు 990 కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని అంటే ప్రజలు టాక్స్‌ల రూపంలో కట్టిన ధనాన్ని, ఇంకొక ప్రక్క ఎవ్వరైతే పేద ప్రజలు నుండి వాళ్ళు త్రాగే చీప్ లిక్కర్ ద్వారా డబ్బులు కలెక్ట్ చేసి వాటిని మీ కార్యకర్తలకు దోచిపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది నిలువు దోపిడి. ప్రజా ధనానికి దోపిడి. స్థానిక సంస్థలను మీరు నిర్వీర్యం చేస్తున్నారు. డబ్బులు ఏమి ఇచ్చినా, గ్రామాల్లో ఏ పనులు జరిగినా పంచాయితీల ద్వారా జరగాలి తప్ప మీ ఇష్ట ప్రకారం జరగడానికి వీలు లేదని హెచ్చరిస్తున్నాం. జీవో 13 ను వెంటనే రద్దు చేసి స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వండి. వారి ద్వారా పనులన్నింటిని చేయించడానికి మాకేమి అభ్యంతరం లేదు. అట్లా కాకుండా, మీ ఇష్ట ప్రకారం చేస్తే మంచిది కాదని, వీటన్నింటికి నిరసనగా తెలుగుదేశం పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఈ. రాజేందర్: మనం రాసుకున్న రాజ్యాంగం, మనం చేస్తున్న సవరణలను పూర్తిగా తుంగలో తొక్కే పద్ధతిలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది కాబట్టి దీనిని పూర్తిగా మేము నిరసిస్తున్నాం. జీవో నెం. 13 ద్వారా ఈ రోజే ఆరంభం కాలేదు. గతంలో కూడా ఆదర్శ రైతులను ఎంపిక చేసే సందర్భంలో కూడా ఇన్–చార్జ్ మంత్రుల ద్వారా సెలక్షన్ చేశారు తప్ప గ్రామ సర్పంచ్‌ల ప్రమేయమేమి లేదు. అప్పుడే వయలేట్ చేశారు. రెండవది, గ్రామాల్లో, ఇందిరమ్మ గ్రామాల్లో వివిధ కమిటీలు వేస్తున్నారు. ఇళ్ళ విషయంలో కాని, పెన్షన్ల విషయంలో కాని సర్పంచ్‌లను కేవలం నామినల్ చేసి ఆ కమిటీలకు వాళ్ళ పార్టీ కార్యకర్తలను అపాయింట్ చేసుకొన్నారు. వాళ్ళు చేస్తున్న దుర్మార్గాలకు నిరసనగా, చివ రగా, జీవో నెం. 13 తీసుకువచ్చి గ్రామ పంచాయితీలలో ఏవైతే పనులను చేయించాలో ఆ పనులను వాళ్ళ ద్వారా ఐడెంటిఫై చేయకుండా వాళ్లు సూచించిన పనులను కాకుండా గౌ. ఇన్–చార్జ్ మంత్రులను పెట్టడమనేది దుర్మార్గమైన చర్యగా, స్థానిక సంస్థల

అధికారాలను పూర్తిగా నిర్వీర్యం చేసే పద్ధతి కాబట్టి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం కాబట్టి , ఆ నాడు రాజీవ్ గాంధీ గారు గుర్తించి ఇచ్చినటువంటి హక్కులకు విరుద్ధం కాబట్టి దీనిని పూర్తి స్థాయిలో మేము వ్యతిరేకిస్తున్నాం. ఇప్పటికైనా గత ప్రభుత్వం వాళ్ళు చేశారు కాబట్టి మేము కూడా చేస్తున్నామనే ధోరణిలో కాకుండా, వాళ్ళు చేసింది తప్పు అని మీరు భావించి దానిని మీరు కూడా వ్యతిరేకించారు. ప్రజాస్వామ్యం మీద గౌరవం లేకుండా , ప్రజా ప్రతినిధులకు ఎవ్వరెవ్వరికి ఏఏ గౌరవాలు ఇవ్వబడ్డాయో, ఏ రకమైన డ్యూటీలైతే నిర్వహించాలో, ఏ రకమైన నిధులు ఇవ్వాలో అవన్నీ ఇవ్వనందులకు వ్యతిరేకంగా తెలంగాణరాష్ట్ర సమితి తరఫున పూర్తిగా నిరసనను తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాం.

(తెలంగాణ రాష్ట్ర సమితి శాసన సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారుబయటకు వెళ్ళి పోయారు)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను పంచాయితీలకు సంబంధించి అంశాల వారీగా చెప్పినప్పుడు ముఖ్యమంత్రి గారు సభలో లేరు. వారు చెప్పింది ఏమంటే, పంచాయితీ రాజ్ వ్యవస్థలో వచ్చే డబ్బులను మేము ఏమీ తీసుకోకుండా వాటిని ఇస్తూనే అదనంగా ఇంకా ఇస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి గారూ, అధికారులు సరైన సమాచారాన్ని ఇవ్వలేదా? లేక తప్పుడు సమాచారాన్ని ఇచ్చారా? అనేది చెప్పవలసిన అవసరం వుంది. స్టాంపులకు సంబంధించి స్థానిక సంస్థలకు రావలసిన రెండు వందల కోట్ల రూపాయలు, వృత్తి పన్నుకు సంబంధించి 170 కోట్లు, స్టేట్ ఫైనాన్స్‌కు సంబంధించి 11 వందల కోట్లలో రెండు వందల కోట్లు మినహాయించారు. దీనిలో 9 వందల కోట్లు ,సుమారు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా స్థానిక సంస్థలకు ఇవ్వలేదు. ఇది వాస్తవం. మేము అడిగింది ఏమిటంటే 73 వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఆర్థికంగా, అన్ని రకాలుగా స్థానిక ప్రభుత్వం లాగా చెలామణి అవడానికి స్థానిక సంస్థలను మీరు పరిపుష్టం చేస్తారా అని అడిగితే, సభా నాయకుడుగా, ముఖ్యమంత్రిగారు వారి దృష్టిలో లేకుండా స్థానిక సంస్థలకు ఈ డబ్బు వస్తున్నాయేమో అనుకొని తెలిపారా లేక వారికి తెలిసా, లేక తెలియక సమాధానం ఇచ్చారా? వారు తెలుసుకున్నారో లేదో కాని ఈ 11 వందల కోట్ల రూపాయలు స్థానిక సంస్థలకు ఇప్పటి వరకు రాలేదు. గ్రామపంచాయితీలు అల్లాడుతున్నటువంటి పరిస్థితి వున్నది. అందుచేత ముఖ్యమంత్రి గారు క్లారిటీ లేకుండా సమాధానం చెప్పడం సరైంది కాదని దీనికి వ్యతిరేకంగా మేము నిరసన వ్యక్తం చేస్తున్నాం. 29 అంశాలకు గాను 9 అంశాలను బదలాయించామని రోశయ్య గారు చెపుతున్నారు. 9 లో వ్యవసాయం ఒకటి అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన అంశం బదలాయించిన తరువాత ఆదర్శ రైతులను మీరెందుకు ఎంపిక చేశారు? ఇవ్వడం, గుంజుకోవడమేనా మీ పని. గ్రామీణాభివృద్ధి అంశం అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు ఎంపిక బాధ్యత గ్రామ సర్పంచ్‌లకు ఇవ్వకుండా మీరెందుకు ఎంపిక చేసినట్లు? మీరు స్థానిక సంస్థల అధికారాలన్నీ హరింపచేస్తున్నారు. వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. జీవో 13 ప్రకారం మంత్రి పనులను నిర్ణయించ వచ్చు, మంజూరు చేయవచ్చు. ఎంత దుర్మార్గం సార్ ఇది. ఎంపీ ల్యాడ్, ఎంఎల్‌ఏ నియోజక వర్గ అభివృద్ధి డబ్బులు దీనితో జత కడుతున్నారు. ఎంపీ ఆ ప్రాంతంలో డైరక్ట్‌గా ప్రజల ఓట్లతో గెలిచిన వారు. ఎంఎల్‌ఏ డైరెక్ట్‌గా ఆ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన వాళ్ళు. స్థానిక ప్రజాప్రతినిధులు అక్కడ నుండి గెలిచిన వాళ్ళు. ఇన్-చార్జ్ మంత్రి అక్కడ నుండి గెలిచాడా? ఇన్-చార్జ్ మంత్రికి అక్కడ పరిస్థితులు ఏమి తెలుస్తాయి? మీరు దోచి పెట్టడానికి తప్ప, ఇది అత్యంత దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే పరిస్థితిలో వుంది. గాంధీ గారి టోపీలు పెట్టుకుని తిరిగే మహా భక్తులు. గాంధీ గారు చెప్పిన పద్ధతులలో కాకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. కనపడిన దాని కల్లా రాజీవ్‌గాంధీ పేరు పెడతారు. రాజీవ్ గాంధీ పేరు పెట్టనటువంటిది లేదు. 74 రాజ్యాంగ సవరణ చేసి, డబ్బులు ఇచ్చి రాజీవ్ గాంధీకి మీ కంటే గొప్ప భక్తులు లేరనిపించుకోండి. జిల్లా ప్లానింగ్ కమిటీలు వచ్చిన తరువాత ఇన్-చార్జ్ మంత్రుల పద్ధతి రద్దు కావాలి. అన్ని రాష్ట్రాల్లో రద్దు

అయింది. కాని మీరు అప్పుడు చేసిన జీవో ప్రకారమే మేము incorporate చేస్తున్నామంటే స్థానిక సంస్థలకు మీరు చేసింది ఏమిటి? ఎన్.టి. రామారావుకు రోజూ మొక్కుతున్నామని చెప్పుతున్నారు. మీరు ఎన్.టి. రామారావుకు మొక్కినారా? రాజీవ్ గాంధీకి మొక్కినారా అనేది కాదు కావలసింది. మీరు చేస్తున్న దానిలో ఏదైతే చేయాలో అది చేయడం లేదు. కావాలని స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. ఇది అత్యంత దుర్మార్గం. దీనికి సంబంధించి మాట్లాడమంటే గంటలు తరబడి మాట్లాడుతున్నారు. దీని వలన ప్రజలకు ఏమి మెసేజ్ పోతుంది? సర్పంచ్‌లు , ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు ఎంత ఆందోళన పడుతున్నారు? వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన నిధులు కూడా ఇష్టం వచ్చిన వాళ్ళకు ఇచ్చేటటువంటి పరిస్థితి మా జిల్లాలో వచ్చింది. దీని మీద జిల్లా ప్లానింగ్ కమిటీ లో కూడా పెద్ద ఎత్తున గొడవ జరిగింది.
ఉ.11.40

దానిమీద పెద్ద ఎత్తున నిన్న గొడవ జరిగింది. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు, ధైర్యం లేదు. ఖచ్చితంగా రేపు మీకు స్థానిక సంస్థలలో ఓట్లు వేసే ప్రజలు పంగనామాలు పెడతారని మనవి చేస్తున్నాను. పక్కనున్న కేరళ , బెంగాల్, కర్నాటక రాష్ట్రాలలో ఏవిధంగా చేస్తున్నారో చూడండి. ఈ ప్రభుత్వం చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకుంటోంది. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తోంది. అందుకు నిరసనగా సిపిఎం పార్టీ వాకౌట్ చేస్తోంది.

(సిపిఎం సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ పల్లా వెంకటరెడ్డి : అధ్యక్షా, 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలను బలోపేతం చేసి వాటికి విధులు, నిధులు కేటాయించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. కానీ, ఇది ఆచరణలో అమలు జరగడం లేదు. గత ప్రభుత్వం చెయ్యలేదు కాబట్టి, మేము చెయ్యము అన్నట్లుగా ఈ ప్రభుత్వం వారు చెబుతున్నారు. దానికి అదనంగా జీవో ఎంఎస్ 13 ప్రకారం రు.990కోట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులకు ఇచ్చారు. అందులో సర్పంచులకు, మండలాధ్యక్షులకు, జడ్‌పిటిసిలకు ఎంతమాత్రం ప్రమేయం లేదు. ఇది చాలా ప్రమాదకరమైనది. ముఖ్యంగా స్థానిక సంస్థల స్ఫూర్తికి విరుద్ధమైనది. జీవో ఎంఎస్‌నెం .13 ను రద్దు చేయవలసిందిగా సర్పంచులు ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వచ్చినప్పుడు వారిమీద పోలీసుల చేత లాఠీఛార్జ్ చేయించి, కొంత గొడవ జరిగినతరువాత ప్రభుత్వం కొంత చొరవ తీసుకొని చర్చించడం జరిగింది. కానీ స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేసినందుకు జీవోఎంఎస్‌నెం 13ను రద్దు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఐ పక్షాన మేము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ జి. కిషన్‌రెడ్డి : సార్, ఒక స్కూల్ లో ఇద్దరు పిల్లలకు చాక్‌పీస్ ఇచ్చి గీతలు గీయమన్నారు. ఒకతను పెద్ద గీత గీశాడు. ఇంకొక పిల్లవాడిని అంతకంటే పెద్ద గీత గీయమంటే ముందు ఉన్న గీతను చెరిపివేశాడట. ఈరోజు తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ వాళ్ల పరిస్థితి అలా ఉంది. ఏ ప్రభుత్వం వచ్చినా, ఏమంత్రి వచ్చినా ఏమున్నది గర్వకారణం అందరూ కూడా స్థానిక సంస్థల పీక నొక్కడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నారు. దివాకర రెడ్డిగారు వచ్చి 29 అంశాలను మేము బదిలీ చేస్తున్నామన్నారు. గతంలో కూడా ప్రభుత్వాలు ఇదే విధంగా నిర్లక్ష్యం చేశారు. స్థానిక సంస్థలకు హక్కులు, అధికారాలు లేకుండా నిర్వీర్యం చేశారు. గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అదే విధంగా చేసింది, ఈ ప్రభుత్వం కూడా అదే చేస్తున్నది. మీరు చేస్తున్నది నిధులకు కోత, విధులకు కోత, స్థానికసంస్థలకు వాత, రాజీవ్‌గాంధీ ఆశయాలకు పాతర .

అధ్యక్షా, ఢిల్లీ నుండి గల్లీ వరకు గాంధీగారి పేరు పెట్టుకుంటారు, టోపీ పెట్టుకుంటారు, గాంధీగారు కలలుకన్న రామరాజ్యం పేరు వల్లిస్తూ, వారి ఆశయాల పీచమణుస్తున్నారు. " మీరు సొల్లు గారుస్తున్నారు కాబట్టి మేము సొల్లుగారుస్తున్నాము. మీరు మోసం చేశారు కాబట్టి మేము మోసం చేస్తున్నాము'' అంటూ గత ప్రభుత్వంతో పోల్చుకుంటూ నాలుగున్నర సంవత్సరాలనుండి ఇటువంటి మాటలు చెబుతున్నారు. ఇంకా ఎన్ని రోజులు చెబుతారు? (ప్రధాన ప్రతిపక్ష స్థానం వైపు చూపిస్తూ ) వాళ్లు అలా చేశారు కాబట్టే వాళ్లు ఇక్కడకు వచ్చారు. మీరు కూడా ఇక్కడకు రావాలనుకుంటున్నారా? అధ్యక్షా, స్థానిక సంస్థల అధికారాలకు కోత బెడితే గత ఎన్నికలలో ప్రజలు టిడిపికి కోత పెట్టారు. వచ్చే ఎన్నికలలో మీకు ప్రజలు వాత పెడతారు. రాజీవ్‌గాంధీ ఆశయాలకు అనుగుణంగా స్థానిక సంస్థలను బలోపేతం చేస్తామని చెప్పి చేయనందుకు, వారి ఆశయాలకు పాతర పెడుతున్నందుకు భారతీయ జనతా పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( బిజెపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. )

శ్రీ గుమ్మడి నరసయ్య ః అధ్యక్షా, జీవో ఎంఎస్ నెం. 13 అంశానికి వచ్చినప్పుడు మొన్ననే మండల ప్రెసిడెంట్లు వచ్చి ముఖ్యమంత్రిగారిని కలవడం జరిగింది. మొత్తానికి వాళ్లకు చెవిలో పూలు పెట్టి పంపించినట్లయింది. స్థానిక సంస్థలను చావగొట్టి చెవులు మూసినట్లుగా కనపడుతోంది. ఇందిరమ్మ పేరుతో, రాజీవ్ పేరుతో ఇస్తున్న పింఛన్ల దగ్గర మీ కార్యకర్తలు డబ్బులు తీసుకుంటున్నారు. ఈ జీవో ప్రకారం మీ వాళ్లకే డబ్బులు అప్పజెప్పి వచ్చే ఎన్నికలలో గెలుద్దామనుకుంటునారు మీరు. కానీ ఈ విధంగా చేస్తే ప్రజలు మిమ్మల్ని చిత్తుగా ఓడించడం ఖాయం. కాన్‌స్టిట్యూయన్సీకి రు.50 లక్షలు ఇవ్వడం ఈ సంవత్సరం సాధ్యం కాదు అని రోశయ్యగారు చెప్పారు. సరే మంచిది, ఆర్థిక పరిస్థితులు బాగాలేవు అనుకున్నాం . కానీ, కానిస్టిట్యూయన్సీకి రు. 50 లక్షలు ఇవ్వలేని వాళ్లు మండలానికి రు.90 లక్షలు ఎక్కడనుండి ఇస్తున్నారు? మనమందరం స్థానికసంస్థలను బలోపేతం చేయకుండా ఈ జీవో ద్వారా మీ వాళ్లను ఆర్థికంగా బలంగా తయారు చేసుకుంటున్నారు. ఆనాడు గత ప్రభుత్వం ఏమి చేసిందో, మీరు అదే చేస్తున్నారని గుర్తు చేస్తూ సిపిఐ (ఎంఎల్) సభ్యులం వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ (ఎంఎల్) సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎల్. రాజారావుః అధ్యక్షా, జీవో ఎంస్ నెం 13 ద్వారా ప్రభుత్వం కేటాయించే నిధులు గ్రామ పంచాయితీలకు కేటాయించకుండా జిల్లా మంత్రులకు కేటాయించడం, అధికారాలను కట్టబెట్టడం రాజీవ్‌గాంధీగారి అశలకు, ఆశయాలకు తిలోదకాలు ఇచ్చినట్లు అవుతుంది. మన పంచాయితీ సభ్యులను, ఎంపిటిసిలను, జడ్‌పిటిసిలను ఉత్సవ విగ్రహాలుగా చెయ్యడమే అవుతుంది. పంచాయితీల నిధులు, నిధులను ప్రభుత్వం హైజాక్ చేస్తోంది. వీధులు శుభ్రం చేసే కూలీలు, నీళ్ల పంపులు బాగుచేసే మెకానిక్‌లు జీతాలు లేక పస్తులు ఉంటున్నారు. దీని మూలంగా చాలా గ్రామాలలో వీధులు అపరిశుభ్రంగా ఉండి, ప్రజలు మంచినీళ్లు లేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం కేటాయించే రు.90 లక్షలునిధులను ఇన్‌ఛార్జ్ మంత్రులకు కట్టబెట్టడమంటే ఖచ్చితంగా స్థానికసంస్థలను నిర్వీర్యం చెయ్యడమేనని మనవి చేస్తున్నాను. గిరిజనులకు సంబంధించి " పీసా యాక్ట్'' ఎంతవరకు ప్రభుత్వం అమలు చేసింది? 'పీసా యాక్ట్' ప్రకారం గిరిజన గ్రామాలను తండాలుగా గుర్తించి వాటికి సర్వాధికారాలను కట్టబెట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. కానీ, ఈ రోజు పీసా యాక్టు ను అమలు చేసే సందర్భాలు లేనే లేవు. 2005 నుండి 2008 ఎస్‌జిఆర్‌పై పథకం కింద 20 శాతం 30 శాతం నిధులతో చేసిన పనులకు సంబంధించి ఈ రోజుదాకా కూలీ డబ్బులు చెల్లించలేదు. ప్రభుత్వం ఆ డబ్బులు విడుదల చెయ్యాలి. ఈ విధంగా మూలిగే నక్క మీద తాటికాయ

పడ్డట్లుగా స్థానిక సంస్థలకు ఇచ్చే నిధులు అధికారాలను ఇన్‌ఛార్జ్ మంత్రులకు అప్పజెప్పడం పంచాయితీ అధికారాలను నిర్వీర్యం చెయ్యడమే అవుతుంది.

ఉ.11.50

అక్కడ ప్రజల ఓట్లతో న్యాయ బద్ధంగా, చట్ట బద్ధంగా ఎన్నికైనటువంటి ప్రజాప్రతినిధులను అగౌరవపర్చడం అవమాన పర్చడమే అవుతుంది. ఇందుకు కారణమైనటువంటి జి.ఓ. నెం .13ను ప్రభుత్వం రద్దు చేయనందుకు నిరసనగా బహుజన సమాజ పార్టీ తరుపున నేను వాకౌట్ చేస్తున్నాను.

(బిఎస్‌పి సభ్యుడు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఇటీవల కాంగ్రేసేతర పక్షాలు అన్నీ కూడా మనం కలసి వుందామని విడి,విడిగా అయితే మనకు డిపాజిట్‌లు కూడా దక్కే పరిస్థితి లేదు. మొత్తం మనం, మనం కలుసుకొని ఉమ్మడిగా కాంగ్రేస్‌ని ఎదిరిద్దామని ఎదో ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ప్రయత్నాలు లాంటి ప్రయత్నాలలో ఇది కూడా భాగమే. వాస్తవంగా గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తావుంటే అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్నది ఈ రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం . మేము ప్రభుత్వానికి రాగానే, వాళ్లు చాలా కాలంగా ప్రాజెక్టుల మీద శ్రద్ధ లేకుండా గాలికి వదిలివేసి 10 సంవత్సరాలు గడిచిపోయింది. మేము ప్రాజెక్టులు కట్టాలంటే దానికి అడ్డం పడిన వీళ్లు , గ్రామాలు అభివృద్ధి చేస్తామంటే దానికి అడ్డం, గ్రామల మీద ఎంత ప్రేమ ఒలక బోశారో చంద్రబాబునాయుడుగారు, తమరు కూడా చూసి వుంటారు, మనస్సులో మాట పేరుతో చంద్రబాబునాయుడుగారు ఒక పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం మొట్టమొదట ఇంగ్లీష్‌లో ప్రచురించారు. అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్సు పాశ్చాత్యదేశాలలో వారికి ఉన్నటువంటి పలుకుబడిని వివరించేదానికి వీరి ఆలోచనలు ప్రపంచానికి చెప్పే దానికి ఇంగ్లీష్‌లో రాసి తరువాత దానిని తెలుగులోకి ట్రాన్సులేట్ చేసి మనకు కూడా అందించారు. గ్రామ పంచాయితీ వ్యవస్థ మీద వారికి ఉన్నటువంటి విశ్వాసం ఏపాటిదో వారి'' మనస్సులో మాట''లో ఏమి రాశారో చదివి వినిపిస్తాను. మనం ఒక అంశాన్ని స్థానిక సంస్థలకు బదిలిచేసినప్పటికి అవి ప్రభుత్వ పరిధిలోకి వస్తాయి. అధ్యక్షా, వినండి ఈ మాట, మనం ఒక అంశాన్ని స్థానిక సంస్థలకు బదిలి చేసినప్పటికి వారు ప్రభుత్వ పరిధిలోకి కూడా వస్తారు. స్థానికంగా స్వయం పరిపాలనప్రభుత్వం వెలుపలది కాదు. కేంద్రీకృతమైన ప్రభుత్వ యంత్రాగం కాకపోయినప్పటికి అది కూడా ప్రభుత్వ యంత్రాంగంలో భాగమే. ప్రభుత్వ శాఖల్లో పనిచేసే అధికార యంత్రాంగమే, ఆ అధికారులే అక్కడ, ఇక్కడ ఒక్కరే వుంటారు. ప్రస్తుతం సంబంధిత ప్రభుత్వానికి వారి బదిలి జరుగుతుంది అంతే. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం క్రింద పనిచేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి, ఇప్పుడు జిల్లా పరిషత్తు క్రిందకు వస్తాడు. అందువల్ల స్థానికస్వపరిపాలన కూడా చివరికి ప్రభుత్వమే. ఇప్పుడు అట్టడుగుస్థాయిలో అభివృద్ధి జరగకపోవడానికి పంచాయితీరాజ్ సర్వరోగ నివారణగా కొందరు భావించడం అమాయకత్వమే. ఇది మరో భారతీయ ఆలోచన ధోరణి. అధికార పథకాలు డబ్బులు నేరుగా స్థానికసంస్థలకు స్థానిక ప్రభుత్వానికి అందించినట్లయితే అభివృద్ధి జరుగుతుందని అనుకుంటారు,కాని జరగదు. మహారాష్ట్రలో ఈ పనిచేశారు. అక్కడ పార్టీ స్వార్ధ ప్రయోజనాలు వుంటాయి. ఇతర దేశాల్లో అధికారం పంపకం మీదే కాక జవాబుదారి తనం మీద ఉనికి వుంది. పై నుండి క్రింద దాకా ప్రతి ఒక్కరు జవాబుదారులే అటువంటి వ్యవస్థను నెలకొల్పదల్చుకున్నాము. స్థానికసంస్థల్లో కూడా ప్రజలకు జవాబుదారులే. ఒకవేళ మనం అన్ని వనరుల నుండి లభించిన మొత్తం నిధులను పంచాయితీలకు అందిస్తామని అనుకోండి చివరకు అవి ప్రజలకు చేరుతాయా? గ్రామస్థాయి

కమిటిలకు డబ్బు అందేటట్లు చేసేది ఎలా? పంచాయితీరాజ్ వాళ్లు ఏమి అంటారు అంటే మాకు డబ్బు ఇవ్వండి అది ప్రజలకు అందేటట్లు మేము చూస్తామని, అయితే అనేక దశాబ్దాలుగా వాటి పనితీరుని గమనిస్తున్నాము. వాటికి ఇప్పటికి అటువంటి భాగస్వామ్య నిర్మాణం లేదు. జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు వంటి సంస్థాపర ఏర్పాట్లు ఉన్నాయి. కాని వాటి ప్రజాస్వామ్య మూలాల కోసం వెతికితే అక్కడ ఏమి వుండదు. ఇంత స్పష్టంగా, ఏదన్నా మాట మాట్లాడి నేను మాట్లాడలేదు అంటే చలామణి అవుతుంది. మామూలుగా ప్రపంచ దేశాలకు వారి మనస్సులోఉన్న మాటలు చెప్పి, ఇప్పుడు ఎన్ని మాటలు మాట్లాడారండి వారికి అతి ప్రీతి పంచాయితీల మీద ఉన్నట్లు ఒలకబోసినట్లు లేదా ప్రభుత్వం ఏదో పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్నామని ఇప్పుడు మాట్లాడి వెళ్లారు. వారు ఒక మాట మాట్లాడారు. రాబందుల్లాగా తింటున్నారు. రాబందులు ఆకాశంలో తిరుగుతుంటాయని మీ అందరికి తెలుసు . మనుష్యులు చచ్చిపోతే, పశువులు చచ్చిపోతే చచ్చిపోయిన కళేబరాల నుంచి వచ్చిన వాసనను పసికట్టి అక్కడ దిగుతాయి. మేము మనుష్యులు బ్రతికి ఉన్నారు, సజీవంగా ఉన్నారని అనుకొనే పార్టీ మాది. మనుష్యులు మీద రాబందులు ఎలా వాలతాయ నాకు అర్థం కాలేదు. రాబందులు ఎక్కడో శవాల మీద, కళేబరాల మీద వాల్తాయి అంటున్నారు. మీరు మమ్మూలను శాపనార్థాలు పెట్టాలంటే ఇది కాదు పద్ధతి. ప్రజల దగ్గరకు వెళ్లాలి . వారు గతంలోచేసిన పొరపాట్లకు క్షమాపణ కోరాలి. బుకాయింపులు కాదు. ప్రజలే న్యాయ నిర్ణేతలు, వారికి అన్నీ తెలుసు. కనుక వారిని ఇక్కడ ఏదో ఉపన్యాసం చెప్పి వంచిస్తామని కాని ఇది ఇలా చేయి చూపిస్తే అంతా మారిపోతుందని అనుకోవడం చాలా పొరపాటు. అలాగే మిగిలినటువంటి మిత్రులు కూడా శాపనార్థనాలు పెట్టారు. మా నరసింహయ్య గారు వెయ్యి కోట్ల రూపాయలు పంచాయితీలకు ఇవ్వాలని అన్నారు. పంచాయితీ వ్యవస్థను బలోపేతం చేయాలని వారు అన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎట్లా వుందో చూడండి, నాకు ఇతర రాష్ట్రాల సంగతి పెద్దగా తెలియదు, వెస్టుబెంగాల్ సంగతి కొంత విన్నాను. వారి పాలన అక్కడ వుంది. వెస్టుబెంగాల్‌లో జ్యుడిషియరీలో కూడా వారి పార్టీ కార్యకర్తలను చొప్పించి జ్యుడిషియరినీ స్వాధీనం చేసుకొన్నటువంటి వాళ్లు ప్రభుత్వ వ్యవస్థ అంటే పార్టీ వ్యవస్థ అక్కడ. పోలీసులు అంతా కూడా పార్టీ వాళ్లే ఒకటి కాదు మొత్తం వ్యవస్థనే స్వాధీనం చేసుకున్నటువంటి పార్టీ, ఇక్కడ బహుశ వారికి స్థానాలు పెరిగేది ఎప్పుడు లేదు. మాతో వుంటే 10 స్థానాలు వచ్చాయి. ఇంకా ఎవరితో అన్నా స్నేహంగా వెళితే 3 సీట్లు వస్తాయి. వారు అంత కంటే పెరిగేది లేదు. కాని వారు మమ్మూలను తిట్టడానికి. శపించడానికి పనికి వస్తుంటారు. అలాగే రాజేంద్రగారు, టి.ఆర్ఎస్., సిపిఐ వారు కూడా వ్యతిరేకించారు. ప్రతి ఒక్కరు జి.ఒ. 13ను ఉపసంహరించండని అంటారు. 13లో స్పష్టంగా నిధులు ఎలా ఖర్చు పెట్టాలి అధికార యంత్రాంగం ద్వారానే, అధికార యంత్రాంగం కాకుండా ఇన్‌చార్జీ మంత్రిగారు మొత్తం డబ్బు తీసుకొని ఖర్చు పెట్టడు. జరిగిన పనుల నాణ్యత చూసేది ఇన్‌చార్జీ మంత్రి కాదు. రెగ్యులర్‌గా వుండేటటువంటి డిపార్టుమెంటు, దానిలో పొరపాట్లు జరిగితే వారి పైన చర్యలు తీసుకుంటామని, అందువల్ల జవాబుదారి తనంగా ప్రతి పైసా ఖర్చు పెట్టేదానికి ఉద్దేశించిన పథకం అని మనవిచేస్తున్నాను. నరసింహయ్యగారు ఒక మాట అన్నారు. పెన్షన్సు, ఇళ్లలో కూడా మీ కార్యకర్తలు డబ్బులు తీసుకున్నారని, నేను వారిని మైక్ ద్వారా, సభ ద్వారా అడుగుతున్నాను, దయచేసి అలాగే డబ్బులు తీసుకున్న జాబితా మీ దగ్గర వుంటే ఇవ్వండి నిస్పక్షపాతంగా విచారణ చేసి అలాంటి అకృత్యాలకు పాల్పడినటువంటి వారి పైన చర్య తీసుకుంటాము. ఒక స్వీపింగ్ రిమార్కు క్రింద పెన్షన్సు డబ్బు తీసుకుంటున్నారు. పెన్షన్సు 1, 2 వతారీఖు నాడు అందిస్తున్నటువంటి మహానుభావుడు రాజశేఖరరెడ్డిగారు, ఇవాళ పెన్షన్సుదార్లు అందరు కూడా సంతోషపడుతుంటే, వెనుకటి రోజుల్లో 50, 75 రూపాయలు 4,5 నెలలకు ముఖ్యమంత్రిగారు గ్రామాలకు వచ్చినప్పుడు పెద్ద మీటింగ్ పెడితే తప్ప మాకు ఇచ్చే వాళ్లు కాదు. ఇచ్చిన దాంట్లో పదో పరకో, కాజేసే వాళ్లు అనే మాట ప్రజానీకం అంటూవుంటే, ఇవాళ 67 లక్షల మందికి పెన్షన్సు ఇస్తూవుంటే వాళ్లు అందరు కూడా

సుఖంగా గౌరవప్రదంగా మేము ఏదో బిక్షం వేసినట్లు కాకుండా వాళ్లను ఆదుకుంటూవుంటే వారి దగ్గర డబ్బులు తీసుకుంటున్నారని అనడం తప్పు. ఇన్‌సిస్టెన్సు వుంటే ఇవ్వమనండి తప్పకుండా చర్య తీసుకుంటామని మాట నేను మనవిచేస్తున్నాను. గ్రామాలు మొత్తం అబివృద్ధి చెందితే మండలానికి 90 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఇంటర్నల్ రోడ్డు వేస్తే ఒకవేళ దీని ప్రభావం రాబోయే ఎన్నికల మీద పడి కాంగ్రెసు ప్రభుత్వానికి రాజ శేఖరరెడ్డిగారి నాయకత్వానికి అనుకూలంగా ప్రజలు వెళతారమో అటువంటి భయం తప్పా వాళ్లకి రెండోది ఏమి లేదు. వాళ్లను చెప్పమనండి అసలు గ్రామాలు అభివృద్ధి వద్దా, ఇప్పుడు పెట్టబాకండి 90 లక్షల రూపాయల ఖర్చు, అసలు అక్కరలేదు, మేము వచ్చిన తరువాత చేస్తాము, చూశారా అధ్యక్షా, వాళ్లు వున్నప్పుడు కనుక ఈ శాపనార్థాలతో అయ్యేది కాదు. ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉండాలి.

మ.12.00

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఏ పార్టీ అయినా ప్రభుత్వములోకి ఎలా వస్తుంది? హెచ్చు మంది తోడ్పాటు వుంటేనే వస్తుంది. అంతేగాని ఇది హైజాక్ చేసేది కాదు. హెచ్చు మంది ప్రజాభిమతంతో ఎన్నికైనటువంటి శాసన సభ్యులు కోరుకున్నటువంటి ప్రభుత్వం ఇది. ప్రజలు అందరూ కోరుకున్నటువంటి ప్రభుత్వం ఇది. కనుక విత్‌డ్రా చేయవలసిన అవసరం లేదు. ఆ కార్యక్రమాలు అన్ని కూడా జీవో నెంబర్ 13లో చెప్పిన విధంగా కార్యక్రమాలు ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని మరొకసారి మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ మందాడి సత్యానారాయణ రెడ్డి గారు ఈ రోజు మీ 72వ జన్మ దినం సభ తరపున మీకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)

MR.SPEAKER: Except the postponed questions, rest of the questions are deemed to have been answered. Postponed questions are deemed to have been answered. Both the SNQs. are postponed to a later date. All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –2)

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1. “A copy of the 38th Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year ended 31st March, 2007, as required under Section 619-A (2) of the Companies Act, 1956.
2. “A copy of the Annual Report & Accounts of the Northern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2006-07, as required under Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956.
3. “A copy of the 32nd Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2005-06, as required under Section 619-A of the Companies Act, 1956.

I have a message from the Chairman, Andhra Pradesh Legislative Council. The message reads, I quote:

## ప్రకటన

### 1.ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ పాస్ చేసిన బిల్స్‌ను కౌన్సిల్ ఆమోదించి తిరిగి పంపడం గురించి

"In accordance with Rule 147 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 29-08-2008 and transmitted to the Andhra Pradesh Legislative Council for its recommendations duly signed by me and state that this House has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the Bills passed by the Andhra Pradesh Legislative Council on 1st September, 2008.

1. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 (L.A.Bill No.23 of 2008).
2. The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 (L.A.Bill No.24 of 2008).
3. The Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 (L.A.Bill No.25 of 2008).

I have got one more message from the Chairman, Andhra Pradesh Legislative Council. I quote:

"In accordance with Rule 127 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy in each of the following Bills as passed by the Andhra Pradesh Legislative Council on 01-09-2008 and signed by me:

1. "The Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008 (L.C.Bill No.4 of 2008)
2. The Jawaharlal Nehru Technological Universities Bill, 2008 (L.C.Bill No.5 of 2008)
3. The Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) Bill, 2008 (L.C.Bill No.6 of 2008)

I have an announcement to make.

### 2. 4-9-08 తేదీ నాడు చర్చకు చేపట్టు బిల్లులకు ఏమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గుంరించి

"I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Thursday, the 4th September, 2008 and the amendments to the Bills will be received upto 5.00 p.m. on today, the 2nd September, 2008.

1. The Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 (L.A.Bill No.29 of 2008)
2. The Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 (L.A.Bill No.31 of 2008)
3. The Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008 (L.C.Bill No.4 of 2008) (As passed by the Legislative Council.)
4. The Jawaharlal Nehru Technological Universities Bill, 2008 (L.C.Bill No.5 of 2008) (As passed by the Legislative Council)
5. The Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2008 (L.C.Bill No.6 of 2008) (As passed by the Legislative Council.)"

Now reply by the Minister.

## లఘుచర్చ

## విత్తనాలు, ఎరువుల పంపిణీకి సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రుణాల మాఫీ, కొత్తగా రుణాల పంపిణీతోపాటుగా ఇటీవల సంభవించిన వరదల కారణంగా వాటిల్లిన నష్టం, ప్రభుత్వం తీసుకున్న సహాయ, పునరావాస చర్యల గురించి (మంత్రిగారి సమాధానం)

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డిః అధ్యక్షా, వ్యవసాయం దీనికి సంబంధించినటువంటి విత్తనాలు, ఎరువులు, ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలు, ఈ రుణ మాఫీ వీటి మీద స్వల్పకాలిక చర్చ జరిగింది. ఇందులో గౌరవ సభ్యులు నరేంద్ర కుమార్ గారు, నోముల నర్సింహయ్య గారు, రాజేందర్ గారు, వెంకట రెడ్డి గారు వీళ్లందరూ కూడా చర్చలో పాల్గొన్నారు. 2004వ సంవత్సరం ఎన్నికల ముందు గాని, 2004వ సంవత్సరం ఎన్నికల తర్వాత కాని డా. వై.ఎస్. రాజ శేఖర రెడ్డి గారి నాయకత్వంలో, ఆ రోజు ప్రతి పక్షంలో వుండి రైతుల కోసం పోరాటం చేశాం. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ ప్రభుత్వాన్ని రైతులకే పూర్తిగా అంకితం చేసిన విషయాన్ని ఈ సందర్భముగా గుర్తుకు తెస్తున్నాను. ఒక రైతు ముఖ్యమంత్రి కావడం ఈ రాష్ట్రం చేసుకున్నటువంటి అదృష్టమని కూడా మనవి చేస్తున్నాను. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో బహుముఖ వ్యూహంతో రైతుకు తోడ్పాటు ఇస్తున్నాం. మొట్టమొదట రైతుల ఖర్చులు తగ్గించాలి. రైతుల ఖర్చులు తగ్గించండని ఉచిత సలహాలు చెబితే కాదు. దాన్ని ప్రభుత్వమే భరించాలి. 2003 - 04వ సంవత్సరం నాడు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం వున్నప్పుడు, చివరి సంవత్సరములో అనాడు రైతుకు సంబంధించి అన్ని రకాల అది సాగునీటికి కావచ్చు....

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, గత ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నాడు. ఇది ఏమిటి అధ్యక్షా? మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః మీకు ఎప్పుడు అంటే అప్పుడు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం కుదరదు. మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి కూర్చొండి. మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డిః అధ్యక్షా, నేను కూడా వారు ప్రస్తావించిన మాటలకే పరిమితం అవుతాను. వాళ్లు ప్రస్తావించని అంశం ఏ ఒక్కటి కూడా నేను మాట్లాడను. వాళ్లు ప్రస్తావించిన మాటలనే నేను మాట్లాడుతాను. అది కాకుండా ఏ ఒకటి కూడా మాట్లాడను. రైతు ఖర్చులు తగ్గించినటువంటి ప్రభుత్వం, ఈ ప్రభుత్వం ఏ విధంగా బాధ్యతలు తీసుకున్నదంటే రైతులకు ఉచిత విద్యుత్తు. 95 శాతం రైతులకు వారికి కరెంటు ఛార్జీ కట్టే పనే లేదు. ఈ నాలుగేళ్లలో ఇప్పటికే 10 వేల కోట్ల రూపాయలు, మళ్లీ ఈ సంవత్సరంలో 3 వేల కోట్ల రూపాయలు ఉచిత కరెంటు కోసం ఈ ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. ఇప్పటికి 14 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చాం. జలయజ్ఞం ద్వారా మరో 12 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వబోతున్నాము. డ్రిప్ ఇరిగేషన్ కోసం 70 శాతం సబ్సిడీ ఇస్తూ, అందులో సన్నకారు, చిన్నకారు, దళిత రైతులు వుంటే 100 శాతం సబ్సిడీ ఇస్తూ, 10 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వడం జరిగింది. విత్తనానికి సంబంధించి, బీటీ ప్రత్తి విత్తనాలు మీ ఏలుబడిలో 1800 రూపాయలకు అమ్ముతుంటే మీరు పట్టించుకోలేదు. కాని గౌరవ ముఖ్య మంత్రి గారు

సుప్రీం కోర్టు వరకు పోయి దాని మీద పోరాటం చేసి, దానిని 650 రూపాయలకు తగ్గించి, బీటీ 2 విత్తనాలు 750 రూపాయలకు తగ్గించి దాని ద్వారా సంవత్సరానికి ఈ రాష్ట్రంలోనే కాదు. ఈ దేశములో వున్నటువంటి రైతులకు సంవత్సరానికి 3,000 కోట్ల రూపాయలు మిగులు అయ్యేటటువంటి చారిత్రాత్మక నిర్ణయం ఈ ప్రభుత్వం తీసుకుంది, ముఖ్యమంత్రి గారు తీసుకున్నారనేటటువంటి విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. విత్తనాలు ఇప్పటికే 7022 కోట్ల రూపాయలు రైతులకు సబ్సిడీ ఇచ్చాం. విత్తనాల ధర పెరగకుండా చేస్తున్నాము. సీడ్ విలేజ్ క్రింద రైతుతోనే విత్తనాలను పెంచే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. ఎరువులకు సంబంధించి ధరలు అంతర్జాతీయంగా పెరిగినాయి గాని, కాని మేము దిగుమతి చేసుకునేటటువంటి క్రింద ముడిసరుకులకు సంబంధించి ఒక రూపాయి కూడా రైతుల మీద భారం పెంచ లేదు. పెంచక పోగా కాంప్లెక్స్ ఎరువుల ధరులను తగ్గించినటువంటిది ఈ ప్రభుత్వం అధ్యక్షా ఫెస్టిసైడ్స్ 4000 మెట్రిక్ టన్నులు 2003 - 04వ సంవత్సరంలో వాడితే, పొలంబడి అని, రైతు చైతన్య యాత్రలు అని, రైతు సదస్సులని రైతులలో చైతన్యం తీసుకొని రావడం ద్వారా రైతు అదనంగా పురుగు ముందులను వాడుతున్నాడు. నేరుగా రైతుకు 1200 కోట్ల రూపాయలు మిగులు అవుతుందనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. జింకు సల్ఫేట్, గ్రీన్ మెను వీటి మీద చాలా పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇస్తున్నాము. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వచ్చిన తర్వాత కూలీలకు రేట్లు బాగా పెరిగాయని, మేము ఒప్పుకుంటాము. దానికి ప్రత్యామ్నాయ పామ్ మెకానైజేషన్‌కు ఈ యొక్క సమస్యకు మేము 500 కోట్ల రూపాయలు విలువ చేసేటటువంటి పామ్ మెకానైజేషన్‌నుగా కూడా రైతులకు మేము తెస్తున్నాము.

మ.12.10

క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఈ రోజు ప్రతి గ్రామంలో చేస్తున్నాము. కేవలం ఇన్సూరెన్స్ ద్వారానే ఈ నాలుగు సంవత్సరాలలో 1600 కోట్ల రూపాయలు రైతులకు వచ్చింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇన్‌పుట్స్ సబ్సిడీ ఎకరానికి కేవలం రూ. 600 మాత్రమే ఉండేది. అటువంటిది ఇప్పుడు ఎకరానికి రూ.1800 వస్తోంది. ఈ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోండని చెబుతున్నాను. ఇక రైతుకు అప్పులు ఇచ్చే విషయంలో కొత్తగా 39 లక్షల మంది రైతులకు ఇప్పటికి అప్పులు ఇచ్చాము. గత ప్రభుత్వం 9,000 కోట్ల రూపాయలు మాత్రమే చివరి సంవత్సరంలో ఇప్పిస్తే గత సంవత్సరం 22,000 కోట్ల రూపాయలు ఇప్పించాము. ఈ సంవత్సరం 26,000 కోట్ల రూపాయల అప్పులు ఇప్పించబోతున్నాం అనే విషయాన్ని కూడా దయచేసి మీరు గుర్తు పెట్టుకోండి. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వడ్డీ రేటు 13, 14 శాతం ఉంటే దానిని 7 శాతానికి, ఈ సంవత్సరం నుండి 3 శాతానికి తగ్గించి ఇస్తున్నటువంటి భారతదేశంలోని ఏకైక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వమని మీరు గుర్తు ఉంచుకోండి. రుణ మాఫీ పథకం కింద 11,000 కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం ప్రకటిస్తే, పోయిన సంవత్సరం 2,000 కోట్ల రూపాయలు వడ్డీ మాఫీ చేయడమయింది. వడ్డీ సక్రమంగా కట్టిన రైతులకు కూడా ఒక్కొక్కరికి 5,000 రూపాయలు ఇచ్చే కార్యక్రమం అక్టోబర్ నుండి చేయబోతున్నాం అనే విషయాన్ని కూడా మీకు మనవి చేస్తున్నాను. ఈ విధంగా రైతుల ఖర్చులన్నీ తగ్గించే ప్రయత్నం చేశాం. దయచేసి మీరు ఇవన్నీ గుర్తు పెట్టుకోండి.

గతంలో ఏ ఒక్క ఇంటర్‌వెన్షన్ లేకపోయినా, మేము వీటన్నింటిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. ఇది ఒక ఎత్తయితే ఉత్పాదకత పెంచడం ఒక ఎత్తు. నిన్న మిత్రులు మాట్లాడారు. మీరు జలయజ్ఞం పేరుతో నీరు ఇవ్వలేదు. ఉత్పాదకతలు పెరగలేదు అని. ఉత్పత్తి మాత్రం పెరిగిందని ఒప్పుకుంటున్నారు. అది మాత్రం ఏ

విధంగా ఒప్పుకుంటున్నారు అనే విషయం నాకు అర్థం కావడం లేదు. 2004-05 సంవత్సరంలో ఒక హెక్టారులో వరి పండిస్తే, 3111 కిలోలు దిగుబడి వచ్చింది. 2007-08 సంవత్సరానికి అది 3352 కిలోలకు పెరిగింది. మొక్కజొన్న 2004-05 సంవత్సరంలో 3142 కిలోల ఉత్పాదకత ఉంటే, అది గత సంవత్సరం 5125 కిలోలకు పెరిగింది. బెంగాల్ గ్రామ్ 1012 కిలోల నుండి 1468 కిలోలకు పెరిగింది. వేరుశనగ 891 కిలోల నుండి 1433 కిలోలకు పెరిగింది. సోయాబీన్ 1528 కిలోల నుండి 1979 కిలోలకు పెరిగింది. చిల్లీస్ 3164 కిలోల నుండి 3791 కిలోలకు పెరిగింది. కాటన్ 316 కిలోల నుండి 518 కిలోలకు పెరిగింది. ఈ విధంగా ఉత్పాదకతను గణనీయంగా పెంచడంలో అటు రైతులు, ఇటు ప్రభుత్వం విజయాన్ని సాధించారని తెలియచేసేందుకు నేను సంతోషిస్తున్నాను. దీనితోబాటు ప్రొడక్షన్ విషయంలో వారి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో the best year I am taking బాగా వర్షాలు వచ్చి, డామ్‌లు నిండిన 2000-01 సంవత్సరంలో 160 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగింది. వాళ్ల హయాంలోనే the worrest period కూడా ఉంది. అంటే 2002-03 సంవత్సరంలో 107 లక్షలు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2004-05 సంవత్సరంలో 134 లక్షల మెట్రిక్ టన్నులు, 2005-06 సంవత్సరంలో 170 లక్షల మె.ట., 2006-07 సంవత్సరంలో 162 లక్షల మె.ట, 2007-08 సంవత్సరంలో 197 లక్షల మె.ట, ఈ సంవత్సరం 2008-09 లో 205 లక్షల మె.ట. ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

దీని కారణంగానే అధ్యక్షా, 2003-04 సంవత్సరంలో దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో మన రాష్ట్రం ఆరవ స్థానంలో ఉండేది. ఈరోజు ఉత్పాదకతలు పెంచుకున్నాము, ఉత్పత్తులు పెంచుకున్నాము. దాని కారణంగానే, 2005-06, 2006-07 మరియు 2007-08 ఈ మూడు సంవత్సరాల్లో మనం మూడవ స్థానాన్ని సంపాదించుకోగలిగాము. రాబోయే ఒకటి, రెండు సంవత్సరాల్లో మొదటి స్థానానికి ఈ రాష్ట్రాన్ని ఖచ్చితంగా తీసుకుని వెళ్లతామనే విషయాని నేను ఈ సందర్భంగా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించి చాలా మాట్లాడారు. ఒక్కసారి వాళ్లు గుర్తు తెచ్చుకోవాలి. మీ తొమ్మిది సంవత్సరాల పీరియడ్‌లో ఒక్క అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టు అయినా భర్తీ చేశారా? గుర్తు ఉంటే చెప్పండి....

శ్రీ పి. కేశవ్ : 7 వేల 800 .....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, 7 వేలు చేశాం అని అడ్డమైన మాటలు మాట్లాడవద్దని కోరుతున్నాను. అధ్యక్షా, నేను అడుగుతున్నాను--ఈ ఇష్యూ మీద డిస్‌కషన్ క్లోజ్ అయ్యే లోపల మీకు గుర్తు ఉంటే, గుర్తు తెచ్చుకొని చెప్పండి. ఒక్క అధికారిని అయినా నియమిస్తే, చెప్పండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీకు క్లారిఫికేషన్స్ వద్దా? మధ్య మధ్యలో మాట్లాడం ఏమిటి? కూర్చోండి. మీరు ఇట్లా మాట్లాడితే క్లారిఫికేషన్స్‌కు ఎట్లా అవకాశం వస్తుంది? జవాబు విన్న తర్వాత చెప్పండి. ప్రతిదానికి తాన తందానాలాగా మాట్లాడితే ఎలా? మంత్రిగారు చెపుతున్న పాయింట్స్ నోట్ చేసుకుని తర్వాత అడగండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, 400 అగ్రికల్చర్ ఆఫీసర్ల పోస్టుల భర్తీ కొరకు మొన్ననే నోటిఫికేషన్ ఇచ్చాము. అదే విధంగా 500 ఎ.ఇ.ఓ. పోస్టుల భర్తీ కొరకు మా కమీషనర్ రేపో, ఎల్లుండో నోటిఫికేషన్ ఇస్తారు. ఇంతవరకు 431 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులను, 491 ఎ.ఇ.ఓ. పోస్టులను భర్తీ చేశాము. 1822 పోస్టుల్ని ఈ ఒక్క డిపార్టుమెంట్‌లోనే భర్తీ చేశాము. అదే విధంగా అగ్రికల్చర్ యూనివర్సిటీలో 400 సైంటిస్టు పోస్టులను భర్తీ చేశాము. దయచేసి ఈ విషయాల్ని గుర్తుపెట్టుకోండి. ఇందాక అంటున్నారు. వాళ్లు ఏదో 7 వేల పోస్టులు భర్తీ చేశామని. కొంత మంది యువకుల్ని నియమించారు. మీ 7 వేలను మేము ఆదర్శ రైతుల పేరిట 50 వేలకు పెంచి గ్రామంలో ఉండే ప్రతి 200,250 రైతు కుటుంబాలకు ఒక్కొక్క ఆదర్శ రైతును నియమించాం. గతంలో తాడిపత్రిలో ఉన్న వారిని హిందుపురానికి, హిందుపురంలో ఉన్న వారిని తాడిపత్రికి వేయడం వల్ల వాళ్లు గ్రామాల్లోనే ఉండేవారు కాదు. ఇప్పుడు అట్లా కాదు. అదే ఊరిలో పదవ తరగతి వరకు చదువుకున్న వాళ్లను ఆదర్శ రైతులుగా ఎంపిక చేసి, వారికి శిక్షణ ఇచ్చి అక్కడనే ఉంచాము. ఆ విధంగా వారు వ్యవసాయ విస్తరణ పనుల్లో బాగా ఉపయోగపడుతున్నారు. ఆ విధంగా వారు ఈరోజు రైతులకు బాగా తోడ్పడుతున్నారు అనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు : మీ కార్యకర్తలను వేసుకున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఒక్క విషయం చెప్పాలి. ప్రభుత్వం తీసుకున్న అనేకమైన చర్యలు గురించి చెప్పాలి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న *చివరి సంవత్సరంలో వ్యవసాయ రంగానికి కేటాయించింది* రూ.4,280 కోట్లు. అది కూడా ఎన్నికల సంవత్సరం. దాన్ని మేము అంచలంచెలుగా పెంచుకుంటూ వచ్చాం. ఈ ఒక్క సంవత్సరంలోనే రూ. 32,074 కోట్ల రూ.లను ఈనాడు రైతు రంగానికి ఖర్చు పెడుతున్న రైతు ప్రభుత్వం ఇది. దయచేసి గుర్తు పెట్టుకోండని మీకు చెపుతున్నాను. నాలుగు వేల కోట్లు ఎక్కడ, 32 వేల కోట్లు ఎక్కడ? నక్కకు , నాగలోకానికి ఉన్న తేడాను మీరు గుర్తించండి...

(శ్రీ కె.సుబ్బారాయుడు నుండి అంతరాయం)

కూర్చో సుబ్బారాయుడు. నువ్వు కూడా రేపో మాపో చిరంజీవి పార్టీలోకి వెళ్లిపోయేవాడివే.
మ.12.20

అధ్యక్షా, కనీస మద్ధతు గురించి మాట్లాడారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. నేను అంతగా చదువుకున్న వాడిని కాను. ఏదో ఒక రైతుగా ఉన్నాను. మీ తొమ్మిది సంవత్సరాల కాలంలో కనీస మద్ధతు ధర ఇంత పెంచాలి అని ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని మీరు అడిగినట్లుగా గుర్తు ఉందా మీకు? మీరు సక్సెస్ అయ్యారో లేదో పక్కన పెట్టండి. గుర్తు ఉందా? పోనీ అది కూడా వదిలిపెట్టండి. ఛాలెంజ్‌ల కోసం కాదు, కేవలం తెలుసుకోవడానికి మాత్రమే అడుగుతున్నాను. అధమంగా ఉన్న ఏ కనీస మద్ధతు ధర అయినా ఎప్పుడైనా రైతుకు అందించే విధంగా మీరు చర్య తీసుకున్నట్లుగా మీకు గుర్తు ఉందా?

(ఉందంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అన్నారు)

*చివరకు మా రత్నాకరరావుగారు, జీవన్‌రెడ్డిగారు మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరీంనగర్‌కు వెళ్లినపుడు అయ్యా, ఉన్న కనీస మద్ధతు ధర కూడా మాకు రావడం లేదు, రూ. 520 కూడా రావడం లేదంటే, నా చేతిలో ఏముంది, నేనేమి చేయలేను అని మీరు మీ నిస్సహాయత వ్యక్తం చేసిన మాట వాస్తవం కాదా అని*

*అడుగుతున్నాను. అధ్యక్షా, వారి తొమ్మిది సంవత్సరాల సుదీర్ఘ పరిపాలనలో వారు ఎవరి పేరు చెప్పితే వారు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రూ. 60 లు మాత్రమే పెంచగలిగారు. ఈ నాలుగు సంవత్సరాల్లోనే అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తీసుకున్న చొరవ వల్ల ఈ రోజు కేంద్ర ప్రభుత్వం కూడా రైతుల కోసమే అంకితమైన ప్రభుత్వం కాబట్టి రూ. 560 నుండి అంటే వారి ప్రభుత్వ హయాంలో ఉన్న రూ. 490 ల నుండి రూ. 550 లు చేసిన దాన్ని ఈ రోజున రూ. 560 నుండి రూ.850 లకు అంటే ఈ నాలుగు సంవత్సరాల్లోనే క్వింటాలుకు రూ. 300 కు పెంచిన* రైతు ప్రభుత్వం ఇది కాదు అని అనగల్గుతారా? తొమ్మిది సంవత్సరాల్లో పెరిగిన రూ. 60 లు ఎక్కువ అంటారా, లేక నాలుగు సంవత్సరాల్లో పెరిగిన రూ. 300 లు తక్కువ అంటారా? ఈరోజు సూపర్‌ఫైన్ రైస్ రూ. 850 చొప్పున ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారు. మేము ఇక్కడ నుండి రిజల్యూషన్ పంపించాం. వాళ్లు ఏదో అన్నారు CACP ఇచ్చినటువంటి సిఫార్సులు మేము లెక్క చేయలేదని. గతంలో CACP ఇచ్చిన రికమండేషన్స్‌ను యథాతథంగా ఏ కేంద్ర ప్రభుత్వం కూడా ఒప్పుకోలేదన్న విషయాన్ని దయచేసి మరచిపోవద్దు. ఇది తాత్కాలికం. It is only an ad-hoc. మాకైతే పూర్తి విశ్వాసం ఉంది. ఖచ్చితంగా సాధించి తీరుతాము. ఈరోజు క్వింటాలు ధాన్యానికి రూ. 1000 సాధించగలిగే సత్తా కేవలం ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలకు మాత్రమే ఉంది. సాధించి తీరుతాము అనే విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఆనాడు ఉన్న కనీస మద్దతు ధర రూ. 550 లను కూడా ప్రొటెక్టు చేయలేని వాళ్లు మాట్లాడుతున్నారు. ఈ రోజు మేము రూ. 880 లు చేసినా, మార్కెట్ రేటు ఎంత ఉంది అధ్యక్షా, రూ. 1000 లు అడుగుతున్నారు. ఈరోజు 75 కిలోల బస్తా రూ.1000 ఉంది....

శ్రీ డి. నరేంద్ర కుమార్ : ఎక్కడ? రైసు మిల్లర్ల దగ్గర ఉంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ఎందుకు ఆ విధంగా మాట్లాడుతారు? మీరు చెప్పగల్గుతారా? ఈ నాలుగు సంవత్సరాల్లో ఒక్క బస్తా అయిన కనీస మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవలసిన పరిస్థితి వచ్చిందా?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరు మాట్లాడినపుడు, నేను మాట్లాడలేదు. నరేంద్రకుమార్ నువ్వు గొంతు పెంచొద్దు. అది కరెక్టు కాదు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : వ్యవసాయ శాఖ మంత్రి అన్నీ అబద్దాలు చెపుతున్నాడు.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, వాళ్లు రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడారు. అధ్యక్షా, మేము ప్రభుత్వంలోకి వచ్చిన సంవత్సరం అంటే 2004 లో 1030 రైతు ఆత్మహత్యలు చోటు చేసుకున్నాయి. 2005లో 631 ఆత్మహత్యలు, 2006 లో 508, 2007 లో 331, 2008 లో ఇప్పటి వరకు 60 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా నిర్ధారణ అయింది. నేను ఒకటే మనవి చేస్తున్నాను. గ్రాఫ్ బాగా తగ్గుతోంది.

(శ్రీ పి. కేశవ్ నుండి అంతరాయం)

కేశవ్, నువ్వు మాట్లాడినపుడు నేను మాట్లాడలేదు. నేను రిప్లయ్ ఇస్తున్నాను. దాన్ని వినే ఓపిక లేకపోతే ఎట్లా?

(శ్రీ పి. కేశవ్ నుండి అంతరాయం కొనసాగింపు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : నా పర్మిషన్ లేకుండా ఎట్లా మాట్లాడుతారండీ? మీకు పర్మిషన్ ఇచ్చినపుడు మాట్లాడండి. వారు అవాస్తవాలు చెపుతున్నారనుకుంటే, మీకు పర్మిషన్ ఇచ్చినపుడు మీరు వాస్తవాలు చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఏదైనా ఒప్పుకోవడానికి ధైర్యం ఉండాలి. రైతుల ఆత్మహత్యలు తగ్గుతున్నాయి. సంఖ్య ఎంత అని కాదు. రైతుల ఆత్మహత్యలు నిర్ధారించుకోవడానికి ఒక్కొక్క రెవిన్యూ డివిజన్‌లో ఆర్‌డిఓ, డిఎస్‌పి, అగ్రికల్చర్ ఏ.డి.లతో ఒక కమిటీని వేయడం జరిగింది. టెలిఫోన్లు ద్వారా కాని, న్యూస్ పేపర్లో వచ్చిన సమాచారం ద్వారా కాని, టి.వి.ల్లో వచ్చిన సమాచారం ద్వారా కాని, ఏ విధంగా సమాచారం వచ్చినా వెంటనే వీళ్లు నిర్ధారణ చేసి రైతు ఆత్మహత్యగా గుర్తించిన వారికి లక్షన్నర రూపాయల ప్యాకేజ్ ఇచ్చి, అవును ఇది రైతు ఆత్మహత్య అని చెప్పగల్గినటువంటి ★★[*] ఒక్క రాజశేఖర్‌రెడ్డిగారికే ఉంది. అది మీకు చేతనైందా అని అడుగుతున్నాను......

(ప్రతిపక్ష సభ్యులందరూ అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఆ పదాన్ని రికార్డుల నుండి తొలగిస్తున్నాను.

మ . 12 . 30

(ఇంటరప్షన్స్)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ఆ పదం రికార్డు నుండి తొలగిస్తానని చెప్పాను . మినిస్టరుగారు కూర్చున్నారు . మళ్లీ ఇంకేమి మాట్లాడుతారు ?

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : ఏమో, అంత మంచిభాష నాకు రాదు . నేను పల్లెటూరి వాడిని . ఏదో మాట్లాడనివ్వండి . వీళ్లు అధికారంలో ఉన్నపుడు 2004 లో 1000 రైతు ఆత్మహత్యలు జరిగాయంటే ............

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : సభలో అటువంటి పదం వాడకూడదు . అది రికార్డు నుండి తొలగిస్తున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : నేను ఏ పదం వాడినా , ఆ ధైర్యం మా ముఖ్యమంత్రికి ఉందని అన్నానుగానీ, మీకు లేదని అనను . గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటారు . చివరకు ఆత్మహత్యల సంఖ్య బయటకు రాకుండా తొక్కిపెట్టిన చరిత్ర . 2004 లో 1000 పైన ఉంటే మొత్తం 9 సంవత్సరాలలో 10 వేలకు పైన జరిగివుంటాయి . కనీసం రికార్డులు, ఎవిడెన్స్ లేకుండా చేసి ఈ రోజు వారికి అడ్డంపడ్డారు . ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నా కూడా రికార్డు లేదు . సోనియాగాంధీగారిని మా జిల్లాకు పిలిపించాము . మేము ప్రతిపక్షంలో ఉన్నపుడు వాళ్లు గుర్తించకపోతే మేము పార్టీ నుండి విరాళాలు సేకరించి, భిక్షాటనం సేకరించిన మొత్తం రూపాయలు సోనియాగాంధీగారి చేతులమీదుగా 100 కుటుంబాలకు ఇప్పించాము . మేము అధికారంలోకి వచ్చిన తరువాత నుండి కూడా ముందుకువచ్చి రు . 1 . 05 లక్షలు ప్యాకేజ్ ఇవ్వాలని చూస్తే వాళ్లుచేసిన గొప్ప పనేమిటంటే, చివరకు ఎఫ్ ఐ ఆర్‌లు కూడా లేకుండాచేశారు . రికార్డులు లేకుండా

[*] .Expunged as ordered by the Chair

చేశారు . ఆ కుటుంబాలకు నిజంగా ఈ రోజు ఆదుకోవాలని ఉన్నా ఇవిడెన్స్ లేకుండా చేసిన హీనచరిత్ర టిడిపి పార్టీది కాదా, దయచేసి ఆ పాపానికి మీరు ఏవిధంగా పరిహారం చేసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను . ఈ రోజు రైతుల ఆత్మహత్యలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నాము కాబట్టి 1030 నుండి 300 లకు తగ్గింది . అది కూడా మాకు బాధ కలుగుతున్నది .

శ్రీ కె . కళా వెంకట రావు : మేడమ్, పాయింటాఫ్ ఆర్డర్ .

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : మేడమ్, తమద్వారా కళా వెంకట రావుగారిని కోరేది, వారు నోట్ చేసుకుని తిరిగి అడిగితే మేము సమాధానం చెబుతాము . మీ సభ్యులు మాట్లాడేప్పుడు మేము మాట్లాడలేదు . ఇది పద్ధతి కాదు . వారిని నోట్ చేసుకోమనండి . నేను ఈల్డ్ కావడంలేదు . వాళ్లు మళ్లీ ఏమి అడిగినా నేను సమాధానం చెబుతాను . ఎన్నోచర్యలు తీసుకున్నాము కాబట్టి రైతు ఆత్మహత్యలు తగ్గాయి . 1000 నుండి 330 వరకు తెచ్చాము . ఈ సంవత్సరం ఇప్పటివరకు 60 జరిగాయి . ఇది కూడా మాకు బాధ కలుగుతున్నది . మీరు అధికారంలోకి వస్తే రైతు ఆత్మహత్యలు ఉండనే ఉండవు అన్నారు అనవచ్చు . అవును చెప్పకుడదా ? దానిని తప్పు పడతారా ? రైతు ఆత్మహత్యలు జరగకూడదు . రైతు ఆత్మహత్యలు ప్రారంభమయింది గొడ్డువచ్చిన వేళ, పిల్లవచ్చిన వేళ అంటారు, మా దురదృష్టం ఏమిటోగానీ, మీరు పాదంమోపిన తరువాత రైతు ఆత్మహత్యలు ఈ రాష్ట్రంలో ప్రారంభం అయినాయి . ఈ పాపాన్ని మేము ఇంకా మోయడం మా దౌర్భాగ్యం . రాబోయే రోజులలో మాకు ధైర్యం, నమ్మకం ఉంది . ఖచ్చితంగా ఆత్మహత్యలు అపగలుగుతాము .

ఇటీవల వచ్చిన భారీవర్షాల వలన దాదాపు నాలుగు లక్షల హెక్టార్లలో పంట నీట మునిగింది . 13 జిల్లాల్లో ఇది జరిగితే ఇప్పటికే మాకు 10 జిల్లాల కలక్టర్ల నుండి 84 లక్షల 696 హెక్టార్లలో పంట నష్టపోయినట్లుగా నిర్ధారణ చేసి పంపారు . ఇంకా మూడు జిల్లాల్లో అంటే నల్గొండ, వెస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాల నుండి సమాచారం రావలసి ఉంది . ఇప్పటికే రిపోర్టు వచ్చిన జిల్లాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది . మీరు ఉన్నపుడు ఎకరానికి రు . 600 ఇస్తే, దానిని మూడురెట్లు పెంచి రు . 1800 ఎకరాలనికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాము . అంతేకాదు, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఇన్‌స్యూరెన్స్ చేసినపుడు, మొన్ననే కొన్ని జిల్లాల్లో కొంతమంది రైతులు ఇన్‌స్యూరెన్స్ చేసుకున్నారు . వారికి ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు, ఇన్‌స్యూరెన్స్ కూడా వస్తుంది . వాళ్లు ఇన్‌స్యూరెన్స్ చేసిన మొత్తం డబ్బు వస్తుంది . మొన్ననే ఇన్‌స్యూరెన్స్ కంపెనీవారితో గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు . ఇప్పటికే వారికి ప్రత్యామ్నాయ పంటలు పండించుకోడానికి వరి విత్తనాలు సబ్సిడీలో ఇవ్వాలి . గత రెండు సంవత్సరాల నుండి ఆ విధంగానే ఇస్తున్నాము . ఇప్పుడు కూడా సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగింది . నీటిమునిగిన పంట మళ్లీ కోలుకునేదానికి కావలసిన బూస్టర్స్ అమ్మోనియా, పాస్ఫేట్, యూరియా లను కూడా అందుబాటులో ఉంచడం జరిగింది . మొన్న భారీవర్షాతో నష్టపోయిన రైతులకు అన్నివిధాలుగా ఈ ప్రభుత్వం ఆదుకుంటుందనే విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . విత్తనాల గురించి మాట్లాడారు . విత్తనాల గురించి సమస్య లేదు . ఇప్పటికీ అటు ప్రైవేటు వారి ద్వారా గాని, ప్రభుత్వం ద్వారా గానీ కావలసిన విత్తనాలు ఇవ్వడం జరిగింది . మీరు ఇస్తున్న కేవలం 18, 19 శాతం సీడ్ రీప్లేస్‌మెంట్ నేటితో ఇది 57 శాతానికి వచ్చింది . వచ్చే రెండు సంవత్సరాలలో నూటికి నూరుశాతం సీడ్

రీప్లేస్‌మెంట్ జరగాలని ముఖ్యమంత్రిగారు డైరెక్షన్ ఇచ్చారు . ఆ ప్రయత్నం చేస్తున్నాము . ముఖ్యంగా మెట్టప్రాంతాలలో పండించే పంటలకు పెద్దఎత్తున సబ్సిడీ ఇస్తున్నాము . ఇప్పటికే 11 లక్షల క్వింటాళ్ల విత్తనాలు సబ్సిడీతో ఇచ్చాము . ఈ సీడ్ కూడా గతంలోవలే కాకుండా, గర్వంగా చెప్పగలిగేది నకిలీ విత్తనాల బెడద గణనీయంగా తగ్గింది . ప్రభుత్వం ఖచ్చితంగా వ్యవహరించడంతో పాటు, రైతులలో అవగాహన తీసుకుని వచ్చి మీరు బిల్ తీసుకుంటే, బిల్ ఉంటే పంట నష్టపోతే నష్టపరిహారం ఆ కంపెనీల ద్వారా ఇప్పిస్తామని అంటే చాలామంది రైతులు బిల్లులు పొందుతున్నారు కాబట్టి గణనీయంగా తగ్గింది . ఈ సంవత్సరం నుండి బిటి – 2 పత్తి విత్తనం రు . 750 లకే అందుబాటులోకి వచ్చిన విషయం ఈ సదర్భంగా గుర్తుచేస్తున్నాను . గౌరవసభ్యులు వెంకట రెడ్డిగారు మాట్లాడుతూ, హైబ్రీడ్ మొక్కజొన్న వేసి రైతులు నష్టపోయారని అన్నారు . తప్పకుండా ఆ విషయంగా అధికారులను పంపి, వెరిఫై చేయించి, బిల్లులు ప్రొడ్యూస్ చేస్తే నష్టం జరిగిన రైతులకు తప్పకుండా పరిహారం ఇప్పిస్తామనే విషయం ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను .

ఫెర్టిలైజర్‌కు సంబంధించి ఒకసారి గమనించితే, పోయిన సంవత్సరానికి, ఈ సంవత్సరానికి సల్ఫర్ గత సంవత్సరం 80 డాలర్లు ఉండేది . ఈ సంవత్సరం 850 డాలర్లు ఉన్నాకూడా భారతప్రభుత్వం భరిస్తున్నది . రాక్ సల్ఫేట్ గత సంవత్సరం 58 డాలర్లుగా ఉంటే, ఈ సంవత్సరం 850 డాలర్లుగా పెరిగింది .

మ.12.40

ఫాస్ఫరిక్ యాసిడ్ పోయిన సంవత్సరం ఒక మెట్రిక్ టన్నుకు 566 డాలర్లు వుండేది. ఈ సంవత్సరం అది 2200 డాలర్లు అయింది. యూరియా ఒక మెట్రిక్ టన్నుకు గత సంవత్సరం 320 డాలర్లు వుంటే, ఈ సంవత్సరం అది 780 డాలర్లు అయింది. డిఎపి ఇంతకు ముందు 320 డాలర్లు వుంటే ఈ సంవత్సరం 1300 డాలర్లు అయింది. దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

మనం దిగుమతి చేసుకుంటున్న ముడిసరుకుల మీద రేట్లు ఇంత పెరిగినా, పోయిన 4 ఏళ్ల క్రితం రు.15000 కోట్లు భారత ప్రభుత్వం మీద సబ్సిడీ భారం వుంటే ఈ ముడిసరుకులు పెరగడం వల్ల ఈ రోజు అది రు.1.20 లక్షల కోట్లు అయింది. It may go even up to Rs.1,30,000 crores అయినా we are grateful ఒక రైతుగా నేను కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతతో వుండవలసిన అవసరం వుంది. కారణం, రు.15000 కోట్లు వుండే సబ్సిడీ భారం రు.1.20 లక్షల కోట్లకు పెరిగినా కేంద్ర ప్రభుత్వం రైతు మీద ఒక్క రూపాయి కూడా భారం వేయలేదు.

అదే విధంగా 2003-04 లో 50 కిలోల డిఎపి బస్తామీద వుండే సబ్సిడీ భారం రు.210 వుంటే, ఈ సంవత్సరం అది రు.2027 అయింది. 50 కిలోల బస్తా మీద భారత ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ భారం . రు.210 ఎక్కడ, రు.2027 ఎక్కడ. ఎంఒపి కేవలం రు.136 సబ్సిడీ వుంటే అది ఇపుడు రు.938 అయింది. యూరియా విషయానికి వస్తే, బస్తా మీద గతంలో రు.600 సబ్సిడీ వుంటే, ప్రస్తుతం అది రు.1500 అయింది. 20:20:13 కాంప్లెక్స్‌లు ఆనాడు ఒక బస్తా మీద రు.102 సబ్సిడీని ప్రభుత్వం భరిస్తూ వుంటే ఈనాడు ప్రభుత్వం రు.1552 సబ్సిడీని భరిస్తోంది. దయచేసి గుర్తు పెట్టుకోమని కోరుతున్నాను.

మీకు గుర్తుందో లేదో, భారతీయ జనతా పార్టీ వారు, వీరు, కేంద్రంలో కలసి వుండే వారు ఆ రోజు. అప్పుడు, అంటే 2002 సంవత్సరంలో, ఈ సబ్సిడీ భారం చాలా నామినల్‌గా కేవలం 15, 20 శాతం మాత్రమే వుండేది, అది ఈ రోజున 200 నుంచి 800 శాతం వరకూ పెరిగింది. ఆ రోజున 15 నుంచి 20 శాతం మాత్రం పెరిగినపుడే కేంద్ర ప్రభుత్వం భరించలేదు. వారు సబ్సిడీ భరించకుండా పెరిగిన ఆ ధరను, దిగుమతి చేసుకున్న ధర ఏదైతే వుందో, దానిని మొత్తం రైతు నెత్తి మీద మోపారు. నేను మిమ్మల్ని తప్పు పట్టడం కాదు కాని, అది వాస్తవం.

15 శాతం కూడా మీరు భరించలేకపోయారు. అటువంటిది మేము ఈ ఏడు రు.15000 కోట్ల నుంచి రు.1.30 లక్షల కోట్ల వరకూ సబ్సిడీ భారం పెరిగినా మేము ధరను పెంచలేదు. పెంచకపోగా, కాంప్లెక్స్ ఎరువుల ధరను ఈ సంవత్సరం తగ్గించిన ఘన కీర్తి కేంద్ర ప్రభుత్వానిది. మన ప్రధాని డా. మన్మోహన్ సింగ్ గారికీ, సోనియా గాంధీ గారికీ మేమందరమూ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపవలసిన అవసరం ఎంతైనా వుంది ఈ రాష్ట్ర రైతాంగం తరపున.

2003-04 సంవత్సరంలో మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం వారు ఇచ్చిన సబ్సిడీ భారం రు.1955 కోట్లు కాగా, అది ఈ సంవత్సరం రు.12750 కోట్లు సబ్సిడీ భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరించబోతోందనే విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మీరు వినాలి, అర్థం చేసుకోవాలి, రైతాంగం తెలుసుకోవాలి. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. మీ ప్రభుత్వం వున్నపుడు - సారీ, మీ ప్రభుత్వం మాత్రమే కాదు, గత 60 సంవత్సరాల నుంచీ మీరు ఎప్పుడు తీసుకున్నా, ఎరువుల మీద కేంద్ర ప్రభుత్వం 4 శాతానికి మించి బడ్జెట్‌లో ఎప్పుడూ కూడా సబ్సిడీని భరించిన సందర్భాలు లేవు. కాని ఈ సంవత్సరం దాదాపుగా 20 శాతానికి పైన - రు.6 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ అయితే సుమారు రు.1.30 లక్షల కోట్ల మొత్తం అంటే దాదాపుగా 20 నుంచి 25 శాతం సబ్సిడీ ఒక్క ఎరువుల మీదనే కేంద్ర ప్రభుత్వం భరిస్తోంది.

నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఇబ్బంది అవుతోంది, ఈ ధరలు పెరుగుతున్నాయని మాకు బాగా తెలుసు. అందుకోసం మార్చిలోనే గౌరవ ముఖ్యమంత్రి గారు మార్క్‌ఫెడ్ సంస్థను సుమారు రు.500 కోట్లను లోన్‌గా తీసుకోమని అన్నాము. ఆ లోన్ మీద సబ్సిడీ దాదాపుగా రు.50 కోట్లు అవుతుంది. దానిని మేము భరించడానికి ఒప్పుకున్నాము. రవాణా ఖర్చు రు.45 కోట్ల అవుతుంది. దానిని కూడా మేము భరించడానికి క్యాబినెట్‌లో తీర్మానం చేసాము. మార్క్‌ఫెడ్ ఈ ఎరువులు సేకరించి సరఫరా చేయడానికి దాదాపుగా రు.100 కోట్లు భారాన్ని భరించి, మార్క్‌ఫెడ్‌ను ముందుకు దింపడం ద్వారా ఎక్కడెక్కడ ఎరువులు వున్నాయో వాటిని వారు ముందరే సమీకరించారు.

నేను ఎందుకు ఈ మాట చెబుతున్నానంటే, ఈ రోజు ఇతర రాష్ట్రాలలో పరిస్థితి చాలా భయంకరంగా వుంది. ఎరువులు అనేటటువంటివి చాలా కష్టతరంగా మారిపోయాయి. ఒక్క మధ్యప్రదేశ్, పంజాబ్ వంటి రాష్ట్రాలు, మన రాష్ట్రంతోపాటుగా మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులను ముందరే ప్రొక్యూర్ చేసుకున్నారు కాబట్టి మనం మాత్రం కొంత సేఫ్ జోన్‌లో వున్నాము.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మేడమ్, మంత్రి గారు చెప్పేది అవాస్తవం, తప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ఎందుకంటే నేను పదే పదే చెబుతున్నది ఒకే మాట. కేంద్ర ప్రభుత్వం ఇంత భారమైనా, ఇంత కష్టమైనా మన రాష్ట్ర అవసరాలకు సరిపడినన్ని ఎరువులను వారు ఇవ్వడానికి ఒప్పుకున్నారు.

( తిరిగి అంతరాయం )

దయచేసి నేను చెప్పేది వినండి. నేను ఆనాడూ, ఈనాడూ I stand by my word. కేంద్ర ప్రభుత్వం ఇంత భారం పెరిగినా, ఈ రోజు మన రాష్ట్రానికి అవసరం వున్న ఎరువులను ఇస్తున్నది. We are grateful to the Government of India. 2008 ఖరీఫ్ నాటికి మనకు 32.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కావాలి. ఇప్పటికి 23.34 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు మన రాష్ట్రానికి వచ్చాయి.

మ.12.50

మరొక 8.23 లక్షల మెట్రిక్ టన్నులు సెప్టెంబర్‌లో అవసరం ఉంది, వస్తుంది. గత సంవత్సరం ఇదే ఆగష్టు ఆఖరునాటికి 19.92 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వస్తే ఇప్పటికే 23 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వచ్చాయి. ఈ రోజు ఎరువుల వాడకం ఎలా పెరిగిందో ఒక్కసారి అర్థం చేసుకోవాలి. 2003-04లో సంవత్సరానికి పూర్తిగా 39.74 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వాడితే గత సంవత్సరం 53.55 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఈ రాష్ట్రంలో వాడాము. ఈ సంవత్సరం 70 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని భారత ప్రభుత్వాన్ని కోరాము. వారు ఇవ్వడానికి ఒప్పుకున్నారని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఈ ఎరువులు వస్తున్నాయి కానీ, ఇది కొద్దిగా ఆలస్యం అవుతోంది. కొన్ని చోట్ల మొదట కొంత తెలంగాణాలో కొన్ని జిల్లాల్లో సమస్య వచ్చింది. ఈ రోజు అక్కడ పరిష్కారం అయింది. గుంటూరు, కర్నూలు ఇటువంటి ఒకటి, రెండు జిల్లాల్లో సమస్య ఉంది. జూలై నెలలో 21వ తేదీ నుండి ఆగష్టు మొదటి వారం వరకూ ర్యాక్స్ మూమెంట్ కొంచెం సమస్య అయింది.కొన్ని వెజెల్స్ ఏవో ఇంపోర్ట్ చేసుకుంటున్నామో దానికి , ఈ సబ్సిడీ బాగా పెరగడం జరిగింది. అందుకు ఆలస్యం కావడం అది క్లియరైన తరువాత రావడం, దాని వల్ల ఈ రవాణాలో ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. ఈ వైఫల్యాలు ఒక ఊరు కాదు, రెండు ఊర్లు కాదు. ఏ ఒక్క రైతు ఈ రాష్ట్రంలో ఎరువులు సమయానికి రాలేదన్నా వెళ్లినప్పుడు దొరకలేదని అన్నా దానిని మరొకరి మీద తప్పు వేసి ఈ రోజు మాట్లాడే స్థితిలో లేము. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది వచ్చినా ఆ శాఖకు ముఖ్యమంత్రిగారు నన్ను ఉంచారు. కాబట్టి దీనికి సంబంధించి, ఏ ఒక్క రైతుకు ఇబ్బంది వచ్చినా ఆ బాధ్యత నాదిఅని ఒప్పుకోడానికి మీ ముందు ఉన్నాను. ఏ రోజుకు ఆ రోజు మానిటరి చేస్తున్నాము. ఎక్కడ ఏ తప్పు జరిగినా ఏ ఒక్క రైతుకు ఎరువు లేకపోయినా నూటికి నూరు పాళ్లు బాధ్యత నాదేఅయి ఉంటుందని ఒప్పుకుంటాను. ఈ రోజు అక్కడక్కడా కొన్ని సమస్యలున్నాయి. వాటిని తప్పకుండా పరిష్కారం చేస్తాము. ఏ రోజుకు ఆ రోజు మానిటర్ చేస్తున్నాము. ఇప్పటికే ముఖ్యమంత్రి పలు దఫాలుగా ప్రధానమంత్రిగారితో , పాశ్వాన్‌గారితో, రైల్వే అధికారులతోనూ మాట్లాడారు. నన్ను కూడా పంపించారు. నేనూ మాట్లాడాను. ఇస్తున్నారు, చేస్తున్నారు. చివరకు కొన్ని జిల్లాలకు సీనియర్ ఐఏఎస్., అధికారులను అక్కడ పెట్టడం జరిగింది. అంతేకాకుండా ముగ్గురు సీనియర్ రైల్వే అధికారులను ఈ ర్యాక్స్ అన్నీ చుసుకోడానికి పోస్ట్ చేయడం జరిగింది. ఆగష్టు నెలకు మరొక 20 ర్యాక్స్ రావలసి ఉంది. ఆలస్యం అవుతోంది. పన్నెండున్నర ర్యాక్స్ ఇప్పటికే ట్రాన్స్‌పోర్ట్‌లో ఉంది. ఆగష్టుకి

రావలసి ఉంది. మిగిలిన 8 ర్యాక్స్‌లో ఈ నాడు లోడింగ్ అవుతోంది. ఆగష్టులో రావలసినది కొంత ఆలస్యం అవుతుంది. దయచేసి ఆ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ఒక ర్యాక్ అంటే 2,500 మెట్రిక్ టన్నులు. మరో 20,000 మెట్రిక్ టన్నులు లారీలో ట్రాన్స్‌పోర్ట్‌లో ఉన్నాయి. తప్పకుండా మరొక నాలుగైదు రోజులలో ఇవ్వడం ద్వారా కొంత సమస్య పరిష్కారం అవుతుంది. ఎరువులు కొద్దిగా ఆలస్యం కావడంతో కొంత ఇబ్బంది అయింది. దయచేసి ఎక్కడయినా ఏ ఒక రైతుకి ఇబ్బంది అయినా దయచేసి మన్నించాలని కోరుతున్నాను. రైతు ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారిది. ఈ ప్రభుత్వానికి వారితో నేరుగా సంబంధం ఉంది. మళ్లీ ఎవరూ దీనికి దళారులు అవసరం లేదని ఖచ్చితంగా చెబుతున్నాను. ఇంత జరిగినా కొన్ని లోపాలు ఉన్నాయి. ఒప్పుకోవాలి. ఈ రోజు ఈ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో కొన్ని లోపాలు ఉన్నాయి. కాదని చెప్పము. ఈ లోపాలు సవరించడానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాము. అందులో భాగమే ఇది. సీనియర్ ఐఏఎస్., కలెక్టర్లకు నేరుగా అప్పచెప్పడం. ఈ రోజు కోఆపరేటివ్ బ్యాంకులు, సొసైటీలను నేరుగా ఈ డిస్ట్రిబ్యూషన్‌లో ఉంచడం, విజిలెన్స్‌కి చెప్పి చాలా పెద్ద ఎత్తున దాడులు నిర్వహించడం జరిగింది. ఇప్పటికి 38 లైసెన్సులు సస్పెండ్ చేశాము. 28 మందిని అరెస్ట్ చేశాము. 59 క్రిమినల్ కేసులు, మిగిలిన కేసులు పెట్టడం జరిగింది. నేను గౌరవ సభ్యులు అందరిని కోరేదేమంటే, ఈ సరఫరాలో ఎక్కడయినా ఏదయినా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకొని రమ్మనమనండి. ఎక్కడయినా ఏదయినా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురమ్మనమనండి తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. ఈ రోజు గౌరవసభ్యులు రాజేందర్‌గారు ఒక కేసు గురించి చెప్పారు. నేను కోరేదేమంటే, ఇది నిజంగా ఎరువులకు సంబంధించిన కేసా. ఈ సిడి చూడమనండి . ఎరువులకు సంబంధించి అయితే ఈ రోజు కేసు ఉపసంహరించుకుంటామని సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ విధమైన కేసు సభాధ్యక్షులుగా నా చేతికి పంపించారు. నేనూ సి.డిని తెప్పించాను. దీనిని చూసిన తరువాత వారు దానికి కన్విన్స్ అయితే దయచేసి దీనికి సంబంధించి సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఏది ఏమయినా, పోయిన సంవత్సరం కూడా తెలుగుదేశం పార్టీ పెద్దలు ఇదే విషయంలో చర్చ చేశారు. రబీలో ఎరువులు ఇవ్వడం లేదని వ్యవసాయ శాఖామంత్రిని రాజీనామా చేయాలని అడిగారు. నేను ఒక్కటే కోరుతున్నాను. 2000-01 పెస్ట్ ఇయర్. 160 లక్షల మెట్రిక్ టన్నులు 9 సంవత్సరాల్లో ఇచ్చారు. మేము పోయిన సంవత్సరం ఎరువులు ఇవ్వలేదని వారు చెప్పినట్లు అంటే, 197 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు ఏ విధంగా పండించగలిగాము? మా ప్రొడక్టివిటి పెరగలేదంటున్నారు. జలయజ్ఞంలో నీరు ఇవ్వడం లేదన్నారు. ఏ విధంగా 197 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాన్ని పండించగలిగాము. ప్రొడక్టివిటి పెరగలే దన్నారు. వీరంటారు, ఏయ్, మీరు 186 లక్షల మెట్రిక్ టన్నులు పండిస్తామన్నారు. మరి రు.197 లక్షల మెట్రిక్ టన్నులు ఏ విధంగా పండించారని ఈ రోజు మమ్ములను తప్పు పట్టేస్థాయికి వచ్చారంటే, వారిలో ఉన్న అక్కసు ఒక్కసారి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మేము ఎక్కువ పండిస్తే వారు జీర్ణించుకోలేరు. సంతోషంగా ఉండలేరు. ఎరువులకు సంబంధించి ఉన్న లోపాలు సవరించడానికి మేము తయారుగా ఉన్నాము. ఎవరు ఎంత పెద్ద వారు తప్పు చేసినా చర్యలు తీసుకోవడానికి తయారుగా ఉన్నాము. వారిని సహకరించమనండి. దయచేసి వీరికి ఎక్కడా ఇష్యూస్ దొరకలేదు. దొరికింది ఏదో ఒకటి తీసుకొని, దానిని అడ్డం పెట్టుకొని ఇలా చేస్తున్నారు. ఏట్లో కొట్టుకుపోయే వారికి ఒక గడ్డిపోచ దొరికితేచాలు, ఇదే మహా వృక్షమని పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తారు. ఈ ఎరువుల సమస్య ఉంది, సమస్య లేదని చెప్పాను. ఈ సమస్య ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తే అంతకన్నా హీనమైనది లేదు. ఉన్న 46లో 10 మంది కూడా మిగలరని మనవిచేస్తున్నాను.

మ. 1.00

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి(కం. ) ః మరొక విషయం అధ్యక్షా................

(నీకు సీటే లేదు అని తెలుగుదేశంపక్షం వైపు నుంచి వినిపించింది.)

మా పార్టీ, మా ముఖ్యమంత్రి గారు ఇస్తారు. నేను గెలుస్తాను. Take a challenge........ మీరే చెప్పండి. ఏ కాన్స్టిట్యుయన్సీ నుంచి పోటీ చేయాలో చెప్పండి. అక్కణ్ణుంచే పోటీ చేస్తాను. మీకు చేతనైతే నా పై పోటీ చేసి గెలవండి.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం )

మీరు నిన్న గాక మొన్న వచ్చారు. కూర్చోండి. కచ్చితంగా వచ్చే అసెంబ్లీకి వచ్చి తీరతాను.......అధ్యక్షా, ఈ రుణ విముక్తి లోన్ వెయివర్ గురించి నేను ఒకటే అడుగుతున్నాను. ఏవో తప్పులు పడుతున్నారు. చాలా తప్పులు పడుతున్నారు. లోన్ వెయివర్ అనేది ఎవరికీ ఉపయోగం లేదని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. రెండు చేతులు జోడించి అడుగుతున్నాను. దయచేసి చెప్పండి సార్...... తొమ్మిది సంవత్సరాల మీ పరిపాలనలో రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలు కరువు సార్...... మా అనంతపురం లాంటి జిల్లాలో ఏడు సంవత్సరాలు కరువు సార్...... అను నిత్యం ఈ జిల్లా తల్లడిల్లిపోయింది. మిమ్మల్ని ఒకటే అడుగుతున్నాను. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ నాలుగేళ్లలో సంతృప్తిగా పంటలు వచ్చాయి. ఏదో అనంతపురం లాంటి ఒకటి, రెండు జిల్లాలలో తప్ప రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరాల్లో పంటలు బాగా వచ్చాయి. గతంలో కంటే రైతు పరిస్థితి మెరుగైంది. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా కచ్చితంగా మెరుగైంది. నేను ఒక మంత్రిగా చెప్పడం లేదు. ఒక రైతుగా చెబుతున్నాను. గతంలో కంటే మెరుగైంది. నేనడుగుతున్నాను. తొమ్మిది సంవత్సరాల్లో సగం కరువు సంవత్సరాలుగా వుంటే మీరు అప్పుల రద్దు గురించి ఎందుకు ఆలోచన చేయలేదు? ఆ ఆలోచన మీకు ఎందుకు రాలేదు? కమర్షియల్ బ్యాంకులు పక్కన పెట్టండి కనీసం సహకార బ్యాంకుల అప్పులైనా రద్దు చేయాలన్న ఆలోచన ఎందుకు రాలేదు?

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం )

అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. పోనీ అప్పుల రద్దు వద్దు. నాలుగేళ్లు కరువుతో వుంటే సంవత్సరంలో కేవలం 107 లక్షల మెట్రిక్‌టన్నుల ఆహారధాన్యాలు మాత్రమే పండించిన నికృష్టమైన సంవత్సరంలోనైనా మీరు ఆ ఆలోచన ఎందుకు చేయలేదు? వద్దులే. కనీసం వడ్డీ మాఫీ అయినా చేయాలన్న ఆలోచన వచ్చిందా మీకు?

(చేశాం అని తెలుగుదేశం పక్షం వైపు నుంచి వినిపించింది)

అది కూడా వద్దు . 14 శాతం వున్న వడ్డీని కనీసం తగ్గించడానికి ప్రయత్నం చేశారా? ఆ రోజు ప్రతిపక్షనాయకులుగా వున్న డాక్టర్‌రాజశేఖర రెడ్డి గారు అక్కడ నుంచి మాట్లాడుతూ “అయ్యా ముఖ్యమంత్రి గారూ, చంద్రబాబు నాయుడు గారూ, ఈ రోజున రైతులకు అప్పు కావాలంటే చెల్లించాల్సిన వడ్డీ 14, 15 శాతముంది. కాని ధనికులు బెంజ్‌కారు కొనాలంటే చెల్లించే వడ్డీ మూడు శాతమే వుంది. కనీసం రైతు చెల్లించాల్సిన వడ్డీని తగ్గించండి” అని అడిగితే మీరు కనీసం తగ్గించే ప్రయత్నమైనా చేశారా?

గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ప్రపోజల్ పెట్టారు. వారు పెట్టిన ప్రపోజల్ ఏమిటంటేఈ రోజున రాష్ట్రంలో వున్న ఒక కోటి 15 లక్షల రైతు కుటుంబాలకు, అలాగేభారత దేశంలో వున్న 12 కోట్ల రైతు కుటుంబాలకు, వారు అప్పు పొందినా, పొందకపోయినా , కేవలం అప్పు పొందని వాళ్లకు కూడా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించి ఒక్కో రైతుకు వాళ్ల బ్యాంక్ అకౌంట్‌లో రు. 15 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం కూడా కలిపి వాళ్ల

అకౌంట్‌లో డబ్బు వేద్దామనే ప్రతిపాదన పెడితే మీరు ఎందుకు వ్యతిరేకించారో నాకు అర్థం కాలేదు. కాని వారన్నారు మేం అధికారంలోకి వస్తే సహకార బ్యాంకుల అప్పులు రద్దు చేస్తామన్నారు. వారి ఆలోచన చూడండి. మొత్తం రైతుల గురించి ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తే ఇతనంటారు. ...... నేను ప్రభుత్వంలోకి వస్తే సహకార బ్యాంకుల అప్పుల రద్దు అంటారు. కొంత కాలం తరువాత కేంద్ర ప్రభుత్వాన్నిముఖ్యమంత్రి గారు ఒప్పించి రద్దు చేయిస్తే వారంటారు. అది మా ఘనత అని. ఎక్కడయ్యా మీ ఘనత? మా ఊర్లో ఒకడున్నాడు. ఎంఆర్‌ఒ ఆఫీసు, ఎమ్‌డిఒ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఏమేమి జరుగుతుందో తెలుసుకొని వచ్చి చెబుతాడు. ఆ విధంగా చెప్పి నూరో, ఇన్నూరో వాళ్ల దగ్గర్నుంచి కొట్టడానికి ప్రయత్నం చేస్తాడు. ఆ విధంగా వుంది మీ పద్ధతి. ప్రధాన మంత్రి గారు ఇక్కడికి వచ్చినప్పుడు జూబిలీ హాలులో మాట్లాడుతూ మీరు ఎన్నో రకాల సహాయాలు చేస్తున్నారు.

భారతదేశంలోనే ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగా చేస్తోంది. మేలైన పని చేస్తోంది. కేంద్రంలో కూడా ఏవిధమైన చర్యలు తీసుకుంటే వారి పరిస్థితి మరింత బాగుపడుతుందో మాకు సలహా ఇవ్వమని కోరారు. అప్పుడు ముఖ్యమంత్రిగారన్నారు. మీసహకారం వల్ల మేం చాలా చర్యలు తీసుకుంటున్నాము. కేంద్రం కూడా చాలా చర్యలు తీసుకుంటున్నది. అందరు రైతులకు మీరు అప్పులిప్పించే ప్రయత్నం చేస్తున్నారు. వడ్డీలు తగ్గించారు బాగానే వుంది. కాని ఈ రోజున రైతులు తమ అప్పు భారం నుంచి ఒక్కసారైనా తగ్గించాలని కోరుతున్నారంటే అప్పుడు ఆయన దానికి ప్రపోజల్‌పంపమన్నారు. అది తెలుసుకున్న వీళ్లు సహకార బ్యాంకుల అప్పులు రద్దు చేస్తామని చెప్పారు.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి ఆహా ఓహో అని వినిపించింది. )

మీరు అధికారంలోకి వస్తే అన్ని బ్యాంకుల అప్పుల్ని రద్దు చేస్తామని అన్నారా ? మీరు అనలేదు. సహకార బ్యాంకుల అప్పుల్ని మాత్రమే రద్దు చేస్తామన్నారు మీరు. అవునా కాదా? మీరు చెప్పండి. అక్కడ కేంద్ర ప్రభుత్వం ఎంతో పెద్దయెత్తున దాదాపు రు. 70 వేల కోట్ల ప్యాకేజీ ఇస్తామంటే అప్పుడు వీళ్లు లేదు లేదు ఇది కాదు మేం అధికారంలోకి వస్తే అందరికీ అన్నీ రద్దు చేస్తామన్నారు. అధ్యక్షా, ఇంకొకటి ఈ మధ్య కాలంలో అన్నీ ఉచితం అంటున్నారు. ఇందాక మా రోశయ్య గారు ఆయన మనసులో మాట చదివారు. 15 రోజుల క్రితం బ్యాక్‌వర్డ్ క్లాసెస్ సదస్సులో పెద్దలు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ..... బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారిపై అతని హృదయం ఎంత కరిగిపోయిందంటే ...... వారన్నారు ....... బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారు తీసుకున్నప్రైవేట్ లోన్స్ కూడా నేను అధికారంలోకి వస్తే రద్దు చేస్తానన్నారు. You are great sir.

**ము.**1.10

Backward Classes కు చెందిన వాళ్లు తీసుకున్న ప్రైవేటు అప్పులన్నింటినీ రద్దు చేస్తామన్నారు.

(ఈ దశలో – మేము అనలేదు, మేము అనలేదు – అని టిడిపి సభ్యులు అన్నారు. )

అన్ని హామీలు ఇచ్చేశారు. ఏదైనా ఒక మంచిని అభినందించడం చేతకాకపోతే, కనీసం మౌనంగానైనా ఉండవలసిన అవసరం వుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బృహత్తర కార్యక్రమమైన రుణ మాఫీ పథకం క్రింద 63.40 లక్షల మంది రైతులకు రూ. 11354 కోట్ల రుణాలను రద్దు చేయడం జరిగింది. ఎంతో పారదర్శకంగా, ప్రతి మండల కేంద్రానికి రైతులను సగౌరవంగా పిలిపించి వారందరికీ రుణ విముక్తి పత్రాలను ఇవ్వడం జరిగింది. మీ పార్టీ వాళ్లు కూడా కొన్ని చోట్ల పార్టిసిపేట్ చేశారు. రుణాలు ఎగ్గొట్టే లక్షణాలు తెలుగుదేశం పార్టీ వాళ్లకే ఎక్కువ . ఈ పథకం ద్వారా ఎక్కువ లబ్ధి పొందిన వారిలో తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు కూడా ఉన్నారు. ఆరోజు మేము కరెంటు బకాయిలను రద్దు చేసినపుడు కూడా మీవాళ్లే ఎక్కువ లబ్ధి పొందారు. తీసుకున్న రుణాలు ఎగ్గొట్టే లక్షణాలు మీకే ఎక్కువ . ఈరోజు కూడా మీరే ఎక్కువ లబ్ధి

పొందారు.  నేను అడుగుతున్నాను, మన దేశంలో వున్న 28 రాష్ట్రాలలో  ఏ రాష్ట్రంలోనైనా  కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బును మినహాయిస్తే,  అదనంగా ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా  రైతులకు ఒక్క చిల్లి గవ్వయినా ఇచ్చిందా? ఈ ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఆవిధంగా ఇవ్వడం జరిగింది.  ముఖ్యమంత్రిగారు ముందే చెప్పారు. అయ్యా, దేవీలాల్‌గారు రైతు రుణ విముక్తి పథకం ప్రకటించినప్పుడు గానీ, రెండేళ్ల క్రితం  మన్మోహన్ సింగ్‌గారు  వడ్డీ మాఫీ చేసినపుడు గానీ, ఎవరైతే సక్రమంగా కట్టలేదో వారికి లాభం జరిగింది,  సక్రమంగా చెల్లించిన రైతు ప్రతిసారీ పీనలైజ్ అవుతున్నాడు, అది సరైనది కాదు, అందుకే అటువంటి రైతుల అప్పుల భారాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు.  ఆర్థిక పరిపుష్టి  ఈనాడు లేకపోయినా,  సక్రమంగా అప్పులు చెల్లించుకుంటూ వస్తున్న ఒక్కొక్క రైతుకు రూ. 5వేల చొప్పున ..

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు  –  ఆహా, ఓహో అని వ్యంగ్యంగా పదేపదే అన్నారు. )
(ఉత్తర కుమార ప్రగల్భాలు ఎక్కువ అవుతున్నాయి,  అక్కడ రోడ్డుకు మీదకు పోదాం రండి, రైతులు ఎరువులు దొరకక ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుస్తుంది – అని  తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పి. కేశవ్ వ్యాఖ్యానించారు.)

రూ. 5వేలు ప్రతి ఒక్క రైతుకు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు.  అధ్యక్షా,  మొన్ననే ముఖ్యమంత్రిగారు కోప్పడ్డారు, ఏమయ్యా, మీరెందుకు ఇంకా ఇవ్వడం లేదని అడిగారు.  మొన్న రోశయ్యగారి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కూడా జరిగింది.  బ్యాంకర్స్‌ను పిలిపించాం .  మరొక నెల రోజుల టైము కావాలని వారు అడిగారు ఆ వివరాలన్నీ ఇవ్వడానికి.  సెప్టెంబర్‌లో  మూడవ విడత ఇందిరమ్మ సంబరాలు అయిన వెంటనే, అక్టోబరు నెలలో తప్పకుండా ఈ రైతులందరికీ అంటే ఎవరికైతే ఈ కేంద్ర ప్రభుత్వ రుణ విముక్తి పథకం క్రింద ప్రయోజనం చేకూరలేదో  అటువంటి రైతులకు ఖచ్చితంగా  రూ. 5వేల చొప్పున  మళ్లీ మండల కేంద్రాలకు వారిని పిలిపించి ఇవ్వడం జరుగుతుంది.  మీరు కూడా భాగస్వాములుకండి  అని ఈ సందర్భంగా కోరుతున్నాను.  ఈ సంవత్సరమే దాదాపుగా రూ. 20 వేల కోట్ల పంట రుణాలను ఇస్తున్నాం .  మీరు అధికారంలో వున్నపుడు కేవలం రూ. 9వేల కోట్లు మాత్రమే ఇచ్చారు.  ఈ సంవత్సరం రూ. 26వేల కోట్ల టెర్మ్ లోను ఇస్తున్నాం .  మీరు అధికారంలో వున్నపుడు కేవలం  59 లక్షల మంది రైతులకు మాత్రమే రుణాలు ఇప్పించారు.  ఈ సంత్సరం మేము 95 లక్షల మందికి ఇప్పిస్తున్నాం .  వాళ్లందరికీ పావలా వడ్డీతో ..

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః  క్లారిఫికేషన్స్ అడగడానికి మీలో ఒక్కరికే కదా అవకాశం ఇచ్చేది.  మీలో ఒకరికి క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇస్తాను.  వ్యవసాయ శాఖామంత్రిగారు జవాబు చెబుతున్నారు. వారి సమాధానం పూర్తి కాగానే మీరు క్లారిఫికేషన్స్ అడగవచ్చు .  ఎంతమందికి అవకాశం ఇవ్వమంటారు,  45 మంది వుంటే 45 మందికీ క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇవ్వాలా?  ఎవరికో ఒక్కరికే అవకాశం ఇస్తారు.

శ్రీ యన్ . రఘువీరారెడ్డి ః  ఇప్పటికే మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా  పావలా వడ్డీతో సంవత్సరానికి రూ. 10 వేల కోట్లు ఇప్పించి చరిత్ర సృష్టించిన  డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం , మరొక సువర్ణాధ్యాయానికి తెర తీస్తోంది,  పావలా వడ్డీతో  రైతులకు అప్పులు ఇప్పించే కార్యక్రమం  ఈ సంవత్సరం మొదలవుతోంది.  రూ. 20 వేల కోట్ల అప్పులు రైతులకు ఇప్పిస్తున్నాం .  ఏ రాష్ట్రంలోనైనా ఈ విధంగా జరుగుతోందా అని అడుగుతున్నాను.  కొత్తగా మరొక ఐదు లక్షల మంది కౌలు రైతులకు, నాన్

లోనింగ్ ఫార్మర్స్‌కు లోన్స్ ఇప్పించడం జరుగుతుంది. ఈ రుణ విముక్తి వల్ల ఈ సంవత్సరం అప్పులు ఇప్పించడంలో కొంత ఆలస్యం జరిగింది. నిన్న బ్యాంకుల వాళ్లు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నపుడు వాళ్లు ఇచ్చిన డబ్బు కొంచెమైనా, వాళ్లు టార్గెట్ రీచ్ కాలేదు. 70, 80 శాతం కంటె మించి ఇప్పించలేదు. మా టార్గెట్స్ ఎక్కువగా వున్నాయి. అయితే ప్రతి సంవత్సరమూ టార్గెట్స్ అఛీవ్ అవుతూనే వున్నాం . ఈ సంవత్సరం కూడా అఛీవ్ అవుతున్నామని మనవి చేస్తున్నాను. రైతులకు సంబంధించినంత వరకు ఒక్క కూలీ రేట్లు మినహాయిస్తే, మిగిలిన ప్రతి ఒక్కటీ అంతే ఉంచడం లేదా వారి ఖర్చులు తగ్గించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందనే విషయాన్ని వీళ్లందరికీ గుర్తు చేస్తూ, ఇది రైతు ప్రభుత్వం, రైతులకు అంకితమైన ప్రభుత్వం, మీరూ సహకరించండి . ఎరువులకు సంబంధించి మరొకసారి చెబుతున్నాను. ఎరువుల సరఫరాలో కొన్ని లోటుపాట్లున్నాయి. వాటిని నివారించడానికి మీరిచ్చే సలహాలు ఖచ్చితంగా స్వీకరిస్తాం . అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత మళ్లీ మిమ్ములను పిలుస్తాం, మాట్లాడదాం . ఈ ఎరువుల సరఫరాను ఏవిధంగా చేయడానికి ఆస్కారం ఉంటుందో చర్చిద్దాం, అందుకు తప్పకుండా మీ సహకారం తీసుకుంటామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత, అదే మాదిరిగా రైతుల ఇతర సమస్యల మీద మాట్లాడమంటే సంబంధం లేని విషయాలు చెబుతున్నారు. ప్రతిరోజూ వారిని మా భయం వెంటాడుతోంది. అందుకే ఎదురు దాడి చేస్తూ గతంలో ఏమి జరిగిందో చెబుతున్నారు . నాలుగు సంవత్సరాలు అయిపోయింది, ఇంకా గతాన్ని చెప్పి ప్రజలను మభ్యపెట్టలేరు. ఇక ఆరోజులు పోయాయి. మీరు ఏమి చేశారో మీ చరిత్ర చెప్పుకుంటే ప్రజలు మిమ్ములను నమ్ముతారో లేదో తెలియదు గానీ, ప్రతిరోజు మమ్ములను విమర్శిస్తే మాత్రం నమ్మరు. ఈరోజు ఎరువుల విషయం రకరకాలుగా మాట్లాడారు. ఒకవైపు రోశయ్యగారు మాట్లాడుతారు, ఎరువుల కొరత ప్రతిపక్షాల సృష్టేనని ఆయన మాట్లాడుతారు. అసలు ఈ రాష్ట్రంలో ఎరువుల కొరతే లేదని రఘువీరారెడ్డిగారు మాట్లాడుతారు. ఈ అసెంబ్లీలో ఎప్పుడూ అసత్యాలు చెప్పడంలో ఎవరైనా మొదటి స్థానంలో వున్నారంటే, అది రఘువీరారెడ్డిగారే . అన్నీ అబద్ధాలే చెబుతారు. నోరు తెరిస్తే అసత్యాలు తప్ప మరొకటి లేదు. ఇంకొక ప్రక్క ముఖ్యమంత్రిగారు మాట్లాడుతారు, ఈ రాష్ట్రంలో రసాయనిక ఎరువుల కొరతే లేదని మాట్లాడుతారు. ఎరువుల కొరత లేదు, అవసరమైన నిల్వలు అందుబాటులో వుంటున్నందున రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అంటున్నారు. ఇప్పుడు ఈయన అంటున్నారు, ర్యాక్స్‌లో వున్నాయి, వస్తున్నాయని. ఎక్కడో గోడౌన్స్‌లో వున్నాయి, ఇప్పుడు వస్తున్నాయని ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. అసలు మీకు సబ్జెక్టు మీద అవగాహన వుందా మీకు సీరియస్‌నెస్ వుందా అని అడుగుతున్నాను. మీచేతకాని తనంతో రైతులు ఈరోజు రాష్ట్రంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎంత ఇబ్బంది పడుతున్నారంటే, సకాలంలో ఎరువులు ఇవ్వలేకపోవడం వల్ల ఈరోజు రాష్ట్రంలో 20 నుంచి 30 శాతం ప్రొడక్షన్ తగ్గిపోయే పరిస్థితి వచ్చింది. అది మీరు కట్టిస్తారా అని అడుగుతున్నాను. ఎరువులు ఇంట్లో పెట్టుకుని ఎప్పుడో తినడానికి కాదు, అవి ఆహారధాన్యాలు కావు, అసరమైన సమయంలో ఎరువులు వేస్తేనే పంటలు వస్తాయి. ముఖ్యమంత్రిగారు నవ్వుతున్నారు.

ముఖ్యమంత్రిగారు నవ్వుతారు. వ్యవసాయ శాఖామంత్రి ఇంకోపక్క మాట్లాడుతున్నారు. ప్రతి రోజూ రైతు వ్యవసాయం చేసుకోకుండా రోడ్ల మీదకు వెళ్లి ఎక్కడ లారీ కనిపిస్తే, ఎక్కడ గోడౌన్ కనిపిస్తే అక్కడ పడిగాపులు కాస్తున్నారు. అటువంటి రైతులమీద పోలీసులు లాఠీ చార్జ్ చేస్తున్నారు, తప్పుడు కేసులు బనాయించడం అనునిత్యం రాష్ట్రమంతటా జరుగుతున్నది. ఇప్పుడు కూడా మంత్రిగారు మాట్లాడుతూ మూడు జిల్లాల్లో మాత్రమే ఎరువుల కొరత ఉందన్నారు. ఇంకోపక్క తెలుగుదేశం పార్టీ గతంలో ఏమీ చేయలేదంటున్నారు. గత చరిత్ర మీరు మరిచిపోయారు. 1997లో కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో శ్రీ దేవెగౌడ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎరువుల కొరత వస్తే యాభై కేజీల బస్తా ఎరువుపై నేరుగా వంద రూపాయలు తగ్గించి ఇవ్వడం జరిగింది. అప్పుడు ఇచ్చిన సబ్సిడీ మొత్తం 1500 కోట్ల రూపాయలు. ఈరోజు ఈ సభలో మొట్టమొదటసారిగా మాట్లాడినప్పుడు ఎరువుల కొరత లేదని ప్రభుత్వం చెబితే మీ మంత్రులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి మరియు శ్రీ జి.చిన్నారెడ్డి ఇద్దరూ రాష్ట్రంలో ఎరువుల కొరత ఉంటే లేదని తప్పులు చెప్పవద్దు, రైతులు ఎరువుల కొరతతో ఆందోళన చేస్తున్నారని చెప్పారు. మంత్రిగారు చెబుతూ ఎరువుల కొరత ఉంది, ర్యాక్స్ రావాలి, వస్తాయి, మమ్మల్ని మన్నించండి, క్షమించండి అని ఈ సభలో ఇపుడు చెప్పారు. కేంద్రంలో ఫెర్టిలైజర్స్ తయారుచేయడానికి కావలసిన రసాయనాలకు రేట్లు పెరిగాయంటున్నారు. అన్నీ మీరే చెబుతున్నారు. దేశంలో ఎరువులు దొరకవు, దొరికినా వాటి రేట్లు బాగా పెరిగాయి. కానీ రైతులు పండించిన పంటకు మాత్రం గిట్టుబాటు ధర ఇవ్వడంలేదు. ఇంకోపక్క ఎరువులను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. మీ పార్టీకి సంబంధించిన వారే నాసిరకం ఫెర్టిలైజర్స్‌ను తయారుచేసి రైతులను చాలా దారుణంగా మోసం చేస్తున్నారు. ఆ విషయం పత్రికల్లో కూడా వచ్చింది. అటువంటి నేరాలకు పాల్పడుతున్నవారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎందుకు కేసులు పెట్టవద్దు అంటున్నారు. ఇవన్నీ ముఖ్యమంత్రికి తెలియదా? కర్నూలులో రఘువీరారెడ్డిగారి బంధువుల కంపెనీ శ్రీ సరస్వతి కెమికల్స్ నాసిరకం ఎరువులు అమ్ముతున్నారని పేపర్లలో వచ్చింది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : కర్నూలులో కాదు, ఆంధ్రప్రదేశ్‌లోనే మా బంధువులు ఎవరూ లేరు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, వారి బంధువులు కాకపోతే, వారిమీద చర్య తీసుకోమనండి. వాటికి సంబంధించిన డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో నేను మాట్లాడుతదున్నాను. వారు మాట్లాడదలచుకుంటే తరువాత మాట్లాడమనండి.

(శ్రీ ఎన్.రఘువీరారెడ్డిగారు మాట్లాడడానికి సీటునుంచి లేచారు)

I am not yielding. ఆ విషయం అన్ని పత్రికల్లో వచ్చింది. మీకు సంబంధం లేకపోతే ఆ ఎరువుల కంపెనీ మీద, నాసిరకం ఎరువులు తయారు చేస్తూ, కల్తీకి పాల్పడుతున్న ఆ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారు? లేకపోతే వారిపైన ఎందుకు కేసులు పెట్టలేదు. కనీసం వారిపైన ఇప్పటికి కూడా ఎఫ్ఐఆర్ కూడా నమోదుచేయలేదు.

మా పార్టీ శాసనసభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్దనున్న ఒక గోడోన్‌పై దాడిచేశారు. ఆ గోడౌన్‌లో లక్షా తొంభై ఏడువేల మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులు

దాస్తే, అందుకు బాధ్యులైన వారిపైన ఇంతవరకు కేసులు పెట్టలేదు. మీరు ఈరోజు కూడా ఆనందంగా చెప్పారు. ముఖ్యమంత్రికి ధైర్యముంటే, వ్యవసాయ శాఖమంత్రికి ధైర్యముంటే అఖిలపక్ష నాయకులతో ఏ గ్రామానికి అయినా వెళ్లి విచారించి, ఏ రైతుకైనా అవసరమైన మేరకు రసాయనిక ఎరువులు ఇచ్చారంటే మేం రాజకీయాలనుంచి శాశ్వతంగా విరమించుకుంటాం . ముఖ్యమంత్రిగారూ, మీకు ధైర్యముందా? మీరు నవ్వడం కాదు. రైతులు కడుపుకాలి బజారున పడి బాధలు పడుతుంటే మీరు ఏమాత్రం సిగ్గుపడకుండా, ఎదురుదాడి చేసి బ్రహ్మాండంగా చేశామనుకుంటున్నారు. రాష్ట్రంలోని ప్రతి చోటా ఈ సమస్య ఉంది. అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది. ప్రతి రోజూ రైతులు రోడ్ల మీద, గోడౌన్ల దగ్గర పడిగాపులు కాస్తున్నారు. నిన్న ఒక చోట ఎరువుల లారీ కనిపిస్తే దోచుకొనే పరిస్థితికి రైతులు వెళ్లారంటే వారిలో ఎంత ఆందోళన ఉందో మనమందరం అర్థం చేసుకోవాలి. ఎరువుల విషయమై రాష్ట్రం మొత్తం అల్లకల్లోలంగా ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి ఎక్కడా కూడా పట్టినట్లు కనిపించడంలేదు. ఎరువుల కొరతపై ఒక సమీక్ష లేదు, పద్ధతి లేదు. ఢిల్లీకి వెళ్లి అడిగిన దాఖలాలు అంతకంటె లేవు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించుకున్నట్లు ఈ ముఖ్యమంత్రి నవ్వుతున్నారు తప్ప ఇంకొకటి కాదు. వారు ఎరువుల విషయంపై అసలు మాట్లాడరు.

రైతులకు ఉచితంగా విద్యుత్ ఇచ్చామంటున్నారు. ముందు పన్నెండు గంటలు ఇస్తామన్నారు. తరువాత తొమ్మిది గంటలు అన్నారు. కానీ తరువాత ఏడు గంటలు మాత్రమే ఇచ్చారు. ఒక గంట కరెంటు మినహాయిస్తే సుమారు నాలుగు వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదా అవుతుంది. ఆ విధంగా ఎనిమిది వందల కోట్ల రూపాయలు ఆదా అవుతుంది. మీరు ఉచితంగా ఇచ్చింది నాలుగు వందల కోట్ల రూపాయలకు మాత్రమే. మేం అధికారంలో ఉండగా మేం వారినుంచి అది కూడా కలెక్ట్ చేయలేదు. కానీ మీరు ఉచిత కరెంటు పేరుతో డబ్బులు వసూలు చేసి, మిగుల్చుకున్నారు కానీ మీరు కరెంటుకు సంబంధించి ఇచ్చింది ఏమీ లేదు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో రైతులకు వ్యవసాయానికి పన్నెండు గంటలు నాణ్యమైన కరెంటు పగటిపూట ఇస్తామని చెబుతున్నాను. మేం మీ మాదిరిగా మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయడంలేదు. మీరు ఈరోజు రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తున్నారంటే మేం అధికారంలో ఉండగా తీసుకొచ్చిన సంస్కరణలు, మేం చేసిన అభివృద్ధివల్ల మాత్రమే ఇచ్చారు తప్ప మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క యూనిట్ కూడా అదనంగా ఉత్పత్తి చేయలేదు. ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఇవ్వలేదు. కానీ మొన్న మీరు ఏడు గంటల విద్యుత్ సరఫరా కాదు, మూడు, నాలుగు గంటలు మాత్రమే ఇచ్చారు. చివరకు హైదరాబాదు నగరంలో కరెంటు కోత పెట్టిన ఘనత మీకు దక్కింది. విద్యుత్ శాఖను మీరు అస్తవ్యస్తం చేశారు. ఇది వాస్తవం .

రైతుల రుణాల మాఫీ చేయమని యూఎన్‌పీఏ తరపున మేం ఏడు రాష్ట్రాల్లో, దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళన చేశాం . కానీ మీరు బడ్జెట్‌లో రుణ మాఫీ కోసం పొందుపరచలేదు. రాష్ట్రంలోని రైతులంతా వ్యతిరేకమవుతున్నారని అప్పటికప్పుడు పెట్టారు. ఈ ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లి రుణ మాఫీ అవసరంలేదని, సంవత్సరానికి అయిదు వేల రూపాయల చొప్పున మూడు సంవత్సరాలు ఇస్తే రైతులకు సరిపోతుందని చెబితే, కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించకుండా రుణ మాఫీని ప్రకటించారు. రుణ మాఫీ కూడా 2007 మార్చి లోపు రుణం తీసుకొని డిసెంబర్ 2007లోపు కట్టకుండా ఉన్నవారికే ఈ రుణ మాఫీ వర్తించింది. కానీ ఈ రాష్ట్రంలో జరిగింది ఏమిటి? ఎక్కువ మంది రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులవద్ద రుణాలు తీసుకొని తిరిగి చెల్లించారు. వారందరికీ రుణ మాఫీ వర్తించలేదు, మాఫీ కాలేదు. బ్యాంకులనుంచి

రుణం తీసుకొని లక్షల రూపాయలు చెల్లించనివారికి రుణం మాఫీ అయింది. కానీ రైతులందరి రుణాలు మాఫీ చేయాలి. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద తీసుకొన్న రుణాలు తీసుకున్న రైతుల బతుకు ఏమిటో ఆలోచించాలి.
మ.1.30

కోఆపరేటివ్ బ్యాంక్ అయితే 2500 కోట్ల రూపాయల రుణాలు బుక్ అడ్జస్ట్‌మెంట్ చేశారు. ఆ విషయం కూడా మీరు నియమించిన బ్యాంక్ ఛైర్మన్ స్వయంగా బుక్ అడ్జస్ట్‌మెంట్ చేశామని ఒప్పుకున్నారు. దానివల్ల సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులకు 2500 కోట్ల రూపాయల రుణం మాఫీ కాకుండా పోయింది. ఇది మీ చేతగానితనం. వారు చేసిన తప్పులవల్లనే ఇలా జరిగిందని కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ స్వయంగా చెప్పారు. నాదే తప్పు అని చెంపలు వేసుకునే పరిస్థితి వచ్చింది. ఇందుకు మీరు బాధ్యులు కాదా అని ప్రశ్నిస్తున్నాను. రుణాలు మాఫీ చేశామని ప్రకటించిన తరువాత ఆ పథకాన్ని అందరికీ వర్తింపజేయమని మేం డిమాండ్ చేస్తున్నాం. ముందు నేను కోపరేటివ్ బ్యాంకుల గురించి చెప్పానని, తరువాత ఏదో చెప్పానని అంటున్నారు. మేం జాతీయ స్థాయిలో ప్రచారం చేశాం, ఆ రికార్డులు మీరు చూసుకోండి. అన్ని రుణాలు మాఫీ చేయాలని యూఎన్‌పీఏ తరపున ఏడు రాష్ట్రాల్లో ఆందోళన చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి మరియు యూఎన్‌పీఏకు మాత్రమే దక్కింది. ఈరోజు కూడా మరలా చెబుతున్నాను. రుణ మాఫీని పూర్తిగా ఇవ్వండి. ఈ పథకాన్ని పేదవారికి ఇవ్వకపోవడం అన్యాయం. పేద రైతులకు అన్యాయం చేయవద్దు. మీరు అయిదు వేల రూపాయలు ఇస్తామని చెబుతూ రైతులకు భిక్షం వేస్తారా? మీరిచ్చే అయిదువేలు ఎవరికి కావాలి? కొంతమంది రైతులకు రెండు లక్షల రూపాయలవరకు మాఫీ చేసి పేద రైతులకు అయిదు వేల రూపాయలు ఇస్తామంటున్నారు. రైతులందరి రుణం మాఫీ అయ్యేవరకు తెలుగుదేశం పార్టీ పోరాడుతుంది. ఎన్నికల ప్రణాలికలో పెట్టి మాఫీ చేస్తామని తెలుగుదేశం పార్టీ నుంచి స్పష్టంగా చెబుతున్నాం. ప్రైవేట్ వడ్డీ వ్యాపారులవద్ద రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని మేం ఎప్పుడూ చెప్పలేదు. ఇప్పుడు కూడా ఆ విషయాన్ని చెబుతున్నాను. ప్రైవేట్ రుణాలకు ఎప్పుడూ అకౌంట్స్ ఉండవు. ఇప్పుడు కూడా సృష్టించుకోవచ్చు. ఆ మాత్రం చేతగాకుండా ఎప్పుడూ మాట్లాడలేదు. ఆ విషయాన్ని ఇప్పుడు కూడా మరలా చెబుతున్నాను.

ఇంతకు ముందు వెనుకబడిన తరగతుల గురించి మాట్లాడారు. మీకు వెనుకబడిన తరగతులవారంటే చాలా చిన్నచూపు. వెనుకబడిన తరగతులవారికి కూడా బ్యాంకులలో రుణాలున్నాయి. చేనేతకార్మికులు ఢిల్లీకి వెళ్లి రుణాలు మాఫీ చేయమని అడిగారు. అయినా కేంద్రం ఇచ్చే పరిస్థితిలో లేదు. కానీ వారికి రుణ మాఫీ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారికి కూడా రుణ మాఫీ ఇచ్చేంతవరకు మేం పోరాడతాం . మా పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఆ అంశాన్ని పెడతాం . వెనుకబడిన తరగతులవారి రుణాలు కూడా మాఫీ చేయాలి. దానిలో అనుమానం ఏమీ లేదు. రైతుల రుణాలు మాఫీ చేసినపుడు ఎవరికి చేసినా కూడా పాపం లేదు. మేం తప్పకుండా చేస్తాం.

వరి ధాన్యానికి మద్ధతు ధర ఇప్పిస్తామని మాట్లాడుతున్నారు. కేంద్రం మద్ధతు ధర 645 రూపాయలు ఇస్తే ముఖ్యమంత్రి ఆనందించి, ఇంకో ఎనభై రూపాయలు ఇస్తే సరిపోతుందని మాట్లాడారు. కరీంనగర్ వచ్చి రైతులతో ఇంటరాక్ట్ అయినట్లు మరో ఎనభై రూపాయలు ఇస్తే సరిపోతుందని రైతులు చెప్పినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. గోధుమ మద్ధతు ధర వెయ్యి రూపాయలకు పెంచారు. మీ చేతగాని తనంవల్ల, వెన్నెముక లేని నాయకత్వం వల్ల గోధుమకు వెయ్యి రూపాయలు మద్ధతు ధర ఇచ్చినా, వరి ధాన్యానికి మద్ధతు ధర 645 రూపాయలు ఇస్తే నోరు మెదపని మీకు వరి మద్ధతు ధర గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు

లేదు. మీకు ధైర్యముంటే కేంద్రంతో మాట్లాడి, పోరాడి గోధుమలతో సమానంగా వరి ధాన్యానికి కూడా వెయ్యి రూపాయలు ఇప్పించి ఉంటే నేను అభినందించేవాడిని. గోధమలతో సమానంగా వరికి కూడా వెయ్యి రూపాయల మద్ధతు ధర ఇవ్వమని మేం ఆందోళన చేశాం.

కేంద్ర వ్యవసాయ శాఖామంత్రిగారు మన రాష్ట్రానికి వచ్చినపుడు వరికి మద్ధతు ధర వెయ్యి రూపాయలు ఇస్తానని చెప్పారు. ఢిల్లీ వెళ్లి నీలుకాదన్నారు. మరలా ఇక్కడకు వచ్చినపుడు మొన్న కూడా చెప్పారు. కానీ ఢిల్లీ వెళ్లి మరలా కాదన్నారు. సీఏసీపీ అంటే కేంద్ర వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం. మేం ప్రధానమంత్రిని కలిసినపుడు మద్ధతు ధర పెంచి నేను ఇవ్వలేనని, ఆ విషయాలపై సీఏసీపీ సిఫార్సు చేసినచో ఇస్తామన్నారు. సీఏసీపీ ఛైర్మన్ వరికి వెయ్యి రూపాయల మద్ధతు ధర ఇవ్వమన్నారు. వరితోపాటు మిగిలిన పంటలకు కూడా మద్ధతు ధరలు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా యూపీఏ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుంది. సీఏసీపీ ఛైర్మన్ ఇచ్చిన సిఫార్సును కాదనే పరిస్థితికి మీరు వచ్చారు. ఇంతకు ముందు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కూడా సీఏసీపీ సిఫార్సు చేసిన దానికంటె ఎక్కువ ఇచ్చారు తప్ప తక్కువ ఇవ్వలేదు. మొట్టమొదటిసారిగా మీ యూపీఏ ప్రభుత్వం తగ్గించి ఇచ్చింది.

డా.స్వామినాథన్ కమిటీని మీ ప్రభుత్వమే నియమించింది. ఆ కమీషన్ రిపోర్టులో చాలా స్పష్టంగా చెప్పారు. వ్యవసాయం మనుగడ సాగించాలంటే రైతు ఖర్చులన్నీ పోయి కనీసం యాభై శాతం లాభం రావాలని చాలా స్పష్టంగా చెప్పారు. మేం నిర్వహించిన సెమినార్‌లో కూడా సీఏసీపీ ఛైర్మన్ చాలా స్పష్టంగా చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉంది. రైతులంటే పట్టని, గిట్టని ప్రభుత్వం ఇక్కడా, అక్కడా ఉంది. మీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో 4688 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీరు మాట్లాడుతూ, రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగయ్యిందని అంటున్నారు. వ్యవసాయ శాఖమంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో 197 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు పండించామని చెబుతున్నారు. మంత్రిగారూ, ఈరోజు బియ్యం ధర ఎంత ఉంది? కిలో బియ్యం 26 రూపాయలు ఉంది. రైతు దగ్గర వరి ధాన్యం ఉన్నప్పుడు రేట్లు పెరగవు, రైతు అమ్ముకున్న తర్వాత ధాన్యం ధర 1500 రూపాయలు అవుతుంది. ప్రత్తి రైతు దగ్గర ఉన్నప్పుడు క్వింటాలు 1800 రూ.ల నుంచి రెండు వేల రూపాయలు ఉంటుంది. అదే వ్యాపారస్తులు, మధ్య దళారుల వద్ద ఉంటే 3600 రూ.లు ఉంటుంది. ధరలు ఇలా ఉన్నప్పుడు ఇది రైతు ప్రభుత్వమా? ఇదొక చేతగాని ప్రభుత్వం . ఎందుకంటే రైతుకు ఈ ప్రభుత్వంలో న్యాయం జరగదు. దళారులకు, మధ్యవర్తులకు, వ్యాపారులకు న్యాయం జరుగుతుంది. రుణాల మాఫీ అందరికీ వర్తింపజేయాలని నేను చాలా స్పష్టంగా అడిగాను. చిన్న, సన్నకారు రైతుల రుణాలు మాఫీ చేసేందుకు ఈ సభలోనే తీర్మానం ప్రవేశపెట్టి, ఏకగ్రీవంగా తీర్మానం చేద్దాం . 2008 ఫిబ్రవరికన్నా ముందు రుణం తీసుకున్నవారికి కూడా రుణం మాఫీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేద్దాం . ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చినచో కేంద్రంపై వత్తిడి తీసుకొద్దాం .

ప్రజలకు ఎరువుల విషయంలో మాయమాటలు చెప్పవద్దు. రైతులందరికీ ఎరువులు ఎప్పటినుంచి ఇస్తారు? అడిగినవారందరికీ ఎరువులు ఇస్తారా? అందుకోసం ఎప్పటినుంచి ఏర్పాట్లు చేస్తారు. ర్యాకులు వస్తున్నాయని, ఢిల్లీలో ఉన్నాయని, మా ఇంటిదాకా వచ్చాయాని, రేపు లేదా ఎల్లుండి మీ ఊరికి వస్తాయనే మాటలు వద్దు. ఎరువులు ఎప్పుడు వస్తాయో స్పష్టంగా చెప్పండని ముఖ్యమంత్రిని, వ్యవసాయా శాఖామంత్రిని అడుగుతున్నాను. మీరు అనాలోచితంగా ర్యాకులు రావాలి అని చెప్పడం కాకుండా స్పష్టంగా చెప్పాలి. అయిదు

బస్తాల ఎరువు కావల్సిన రైతుకు ఒక బస్తా ఎరువు కూడా ఇవ్వడంలేదు. కొన్ని చోట్ల రైతులు గోడౌన్ల దగ్గర నిద్రిస్తున్నారు. రైతులమీద పోలీసులు అక్రమ కేసులు పెడుతూ, అరెస్టులు చేస్తున్నారు. రైతులను కలెక్టర్లు కూడా బెదిరిస్తున్నారు. ఎరువులకోసం వెళ్లిన రైతులు చనిపోతున్నారు. రాత్రింబవళ్లు రైతులు అక్కడ కాపలా కాసి, ఎదురు చూసి చూసి చనిపోయే పరిస్థితి వచ్చింది. ఎరువులకోసం తొక్కిసలాటలు జరుగుతున్నాయి. ఎరువులను బ్లాక్ మార్కెటుకు తరలిస్తున్నారు. మార్క్‌ఫెడ్‌ద్వారా, సింగిల్ విండో ద్వారా అమ్ముతున్నామని చెబుతున్నారు. మీ సింగిల్ విండోల అధ్యక్షులు ఉన్న ఎరువులను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు, ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నారు. ఈ ఆరోపణలను నిరూపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం . రైతులుకష్టాల్లో మీరు ఇలా చేయడం భావ్యంకాదు. మాయమాటలు చెప్పవద్దు.

వరికి వెయ్యి రూపాయల మద్ధతు ధరను ఇవ్వాలని, డా.స్వామినాథన్ కమిటీ రిపోర్టును యథాతథంగా అమలు చేయడంకోసం మనమందరం తీర్మానం పెట్టి కేంద్ర ప్రభుత్వానికి ఇద్దాం . సీఏసీపీ ఛైర్మన్ అన్ని పంటలకు ఈ సంవత్సరం నిర్ణయించిన ధరలను ఇవ్వాలి. మీరు నిర్దుష్టమైన డిమాండ్లతో ముందుకు వచ్చినచో, అందరం కలసి రైతులను ఆదుకుందాం . రైతుల ఆత్మహత్యలు ఆగాలంటే వారు రుణ విముక్తులు కావాలి. అప్పుడే ఆత్మహత్యలు ఆగుతాయి. ముఖ్యమంత్రిగారు వరదలు, కరవు గురించి ఎన్నో మాటలు మాట్లాడారు. ఈ నాలుగు సంవత్సరాలలో వరదలు, కరవు రాష్ట్రంలో వచ్చినపుడు కేంద్ర సహాయంకోసం అడిగారు. మన రాష్ట్రం ఈ నాలుగు సంవత్సరాలలో 16 వేల కోట్ల రూపాయల కేంద్ర సహాయం కోరితే, కేంద్రం కేవలం ఆరువందల కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చింది. మనం కోరిన మొత్తంలో కనీసం పది శాతం కూడా మంజూరు చేయలేదు. మన రాష్ట్రంలో మరలా వరదలు వచ్చాయి. ఈ ప్రభుత్వం కేంద్రాన్ని ఏమి అడిగిందో, ఏమి వచ్చిందో నాకు తెలియదు. బీహార్‌లో సంభవించిన వరదలకు వెంటనే ఆర్థిక సహాయాన్ని కేంద్రం ప్రకటించింది. దానిని మేం తప్పు పట్టడంలేదు. మన రాష్ట్రంలో కూడ వరదలు వచ్చాయి కానీ కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో మన రాష్ట్రం పూర్తిగా విఫలమైంది. ఎరువులు తెప్పించడంలో, వ్యవసాయోత్పత్తులకు మద్ధతు ధర ఇప్పించడంలో, రైతులను ఆదుకోవడంలో కూడా ప్రభుత్వం విఫలమయ్యింది కావున నిర్దిష్టంగా ముందుకు రండని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహ్మయ్య : అధ్యక్షా, మంత్రిగారు ఎరువులకు సంబంధించి సమాధానమిస్తారని, వివరంగా చెబుతారని నేనెంతో ఆశించాను. కానీ కంచు కంఠంతో దబాయించడం తప్ప ఎరువుల కొరతకు సంబంధించి, ఆ సమస్యను నివారించేందుకు సూచనలు, సలహాలు కాని చెప్పలేదు. ప్రత్యేకంగా నేను నిన్న మాట్లాడినప్పుడు కూడా తమరు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. నేను అప్పుడు కూడా కేటగారికల్‌గా చెప్పాను. మీరు పంపించిన ఎరువులు జిల్లాలవారీగా సరిగా పంపిణీ జరగలేదని మీ రికార్డులే చెబుతున్నాయి. అవునా, కాదా తేల్చి చెప్పమని అడుగుతున్నాను. వరంగల్ జిల్లాకు 62 వేల మెట్రిక్ టన్నులు పంపిస్తే కేవలం 33,34 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే పంచినట్లుగా రికార్డు ఉంది. కరీంనగర్ జిల్లాలో లక్షా నాలుగు వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేస్తే కేవలం డెబ్బై వేల మెట్రిక్ టన్నులు, ఆదిలాబాద్ జిల్లాకు డెబ్బై వేల మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిస్తే కేవలం ఇరవై వేల మెట్రిక్ టన్నులకే రికార్డు ఉంది. ఆదిలాబాద్ జిల్లానుంచి లారీకి అయిదు వందల రూపాయలు ఇస్తే పొరగునున్న మహారాష్ట్రకు తరలించవచ్చు. అంతకన్నా ఎక్కువ అవసరం కూడా ఉండదు. ఈ విషయంలో శాఖాపరంగా నిఘా వైఫల్యం ఉందని, పంపిణీ సక్రమంగా జరగలేదని, మీరు వైఫల్యం చెందారు అంటే ఆ విషయం గురించి ఒక్క మాట కూడ చెప్పలేదు. మంత్రిగారు సమాధానమిస్తూ పురుగు మందుల ధరలు తగ్గాయని చెబుతూ, వారికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని అడుగుతున్నారు. గతంలో ఎస్పేట్ ధర మూడు

వందల యాభై రూపాయలుంటే ఇపుడు నాలుగు వందల యాభై రూపాయాలు అయింది. మిగిలిన పురుగు మందుల ధరలు కూడా ఇరవై నుంచి నలభై శాతం పెరిగాయి. కల్తీ విత్తనాలను అరికట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినా, వారు ఒప్పుకోవడానికి సిద్ధంగా లేరు.

నల్గొండ జిల్లాలో తిమ్మాపురం గ్రామంలో ఒక బక్క రైతు చనిపోతే, ఆ కుటుంబీకులు ఉన్న పొలాన్ని అమ్ముకొని, పిల్లలను జీతానికి, కూలిపనులకు పెడితే ఎన్ఆర్ఐలు అయినా కనికరించి ఆర్థిక సహాయం చేశారు గానీ కేంద్ర ప్రభుత్వం అనేక రకాల ఇబ్బందులను తట్టుకోవడానికి నిధులిస్తే ఆ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టలేకపోయింది. ఆ విషయం పత్రికల్లో కూడ వచ్చింది. ఇది మీ గొప్పతనానికి నిదర్శనమా, మీ చేతగానితనానికి నిదర్శనమో మీరే చెప్పాల్సిన అవసరముంది. నల్గొండ జిల్లాలో సుమారు ముప్పై నుంచి నలభై లక్షల నిధులు ఖర్చుపెట్టలేదని నేను చెబుతున్నాను. ఇదే పరిస్థితి అన్ని జిల్లాల్లో ఉంది. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సబ్సిడీ ఇస్తుందని చెబుతున్నారు. రఘువీరారెడ్డిగారు కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి అయినట్లు చెబుతున్నారు. ఎరువుల కొరత గురించి అడిగితే ఆ సబ్సిడీ, ఈసబ్సిడీ వస్తుందని చెబుతున్నారు. మా దగ్గర చెబుతుంటారు. అక్కకు ఉన్న ఆస్తిపాస్తులను చూసి చెల్లి మూర్ఛపోయి కిందపడితే చెయ్యి విరిగిందట.
మ. 1.40

శ్రీ నోముల నర్సింహయ్య : ఇప్పుడు మా రఘువీరారెడ్డి కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి చెప్పే మాటలు చెబుతున్నాడు. ఎరువులు పంపిణీ చేయలేకపోతున్న విషయంపై నీ కథేందో చెప్పమనంటే, దానికి మాట్లాడే పరిస్థితిలో లేడు. ఇది అత్యంత బాధాకరంగా వుంది. మేడమ్, ఇప్పుడు మేం చెప్పదలుచుకున్నదేమంటే, రైతు అనేక రకాలుగా ఇబ్బందుల్లో వున్నాడు. ఎరువులు అందడం లేదు, రుణాలు సక్రమంగా అందడం లేదు. మన ముఖ్యమంత్రి గారి జిల్లా అయినటువంటి కడపలో రు. 1200 పై చిలుకు కోట్లు రుణ మాఫీ కావాల్సివుంటే కేవలం రు. 300 కోట్లకు మాత్రమే రుణ మాఫీ క్రింద వచ్చిందని తాటికాయంత అక్షరాలతో పత్రికల్లో వస్తే.... మరి మన రఘువీరారెడ్డి మంత్రి గారూ.... ఒకసారి కళ్లజోడన్నా మార్చుకుని చూస్తే మంచిదేమో! ఒకసారి చూడునాయనా! అధ్యక్షా, నేను చెప్పేది అయిదు వేల రూపాయలు రైతులందరికీ అందేట్లు ఇస్తామన్నారు, అదీ యివ్వలేదు, ఇది యివ్వలేదు. బ్యాంకరు రీ షెడ్యూలు చేసి, పాత వాళ్లకు అప్పులిచ్చి, కొత్త వాళ్లకు యిస్తున్నారని చెబితే, మరి కాగితాలమీద చూసి మీరు మురిసిపోవద్దు. అది అన్ని రకాలుగా అత్యంత బాధాకరమని చెబుతున్నాను. మీరు రుణ మాఫీ పత్రాలిచ్చారు, నేను కాదనడం లేదు, నేను కూడా హాజరయ్యాను. రుణ మాఫీ పత్రాలు తీసుకోవడం వల్ల ప్రయోజనమేమి? మేడమ్, పత్రాలు తీసుకుని దగ్గర పెట్టుకున్నాడు. వాడు చూసుకుని మురుస్తున్నాడు, అప్పురాలేదని ఏడుస్తున్నాడు. మరి అది మీకు పట్టదే. అది అత్యంత బాధాకరం కాదా! కౌలు రైతులందరికీ సంబంధించి మీరేమన్నారు? ఇరవై లక్షల మందికి మేము ఖచ్చితంగా మాఫీ చేసేటువంటి పద్ధతి గాని, క్రెడిట్ కార్డు ద్వారా అప్పులు ఇప్పించే పరిస్థితి గాని, కౌలు రైతులను ఆదుకుంటామని ఈ సభలోనే చెప్పారు. మీ మాట మీద మీకే నమ్మకం లేకపోతే, మీ మాట ఇంకెవరు నమ్ముతారండి? మేము మళ్లీ ఇక్కడికే వస్తాము, ఏ సీటు నుంచైనా గెలుస్తాము అంటే, మాటలతో గెలుస్తారేమో గాని ఇవన్నీ కాదు. అందుకనే ఇవన్నీ చేసి గెలవమని అడుగుతున్నాను.

మేడమ్, వీళ్ల గొప్పతనమేమంటే, వ్యవసాయాధికారులకు సంబంధించి నా జిల్లానే ఉదాహరణ. మా దగ్గర జైపాల్‌రెడ్డి అని ముప్పై సంవత్సరాల నుంచి పనిచేసే ఒక అధికారి వున్నాడు. పాపం, ఆయన తినని తిండి లేదు, తాగని తాగుడు లేదు. ఆయనను సస్పెండ్ చేస్తే, మళ్లీ రీ-ఇన్‌స్టేట్ చేసి, జిల్లా అధికారిగా మళ్లీ

నియమించాలని ప్రయత్నం చేస్తున్న పరిస్థితి. మీకు రైతుల మీద చిత్తశుద్ధి వుందా? రైతుల మీద ప్రేముందా? కల్తీని నివారిస్తారా? మార్కెట్ దోపిడీని అరికడతారా? నిజం.. మీది రైతు ప్రభుత్వం, హరితాంధ్ర. నేను చేతులు జోడించి అడుగుతున్నాను, మార్కెట్ దోపిడీని పలానా పద్ధతుల్లో చంద్రబాబు అరికట్టలేదు, నేను అరికట్టాను అని మీరు చెప్పండి. మీ కమీషన్ విషయమన్నా లేదా మార్కెట్ నుంచి ఇచ్చే పరపతి విషయంలోనన్నా దేని విషయంలో చెబుతారు మీరు? మార్కెట్‌లో రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. మీరు ఒకసారి బత్తాయి మార్కెట్‌కు, వ్యవసాయ మార్కెట్‌కు పోయి చూడండి. జయతీఘోష్ కమీషన్ ఇచ్చిన నివేదికలను నాలుక గీసుకోను కూడా పనికిరావని పక్కన పడేశారు, స్వామినాథన్ కమీషన్ రిపోర్టులన్నీ పక్కన పడేసారు. ఈ రోజు మీరు నేల విడిచి సాము చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారూ... మేము పదే పదే అధికారంలోకి వస్తామంటే, మీరు నేలవిడిచి సాము చేస్తున్నారు. రైతులకు మీ వల్ల ఎంత ఆశ కలిగిందో, నిరాశ వస్తుంది. రైతు మార్కెట్‌లో దోపిడీకి గురౌతున్నాడు, సమాజంలో అవమానాలకు గురౌతున్నాడు. ఇది పదే, పదే చెబితే ఏదో మేం కావాలని చెబుతున్నట్లుగా మీరు బాధపడుతున్నారే తప్ప, మార్కెట్ దోపిడీ విషయంలో మీరు ఆవగింజంత కూడా అరికట్టలేకపోవడం, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం క్రింద మీరు స్వీకరించాల్సిన అవసరముందని చెబుతున్నాను. ఆ విధంగా మార్కెట్ దోపిడీ ద్వారా రైతులు ఇబ్బందులకు గురౌతున్నారు. ఇకపోతే మేడమ్, విద్యుత్తుకు సంబంధించి చాలా గొప్పలు చెబుతున్నారు. ఎవరివ్వలేదని అంటున్నారు? ఉచిత విద్యుత్తు ఇవ్వలేదని చెప్పామా, బకాయిలు మాఫీ చెయ్యలేదని చెప్పామా...

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మళ్లీ చర్చలాగా చేస్తున్నారు. క్లారిఫై చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య : కాదు మేడమ్, ఆరు నుంచి ఏడు గంటలిస్తున్నారు, కనీసం అదనంగా ఇచ్చే ప్రయత్నం చేయండి. మూడు మాసాలు వెనక్కిచూస్తే, నిజంగా కరెంటుతీగల మీద బట్టలు ఆరేసిన పరిస్థితి వుంది. మీరు ఇప్పుడైనా రైతును ఆదుకోవాలంటే ఆ విధమైన కార్యక్రమాల్లోకి రండి. ఇంకొకటి రఘువీరారెడ్డి గారిని సూటిగా అడుగుతున్నాను. మొత్తం, సర్వేలు చెబుతున్నారు. Centre for Economic Survey మీకేం చెప్పిందండి. మీకు నికర సేద్యము ఇరవై నుంచి ముప్పై లక్షల ఎకరాలు తగ్గిపోయింది అని చెప్పింది. అది నిజం కాదా? అందుకని మీరు చెప్పేది మీరు చెప్పుకుంటూ పోతుంటే, మీరు అదరగొట్టినా, మీ మీద వాస్తవాలు చెప్పి, ఒకటీ, అర అవాస్తవాలు చెప్పినా, బయట ప్రజలు క్షమించాలి కదా రైతులు మిమ్మల్ని స్వీకరించాలి కదా రైతులు మిమ్మల్ని హర్షించాలి కదా! పాడిందే పాటరా అని పాడుకుంటూ, ఇంకా తెలుగుదేశాన్ని అంటారెందుకండీ? మళ్లీ ఎన్నికలకు పోతున్నారు, మీ చావు మీరు చావండి. మీ కత మీరు చెప్పండి, మీ గొప్పతనం చెప్పండి, మీ వైఫల్యం చెప్పండి, జనం స్వీకరిస్తారు. మీ వైఫల్యాలు మాట్లాడితే, ఇరుకునపెడతారే? అందుకని ఈ ప్రభుత్వం రైతు విషయంలోనూ, మేము అడిగిన వాటన్నింటి విషయంలోనూ క్లారిటీ వచ్చే విధంగా చెప్పాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నేను ఉపన్యాసం మాట్లాడను. స్పెసిఫిక్‌గా మంత్రిగారు నేను చెప్పినటువంటి సూచనలకు సమధానం వుంటే చెప్పమని కోరుతున్నాను. ఒకటి.. ఎరువుల విషయంలో కంపెనీ విధానం చూసినప్పుడు, ప్రభుత్వ లెక్కల ప్రకారం పంచిన ఎరువుల గణాంకాలు చూసినప్పుడు పొంతన లేకుండా పోతోంది కాబట్టి మంత్రి గారు ఎన్ని ఎరువులు వచ్చాయి, ఎంత రైతాంగానికి పంచారు అనే విషయాలపై ఒక శ్వేతపత్రం ప్రకటిస్తారా? పంచిన ఎరువులు కూడా, మా దగ్గర నుంచి పాస్ పుస్తకాలు ఏదన్నా ఎవిడెన్స్ ఇచ్చిన తరువాత మాత్రమే ఎరువులు ఇచ్చారు కాబట్టి, మిస్‌యూజ్ అవడానికి అవకాశం లేదు.

కాబట్టి, దయచేసి మంత్రి గారు వచ్చిన ఎరువులు, పంచిన ఎరువుల లెక్కలు ప్రకటించాలని కోరుతున్నాను. రెండవది.. ఎప్పటిలోగా ఎరువుల సమస్యను పూర్తి స్థాయిలో తీర్చగలరు అనే విషయాన్ని మంత్రి గారు సూటిగా చెప్పాలి. మూడవది, 2004 లో ఆ రోజు విత్తన విధానం మీద, విత్తన కంపెనీల మీద చర్యలు తీసుకునే అధికారం మనకు లేదు కాబట్టి, కేంద్రం దీని మీద ఒక పాలసీ తీసుకురావాల్సిన అవసరమున్నదని మనం తీర్మానం పంపాము అధ్యక్షా. అది ఎప్పటిలోగా కేంద్రం అంగీకరిస్తుంది, అది ఎప్పటిలోగా మన రాష్ట్రానికి వస్తుందనేది తెలియజేయాలని నేను కోరుతున్నాను. నాలుగవది.. మార్కెట్ వ్యవస్థ గురించి ఇంతకుముందే నోముల నర్సింహయ్య గారు చెప్పారు. ఎంత దురవస్థ! నేను అన్ని మార్కెట్ల గురించి చెప్పడం లేదు గాని, కొన్ని, కొన్ని మార్కెట్లలో వ్యాపారవేత్తలు సిండికేట్ అయ్యి, బస్తాకు రెండు రూపాయల నుంచి అయిదు రూపాయల వరకు కమీషన్లు ఇచ్చి, రైతాంగానికి రేటు రాకుండా చేసే దుర్మార్గం కొనసాగుతుంటే, రైతులు ఎప్పుడు బాగుపడతారు. రెండవది, అదే మార్కెట్లలో ఒక్కొక్క రైతుకు రు. 50 నుంచి రు. 100 వరకు రేటును బట్టి, వరికైతే రు. 50, మొక్కజొన్నకైతే రు. 50, ప్రత్తికైతే రు. 100 చొప్పున మార్కెట్లో నిలువు దోపిడీ జరుగుతున్న క్రమంలో రైతాంగం సరుకును మార్కెట్కే తేకుండా బయటే అమ్ముకునే పరిస్థితికి వచ్చింది. మరి మార్కెట్ దోపిడీపైన, మన ప్రభుత్వానికేమైనా నియంత్రణ ఉంటుందా, లేదా అనేటువంటిది మూడవ ప్రశ్న. నాలుగవ ప్రశ్న ఏమంటే, తెలంగాణలో పంటలు వచ్చేది దసరా, దీపావళి మధ్యలోనే. పంటలకు ప్రభుత్వ పరంగా సబ్సిడీ ప్రకటించేది, అక్టోబర్ తరువాతే కాబట్టి, తెలంగాణా ప్రాంతంలో పంటలన్నీ అమ్మిన తరువాతే వీళ్లు ప్రకటించడం వల్ల, తెలంగాణ రైతాంగానికి దక్కకుండా పోతోంది. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారు రు. 50 ఏదైతే ప్రకటించారో అది ఇప్పటివరకు కూడా తెలంగాణ ప్రాంత రైతాంగానికి అందలేదు. అట్టి డబ్బులను రైస్మిల్లర్ల దగ్గరే పెట్టుకున్న విషయం వాస్తవమా, కాదా? ఆ డబ్బులు రైతాంగానికి ఇచ్చే పద్దతి మీ దగ్గరేమైనా వుందా అని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా రుణ మాఫీ విషయం కూడా.... ఇంతకు ముందే చెప్పినట్లుగా...

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అవన్నీ చర్చలో మాట్లాడారు, క్లారిఫికేషన్ పాయింట్ ఏదన్నా వుంటే కొత్తది అడగండి.

శ్రీ ఈటెల రాజేందర్ : ఇది క్లారిఫికేషనే అధ్యక్షా.. బుక్ అడ్జస్ట్మెంట్ చేసిన విషయం వాస్తవం. నిజంగా చెప్పాలంటే, కమర్షియల్ బ్యాంకులలో కంటే మనకు కోపరేటివ్ బ్యాంకుల్లో రుణం తీసుకునే రైతాంగం పేద రైతాంగం. రెండవది, అతి బీదరికంలో వున్న రైతాంగం. వాళ్లకి బుక్ అడ్జస్ట్మెంట్లు చేసుకుని, వాళ్లకి ఈ బ్యాంకులు బాగానే వున్నాయి, క్లోజ్ చెయ్యాల్సిన అవసరం లేదని మనం అప్పుడు రిపోర్టులు పంపించుకుని, ఆ బ్యాంకులు అట్లాగే వుంచుకున్నాం. వాళ్లకి ప్రభుత్వం ఏవిధంగా రుణాలు మాఫీ చేస్తుందో తప్పకుండా గౌరవ మంత్రి గారు చెప్పాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి అన్నట్లుగా ఏదైతే వుందో అధ్యక్షా.. అది అక్షరాలా సత్యం. స్వామినాథన్ కమీషన్ గాని, జయతీఘోష్ కమీషన్ గాని పంటలు వేయదానికి ముందే రేటు నిర్ణయించాలని చెప్పినప్పటికీ, అది ఇంతవరకు మంత్రిగారు చెప్పలేదు. మంత్రిగారు చెప్పాలి. రెండవది ఆ పంటలు చేతికి వచ్చిన సమయంలో రైతులు నిలబెట్టుకోవడం లేదు, వాటికోసం ప్రభుత్వం ఏదైనా విధానం ప్రకటించి వాళ్లు సూచించిన మేరకు సరైన గిట్టుబాటుధర యివ్వాలని కోరుతున్నాము. అదేవిధంగా కరెంటు విషయంలో మొన్న అందరూ చెప్పినట్లుగానే వాస్తవ పరిస్థితులు మూడు గంటలు, నాలుగు గంటలు కరెంటు లేని పరిస్థితి కాబట్టి, ఈ కరెంటు విషయంలో కూడా మీరు చర్యలు

తీసుకుని యివ్వవలసిన అవసరముంది. లో ఓల్టేజి సమస్య వల్ల కొన్ని, కొన్ని వూళ్లలో వున్న మోటార్లన్నీ కాలిపొయ్యాయి, మరి వాళ్లకు నష్ట పరిహారం కట్టివ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.
మ.1.50

నిన్నటి వరదలలో అదిలాబాద్ జిల్లా ఎంత ఘోరంగా దెబ్బతిన్నదో మీకు తెలుసు. వేలాది పశువులు చచ్చిపోయాయి, వేలాది గొర్రెలు చచ్చిపోయాయి. వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. అనేక చెరువులు, కుంటలు తెగిపోయాయి. చెరువులు, కుంటలు తెగిపోతున్న సందర్భంలో ఇసుక మేటలు వేసి కొన్ని వేల ఎకరాలు నష్టపోయాయి. వాటిని ఎక్కడా ప్రభుత్వం ఆదుకోవడం లేదు కాబట్టి వాళ్లందరినీ ఆదుకునే విధానం ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. తెలంగాణాలో గొలుసుకట్టు చెరువుల గురించి అడిగాము. గొలుసు కట్టు చెరువులు గత 20 సంవత్సరాలుగా నిరాదరణకు గురయ్యాయి. ఆరోజు ముఖ్యమంత్రి గారు దీనికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పి రు.350 కోట్లు దీనికి కేటాయించిన మాట వాస్తవం. కానీ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అక్కడ అధికారులు లేరు. పని కొనసాగడం లేదు. ఇది ఇట్లే ఉంటే తెలంగాణా మొత్తం నాశనం అయ్యే ఆస్కారం ఉంది కాబట్టి వాటికేమన్నా యుద్ధ ప్రాతిపదిక పైన మరమ్మత్తులు చేయించే ఆస్కారం ఉందా అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కేంద్ర చట్టం అమలవుతున్నప్పుడు ఎక్కడైనా సీడ్ ఫెయిల్యూర్స్ వచ్చినప్పుడు ఒక అధికారిని రాష్ట్ర వ్యాప్తంగా వేస్తే అలాంటి సమస్యలన్నీ పరిష్కారం చేసుకునే ఆస్కారం ఉంటుంది కాబట్టి దానికొక సెల్ ఏర్పాటు చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. చివరిగా ప్రభుత్వం ఎన్ని గొప్పలు చెప్పుకొన్నప్పటికీ కూడా మనం చేయాల్సింది చాలా ఉంది కాబట్టి మంత్రి గారు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ని కూర్చోబెట్టుకుని ఈ సమస్యను అధిగమించడానికి స్పష్టమైన చర్యలు చేపట్టినప్పుడు మాత్రమే రైతాంగం సమస్యలు తీరుతాయి గాబట్టి ఆ చర్యలను మంత్రి గారు తీసుకోవాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : మేడమ్, మన వ్యవసాయ శాఖా మంత్రి గారు చాలా సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. వారు ఇచ్చిన వివరణలో నాలుగు రోజుల క్రితం మాట్లాడిన దానికి, ఇప్పుడు మాట్లాడుతున్న దానికి కొంచెం వ్యత్యాసం కనపడుతున్నది. మొన్నేమో ఎరువుల కొరతే లేదన్నారు. ఇప్పుడేమో ఎరువుల కొరత ఉన్నది రైతులు మన్నించాలని సభాముఖంగా తెలియజేశారు. మొత్తం మీద కొంత ఆత్మ విమర్శ వచ్చినట్లుగా కనపడుతున్నది. ఇంకా ఆత్మ విమర్శ రావలసిన అవసరం ఉందని నేను అభిప్రాయ పడుతున్నాను. ప్రధానంగా ఈరోజున రైతులకు సంబంధించి ఎరువుల కొరత మూలకంగా చాలా చోట్ల ఆందోళనలు జరిగాయి. రాస్తారోకోలు, ధర్నాలు, పికెటింగ్‌లు జరిగాయి. ఆఫీసుల మీద దాడులు కూడా జరిగాయి. ఆత్మహత్యా ప్రయత్నాలు కూడా జరిగాయి. వాళ్లు సెల్ టవర్లు ఎక్కి రక రకాల పద్ధతుల్లో ఆవేదన పడిన పరిస్థితులు ఉన్నాయి. నిన్న మీ ద్వారా నేను చాలా స్పెసిఫిక్‌గా అడిగాను, రైతుల మీద పెట్టిన కేసులు ఎత్తివేస్తారా లేదా అని అడిగాను. దానికి సంబంధించిన సమాధానం మంత్రి గారి నుంచి రాలేదు, ఆ సమాధానం కావాలి. ఇంకో పాయింటు ఎరువులకు సంబంధించి ఈ కొరత ఇప్పటికే కాదు, ఇంకా రబీ వరకు కూడా ఉండవచ్చని కొంత మంది సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్లు, విశ్లేషకులు చెబుతున్నారు. ఇలాంటి దశలో ప్రత్యేకంగా ఎరువుల కొరతను నివారించడానికి, ఏ రైతుకి ఎరువుల అవసరముంది? ఏ గ్రామానికి ఎరువుల అవసరముంది? ఒక ప్రణాళిక రూపొందించుకోవడానికి ఫ్లోర్ లీడర్స్‌తో ఒక మీటింగు పెట్టి అవసరాలను గుర్తించి ఎక్కడైనా టోకు వ్యాపారస్థులు అక్రమ నిల్వలు చేస్తే సీరియస్‌గా చర్యలు తీసుకొని వారి లైసెన్సుని రద్దు చేయడమే కాదు, వారి

పైన క్రిమినల్ కేసులు పెట్టి రైతులకు అన్యాయం చేసి పంటలకు విఘాతం కల్గించే వారి పైన సీరియస్‌గా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా అని మీ ద్వారా నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

విత్తనాలకు సంబంధించి నేను చాలా స్పెసిఫిక్‌గా రెండు, మూడు ఉదాహరణలు కూడా చెప్పాను. కల్తీ విత్తనాలకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలు లేనటువంటి, నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా విత్తనాలను కొన్ని కంపెనీలు లేబిల్స్ వేసుకొని సరఫరా చేస్తున్నాయి. ఈ లేబిల్ చూసి రైతులు మోసపోతున్న పరిస్థితి ఉంది. దానికి సంబంధించి చాలా స్పెసిఫిక్‌గా, కేటగారికల్‌గా ఉదాహరణలతో నేను చెప్పాను. వాటి గురించి మేము చేస్తాం, చూస్తాం అనే సమాధానం వచ్చింది. సీరియస్‌నెస్ వ్యవసాయ శాఖా మంత్రిలో కనపడలేదు. రైతుల ఆందోళనలను అర్ధం చేసుకోవలసిన వ్యవసాయశాఖా మంత్రిగా వారు నిస్సారంగా చేస్తాం, చూస్తాం అని అంటే రైతులు నష్టపోయి ఉన్నారు. పెట్టుబడులు కోల్పోయి ఉన్నారు. ఇలాంటి దశలో రైతులను ఆదుకోవడానికి ఎప్పటి లోగా కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలను సరఫరా చేసే వారి మీద సరియైన చర్యలు తీసుకొంటారని, నేను తమరి ద్వారా సమాధానం చెప్పమని కోరుతున్నాను. రైతల అప్పుల రద్దుకి సంబంధించిన విషయాల పైన మేము నిన్న కేటగారికల్‌గా చెప్పాము, సింగిల్ విండోలో బుక్ అడ్జస్ట్‌మెంట్ జరిగిన వాటి పైన కూడా సరియైన సమాధానం చెప్పలేదు. రుణ విముక్తి పథకం వర్తించని వారికి ఎవరికైతే రు.5000/- ఇస్తామన్నారో వారికి ఎప్పుడు ఇస్తారనే విషయం చెప్పలేదు. రు.5000/- చాలా నామినల్‌గా ఉంది. రుణ పరంగా ఎంత మంది రెగ్యులర్‌గా కట్టారని లిస్టు తీసి దాని పైన చర్చించి ఒక అవగాహనతో నిర్ణయం తీసుకొని రైతులను ఆదుకుంటే మంచిది. రుణమేళాలకు పోయినప్పుడు అసలు మేము రెగ్యులర్‌గా కట్టడం వలన పాపాత్ములమా? అసలు కట్టనటువంటి వాళ్లు పుణ్యాత్ములా? వాళ్లకు రుణాలు మాఫీ అవుతున్నాయి, మాకు రుణాలు మాఫీ కావడం లేదని అందరు శాసనసభ్యులు వెళ్లినప్పుడు రైతుల నుంచి అసంతృప్తి పెల్లుబుకింది. దానికి సంబంధించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. రు.5000/- అనేది నామినల్‌గా ఉందని తమరి ద్వారా నేను అడుగుతున్నాను.

చాలా చోట్ల బ్యాంకులు కొత్తగా రుణాలు ఇవ్వడం లేదు. నేను చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను, అనంతపూర్ జిల్లాకు సంబంధించి అక్కడ ఉండే బ్యాంకు రుణం ఇవ్వడం ప్రారంభం చేయలేదని చెప్పాను. దానికి సమాధానం రాలేదు. స్పెసిఫిక్‌గా అడిగిన దానికి కూడా సమాధానం రాకపోతే మంత్రి గారు నోట్ చేసుకున్నారా లేదా అనేది నాకు అర్ధం కావడం లేదు. సమస్యల వల్ల రైతులు మళ్లీ ప్రైవేట్‌గా అప్పులు తెచ్చుకుంటే, రైతు ప్రభుత్వం, రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతుల కొరకు పాటుపడుతున్న ప్రభుత్వమని మనం చెబుతూ అమలు చేయకపోతే తరువాత మళ్లీ రైతుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత, రుణాలు, అప్పులు ఇవ్వండని ఆందోళన రావడానికి ఆస్కారం ఉంది. అందువలన మంత్రి గారు ఎప్పటిలోగా బ్యాంకుల ద్వారా కొత్త రుణాలు ఇప్పిస్తారు? అలాగే కౌలు రైతులకు సంబంధించిన అప్పుల సమస్యను ఎప్పటిలోగా పరిష్కరిస్తాం అనే విషయాన్ని చాలా క్లియర్‌గా చెబితే బాగుంటుందని తమరి ద్వారా అడుగుతున్నాను. వరదల వలన పంటలు నష్టపోయిన రైతులకు సంబంధించి కూడా ఒక సామెత చెప్పినట్లు దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగాయని, కాబట్టి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవడానికి చర్యలు తీసుకోకపోతే మనం కంప్యూటర్ యుగంలో ఉన్నాం, నిముష, నిముషానికి మాట్లాడుకోవడానికి సెల్‌ఫోన్లు వచ్చాయి, టెక్నాలజీ పెరిగింది. ఇంకా ఆలస్యం చేయకుండా నష్ట పరిహారం ఎప్పటిలోగా అందిస్తారని అడుగుతున్నాను.

కరీంనగర్, అదిలాబాద్, వరంగల్‌లో అక్కడక్కడ చెరువులు, కుంటలు తెగిపోయిన పరిస్థితి ఉంది. రోడ్లు తెగిపోయిన పరిస్థితి ఉంది. నిన్ననే గుంటూరు, కృష్ణా జిల్లాల గురించి ప్రస్తావించాను. వీటన్నిటికి సంబంధించి కూడా ఎప్పటిలోగా ఆ పనులు పూర్తి చేస్తారని నేను తమ ద్వారా మంత్రి గారిని, ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. సరియైన సమాధానం చెప్పించాల్సిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

మేడమ్, డిప్యూటీ స్పీకర్ : కేశవ్ గారూ మీరు మాట్లాడవద్దని చెబితే మధ్యలో మాట్లాడుతూనే ఉన్నారు కదా. మీరు మాట్లాడటం లేదని నాకు నమ్మకం కుదరనివ్వండి మీకు మాట్లాడేందుకు అవకాశం ఇస్తాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి ప్రధానంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల గురించి చర్చ చేయాలనుకొన్నాం. దానితోపాటు ఎరువుల పంపిణీ, విత్తనాలు, రుణాల పంపిణీ, ఈ విషయాలపైన చర్చ చేయాలనుకున్నాం. విత్తనాలకు సంబంధించి మంత్రి గారు 40 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా సుమారు 14 లక్షల క్వింటాళ్లు మాత్రమే సరఫరా చేసిన మాట వాస్తవమా కాదా? అందులోనూ ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా 17 లక్షల క్వింటాళ్లు సరఫరా చేయగాఇంకా 9 లక్షల క్వింటాళ్ల కొరత ఈ రాష్ట్రంలో ఈరోజు విత్తనాలకు సంబంధించి ఉంది. ఎరువులు కూడా 3.25 లక్షల టన్నుల డిఏపి కాంప్లెక్స్ యూరియా ఎరువుల అవసరం ఉంటే ఇంకా 13 లక్షల టన్నుల కొరత ఉన్నటువంటి విషయం వాస్తవమా, కాదా? కంపెనీల వారీగా తీసుకుంటే ఈ నెల 21 వరకు జువారి ఇండియా లిమిటెడ్ వారు 30880 టన్నుల ఎరువుల సరఫరా కావాలని కోరితే కేవలం 9276 టన్నులు సరఫరా చేసిన విషయం వాస్తవమేనా అని క్లారిఫికేషన్ అడుగుతున్నాను. అదే విధంగా ఐపిఎల్‌కి సంబంధించి రెండు లక్షల టన్నుల ఎరువుల అవసరం ఉంటే 1.06 లక్షల టన్నుల ఎరువుల సరఫరా చేసిన విషయం వాస్తవమేనా? స్పిక్ కంపెనీ మన రాష్ట్రానికి 6600 లక్షల టన్నుల అవసరం ఉంటే ఒక్క బస్తా కూడా ఇవ్వనటువంటి విషయం వాస్తవమేనా? ఇంకా కాంప్లెక్స్ ఎరువుల సరఫరా పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నటువంటి విషయం వాస్తవమా? 7.03 లక్షల టన్నుల అవసరం ఉంటే 5.33 లక్షల టన్నులు సరఫరా చేసిన విషయం వాస్తవమా? వర్షపు హెచ్చరికలకు సంబంధించిన వ్యవస్థలు జిల్లాలో ఉన్నాయా, ఉంటే అవన్నీ పని చేస్తున్నాయా? కొన్ని సార్లు ముందుగానే అప్రమత్తం చేస్తున్నప్పటికీ ఎందుకు మనం నష్టాన్ని నివారించ లేకపోతున్నాం? ముంపు జిల్లాల్లోని పంటలు రైతుల పరిస్థితి ఈ రోజు వారికి సంబంధించిన నివారణా కార్యక్రమాలు ఎంత వరకు తీసుకున్నారు?

మ. 2.00

జిల్లాలలో ముంపు ప్రాంతాలలో పునరావాస చర్యలు ఏ రకంగా ఉన్నాయి? ఇంకా ఏఏ ప్రాంతాలు మునిగి ఉన్నాయి? పశు నష్టం, ప్రాణ నష్టానికి సంబంధించి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకున్నది? వర్షాల వల్ల అధ్వాన్నంగా మారిన రోడ్ల పరిస్థితి ఏమిటి, వివిధ జిల్లాలలో వాన నీరు పోవడానికి డ్రైనేజి వ్యవస్థ సరిగా లేదు దానికి సంబంధించి ఏఏ చర్యలు తీసుకున్నారు? ప్రతి సారీ ముంపు ప్రాంతాలకు అధికారులకంటే మీడియా వాళ్లు ముందుగా వెడుతున్నారు. ఇది వాస్తవమా, కాదా ? ముంపు తీవ్రతను తగ్గించడంలో చెరువులు, కాల్వలు, కుంటలు, కరకట్టలు, డ్రైనేజిల పాత్రపై ప్రభుత్వానికి ముందుచూపు ఉన్నదా లేదా? వీటిపై క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ప్రతి సంవత్సరం వరదల సమయంలో కరకట్టలకు గండ్లు పడడం జరుగుతున్నది. వీటి యొక్క నాణ్యతా విషయాలలో ప్రభుత్వం పరిశీలన చేస్తోందా

అనేవి చెప్పవలసిందిగా కోరుతున్నాను. ముంపుకు సంబంధించి ప్రభుత్వం ముందు జాగ్రత్తగా ఏఏ చర్యలు చేపడుతున్నది వాటికి సంబంధించిన యాక్షన్ ప్లాను ఉందా? లేక చేతులు కాలాక ఆకులు పట్టుకుంటారా? ప్రతి సంవత్సరం ఇదేవిధంగా జరుగుతున్నది. మంత్రిగారు ఇచ్చిన నివేదికలో రు. 1,100కోట్లు నష్టపరిహారం అవసరమని చెప్పారు, ఈ సొమ్మును ఎక్కడ నుండి సర్దుబాటు చేస్తున్నారు? ముఖ్యమంత్రిగారు కేంద్ర బృందాన్ని పరిశీలనకు పంపవలసిందిగా కేంద్రప్రభుత్వానికి ఉత్తరం వ్రాశారు, మరి మిగతా రాష్ట్రాలలో కూడా ఈ కేంద్రబృందాలు, ప్రధానమంత్రి అందరూ తిరిగి వెడుతున్నారు కనీసం మనరాష్ట్రానికి ఒక్కరు కూడా రాలేదు, లేఖకు బదులు కూడా రాలేదు. ఇంతకు ముందు జిల్లాలలో ముంపుకు గురైన సందర్భాలనుండి ఈ ప్రభుత్వం ఏమైనా గుణపాఠం నేర్చుకుందా? నగరంలో కూడా రోడ్లు బాగా దెబ్బతిన్నాయి, ప్రమాదాలు జరుగుతున్నాయి వీటికి సంబంధించి మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అమ్మా, నేను ఒక్కటే చెప్పదల్చుకున్నాను – గౌరవముఖ్యమంత్రిగారి నాయకత్వంలో గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో రైతులకు మేము చెయ్యడానికి అవకాశమున్న ప్రతి చిన్న ప్రయత్నమైనా సరే అన్నీ చేస్తున్నాము. ఏ ఒక్క రైతుకైనా ఇబ్బంది నష్టం కలిగినా మేము క్షంతవ్యులము. నేను చంద్రబాబు నాయుడుగారిని ఒక్కటే అడగదల్చుకొన్నాను – తొమ్మిది సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఉన్నారు మీరు ఏ రోజు కూడా కనీస మద్దతు ధర పెంచాలని గానీ, వరికి గోధుమకు తేడా ఉంది, ఉండకూడదని కేంద్రప్రభుత్వాన్ని అడగలేదు, వ్యవసాయమే శుద్ధ దండుగ అన్నారు, రైతులను వేధించారు ఇప్పటికైనా మీరు రైతులను అన్‌కండిషనల్‌గా క్షమాపణ చెబుతారా లేదా? ఇప్పటికీ మీ పేరు చెబితే కాడికి కట్టిన ఎద్దు కూడా పరిగెత్తుకు పోతుంది.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలను వదిలి వెల్ వద్దకు వచ్చారు. )

ఇప్పుడు ఒక్క రైతు ఇబ్బందుల్లో ఉన్నా క్షమాపణ చెప్పడానికి మాకు అభ్యంతరం లేదు. మీరు రైతులను హింసించారు. ఇప్పుడైనా రైతులకు క్షమాపణ చెప్పండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఎన్. రఘువీరారెడ్డిని ఉద్దేశించి 'అన్నీ అబద్ధాలు చెబుతున్నారు, తప్పులు చెబుతున్నారు, ఎరువుల గురించి మాట్లాడాలి, ఎరువులు ఇవ్వాలి ' అంటూ నినాదాలు చేస్తూ పోడియం వద్దకు వచ్చారు. )

సత్యహరిశ్చంద్రుడు పోతూ పోతూ మరో సత్యహరిశ్చంద్రుడిగా చంద్రబాబునాయుడుని ఉంచి వెళ్లారు. మేము అసత్యాలు మట్లాడతామా? మీరొక్కళ్లే సత్యాలు మాట్లాడతారా? ఆడిన మాట తప్పని ప్రభుత్వం ఏదైనా ఉంటే అది వై.యస్. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వమని చెప్పడానికి మేము గర్వపడుతున్నాము.

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేము చెప్పిన మాటకు కట్టుబడి వుండమా? డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఆడిన మాట తప్పని ప్రభుత్వం ఏదైనా వుంది అంటే అది డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వమని గర్వంగా నేను మనవిచేస్తున్నాను. మీరు ఎంత సత్యవంతులో రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని అన్నారు, 50 రూపాయలకు ఒక హార్సు పవర్ కరెంటు కొనసాగిస్తామని అన్నారే. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని కొనసాగిస్తామని అన్నారే, చివరకు అతను ఎంత సత్యహరిచ్చంద్రుడు అంటే పిల్లను ఇచ్చిన మామ మీద చెప్పులు వేయించి కుర్చీలాగి ఆ కుర్చీకోసం కక్కుర్తి పడి లాక్కున్నటువంటి నీవా సత్యవంతుడవని అడుగుతున్నాను. వారు రైతుల గురించి మాట్లాడేటప్పుడు వినడానికి కూడా వాళ్లకి ఆ భగవంతుడు ఓపిక ఇవ్వడు. దానికి కూడా అడ్డుకుంటారు. బజారు మనుషులు లాగా నిల్చిపోవల్సిందే మీరు. మీరు మళ్లీ అసెంబ్లీలోపలకి వచ్చే పరిస్థితి వుండదు. అసత్యాలు చెప్పడమనేది నాకు కాదు, రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో, మా ఇంటా వంటా అసత్యాలు చెప్పడం అనేది వుండదు అనేటటువంటి విషయాన్ని మనవిచేస్తున్నాను. ఏమి క్లారిఫికేషన్ అడుగుతారు వీళ్లు? ఇవాళ ఏమంటారు? రోజు ఏదేదో ఒక్కొక్కసారి ఒకరకమైన స్టేటుమెంటు ఇస్తామని అన్నారు. ఉన్నటువంటి విషయాలు చెబుతూవుంటే పెద్దలు చంద్రబాబానాయుడుగారికి అవగాహన ఎంత వుంది అంటే, ఇప్పుడే అంటున్నారు. మీరు ఢిల్లీ నుంచి ఎరువులు ఎప్పుడు వస్తుందని చెప్పండి అంటున్నారు. ఢిల్లీ నుంచి ఎరువులు వస్తుందా సర్? ఎట్లాసర్, ఇలా మాకు అయితే అవగాహన లేదు . ఎందుకంటే మీరు ఈ సభలో చెప్పినారు. నాకు ఈ రాష్ట్రంలో ఒక్క ఎకరాభూమి కూడా లేదని అన్నారు. ఎకరా భూమి కూడా లేకుండా మీరు 3, 4 వేల కోట్ల రూపాయలు మీరు సేద్యంచేసి సంపాదించిన నీతి మంతులు. మీరు వ్యవసాయం గురించి మాకు పాఠాలు చెబుతారా? ఇంకా పది జన్మలు ఎత్తాలి వ్యవసాయం గురించి మళ్లా మీరు తెలుసుకోవాలంటే, ఢిల్లీ నుంచి ఎరువులు వస్తాయా మేడమ్, రైతులు వింటే ఏమి అనుకుంటారు. ఇవాళ అంటా వున్నారు. రామనారాయణరెడ్డిగారు, చిన్నారెడ్డిగారు ఏదో అన్నారని వాళ్లు అన్నది నేను అన్నది ఒక్కటే. కేంద్ర ప్రభుత్వం మాకు అవసరమైన ఎరువులు ఇస్తామంది. కాని విధానంలో కొన్ని లోపాలు ఉన్నాయని మాట అన్నాము. అది వాళ్లు అన్నటువంటిది కూడా. ఇతను(చంద్రబాబునాయుడుగారు) అన్నాడు ఈరోజు కర్నూలులో నాకు బంధులు వున్నారని, ఎవరా బందువులు చూపించు స్వామి , ఇప్పుడే మా అధికారులు ఇచ్చినారు. సరస్వతి కెమికల్సు అనేటటువంటిది వున్నది, వాళ్లు ఎవరు నాకు తెలియదు. అక్కడ పోలీసు కేసు పెట్టాము. క్రిమినల్ కేసు పెట్టాము. శాంపిల్సు లేబరేటరీకి పంపినాము. ఇప్పటికే షోకాజ్ నోటీస్ ఇచ్చినాము. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాము.

(అసమర్థ మంత్రి రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేశారు)

వీళ్లు ఎవరో నాకు తెలియదు అనవసరంగా ఎవరో చెవికొరికితే మీరు ఆపాదించేటటువంటి ప్రయత్నం మీరు చేయవద్దు అని కోరుతున్నాను. వీరు చాలెంజి చేస్తావున్నారు, మేము చాలా చాలెంజెస్ చేశాము అయినా వాళ్ల చాలెంజికి తలఒగ్గుతున్నాము. ఎరువుల గురించి అంటుఉన్నారు కొన్ని చోట్ల లోపాలు ఉన్నాయని మాట చెబుతున్నారు. ఎక్కడికైనాపోదాము, ఎక్కడికి వద్దు మా వూరు నీలకఠాపురం వద్దు, మా ముఖ్యమంత్రిగారి వూరికి వద్దు. మీ సొంతవూరు నారావారిపల్లెకు ఇప్పుడే బయలుదేరుదాము రండి మీరు, లేక మీ కుప్పం పోదాంరండి అక్కడ ఇబ్బంలు వుంటే వెంటనే నేను సవరిస్తాను. నిజంగా అదే వుంటే మా దృష్టికి ఎందుకు తీసుకురాలేదు. మళ్లీ 7 గంటల కరెంటు గురించి మాట్లాడతావున్నారు. మేము 12 గంటలని ఎన్నికల

ప్రణాళికలో చెప్పినామా? ఖచ్చితంగా మేము చెప్పింది ఎన్నికల ప్రణాళికలో 7 గంటలు ఉచిత కరెంటు ఇస్తామని అన్నాము 7 గంటలు కరెంటు ఇస్తున్నాము. మళ్లీ మా రాజశేఖరరెడ్డిగారే ముఖ్యమంత్రిగా అవుతారు, రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న అన్ని రోజులు ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుంది. ఈ రోజు రుణ మాఫీ గురించి, వీళ్లు 7 రాష్ట్రాలలో ఆంధోళన చేసినారు కాబట్టి ఈ రోజు కేంద్ర ప్రభుత్వం రుణ మాఫీ చేసిందని అంటున్నారు. మీరు పోరాటం చేస్తేనే ఈ రోజు కేంద్ర ప్రభుత్వం రుణాలు మాఫీ చేస్తే మీరు 9 సంవత్సరాలు అధికారంలోవున్నప్పుడు 4 సంవత్సరాలు కరువు వుంటే ఎందుకు మీరు రుణ మాఫీ చేయకుండా పోయినారు. మీరు ప్రజలను క్షమాపణ అడుగుతారా అని నేను అడుగుతున్నాను. 5 వేల రూపాయలు బిక్షమని అంటే రైతులు బిక్షగాళ్లలా కనిపిస్తున్నారా మీకు. ఇప్పటికే మీ సీటు ఊడినా కూడా ఇంకా రైతులను వేదించేటటువంటి భాష వాడి ఇవాళ బిక్షమా 5 వేల రూపాయలు, అంత తక్కువగా కనిపిస్తున్నారా రైతులు. దీనికి అతను క్షమాపణ చెప్పవలసిన అవసరం వుంది. ఈ 5 వేల రూపాయలు అక్టోబరులో ప్రతి రైతుకు చెక్కు ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. వీరు అంటున్నారు. వీళ్లు అధికారంలోకి వస్తే బిసిలకు అప్పులు రద్దు చేస్తారు అట. ఎప్పుడో అప్పులు రద్దు చేశాము. ఎస్.సి., ఎస్.టి. బిసి, మైనారిటీస్‌కు, వారు కార్పొరేషన్‌లో పొందిన ప్రతిపైసాను కూడా ఇప్పటికే రద్దు చేసినాము. దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు రద్దు చేసినాము. అది కూడా తెలియకుండా ఇతను వస్తే చేస్తాడట వచ్చేది కలే సర్, ఎం.ఎస్‌పి గురించి మాట్లాడుతారు, ఎట్లా మాట్లాడుతారు అండీ మీరు? మీ 9 సంవత్సరాలలో 60 రూపాయల మాత్రమే పెరిగితే ఇప్పుడు 300 రూపాయలు పెంచితే వీరు వెయ్యి రూపాయలు అంటున్నారు. మేము తీర్మానం చేసింది 1300 రూపాయలు కావాలని చెప్పి తప్పకుండా సాధిస్తాము దానిలో ఏమి అనుమానం లేదు. ఎరువులకు సంబంధించి వీళ్ల ప్రభుత్వంలో ఎరువుల అవసరం లేకుండా పోయింది. ఎరువుల అవసరం లేని రాజ్యం కంటే, ఎరువులు అవసరంవున్న ఈరాజ్యం కావాలని అనేటటువంటిది రాష్ట్రం అంతటా వున్నారు. వాళ్ల కాలంలో చివరికి ఉన్న ఎరువులు కూడా వాడే పరిస్థితి లేదు. ఈ రోజు ఇన్‌ఫ్లేషన్ గురించి మాట్లాడుతున్నారు. జపాన్, అమెరికా లాంటి దేశాల్లో ఇన్‌ఫ్లేషన్ వుంది. 197 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు పండించినంత మాత్రాన అన్ని మన దగ్గరనే వుండవు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చినటువంటి మార్పులో ఇన్‌ఫ్లేషన్ తెలుసు. రోజు మిస్‌లీడ్ చేసే ప్రయత్నం చేయవద్దు అని కోరుతున్నాను. జైతీఘోష్ కమీషన్ రిపోర్టు పూర్తిగా అమలు పరుస్తావున్నాము. ఎం .ఎస్. స్వామినాథన్ గారి రిపోర్టు కేంద్ర ప్రభుత్వంలో వాళ్లు మంత్రివర్గ ఉపసంఘాన్ని వేశారు. అది కూడా నివేదిక వస్తూనే అమలుపర్చడం జరుగుతుంది. ఇదివరిలో మేము ఇప్పటికే చాలా పెద్ద ఎత్తున అమలు పరుస్తావున్నాము. సీడ్ బిల్లు గురించి చెప్పినారు. సీడ్ బిల్లు లేకపోయినా ఖచ్చితంగా వ్యవహరిస్తున్నాము. సీడ్ బిల్లు రావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎరువులకు సంబంధించి రాజేందర్‌గారు వైట్ పేపర్ అడుగుతున్నారు. తప్పకుండా అని ప్రయివేటు డీలరు కాని సింగిల్ విండో సొసైటీ కాని మార్కెటింగ్ యార్డు కాని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు కాని రైతు మిత్రా గ్రూపు కాని ఎక్కడెక్కడ గ్రామాల్లో ఎంతెంత ఎరువులు పంపిణి చేసినామో ఖచ్చితంగా వెంటనే వైట్ పేపర్ కూడా ఈ ప్రభుత్వం ఇస్యూ చేయడం జరుగుతుందని ఎరువులకు సంబంధించిన విషయాన్ని నేను మనవిచేస్తున్నాను.

మ.2.20

నోముల నర్సింహయ్య గారు అడిగినారు. నిజామాబాదు జిల్లాలో 18,000 మెట్రిక్ టన్నుల డిఏపి ప్లాన్ చేస్తే, 22, 000 మెట్రిక్ టన్నులు ఇచ్చాం. కాంప్లెక్స్ ఎరువులు 49,000 మెట్రిక్ టన్నుల ప్లాన్ చేస్తే, 44, 000 మెట్రిక్ టన్నులు ఇచ్చాం. మిగిలినవి కూడా ఇస్తాము. ఆదిలాబాదులో 22,000 మెట్రిక్ టన్నుల డిఏపి ప్లాన్ చేస్తే, 25, 000 మెట్రిక్ టన్నులు ఇప్పటికే సరఫరా చేశాం. కాంప్లెక్స్ ఎరువులు 18,000 మెట్రిక్ టన్నుల ప్లాన్

చేస్తే, 23, 000 మెట్రిక్ టన్నులు ఇచ్చాం. వరంగల్ జిల్లాలో కూడా 15,000 మెట్రిక్ టన్నుల డిఏపి ప్లాన్ చేస్తే, 24, 000 మెట్రిక్ టన్నులు ఇచ్చాం. కాంప్లెక్స్ ఎరువులు 26,000 మెట్రిక్ టన్నుల ప్లాన్ చేస్తే, 33, 000 మెట్రిక్ టన్నులు ఇచ్చాం. అదేవిధంగా నల్గొండలో కూడా 25,000 మెట్రిక్ టన్నుల డిఏపి ప్లాన్ చేస్తే, 31, 000 మెట్రిక్ టన్నులు ఇచ్చాం. కాంప్లెక్స్ ఎరువులు 47,000 మెట్రిక్ టన్నుల ప్లాన్ చేస్తే, 48, 000 మెట్రిక్ టన్నులు ఇచ్చాం. ఇంకా అవసరమున్నటువంటి ఎరువులను కూడా ఇస్తాము. కొన్ని కంపెనీలను గురించి కిషన్ రెడ్డి గారు చెప్పారు. కొన్ని కంపెనీలు ఇవ్వకపోయినా భారత ప్రభుత్వం నుంచి కూడా ఎప్పటికప్పుడు తెప్పించుకొని ఇవ్వడం జరుగుతుందనేది నేను మనవి చేస్తూ, కిషన్ రెడ్డి కూడా వర్షాలు వస్తే బాధపడుతాడు అని అనుకోలేదు. ఒకవేళ తెలుగు దేశం పార్టీ వర్షాలు వస్తే బాధపడుతారని, నేను అర్థం చేసుకోగలుగుతాను. కాని, కిషన్ రెడ్డి గారు కూడా వర్షాలు వస్తే బాధపడితే ఎట్లా? నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఎరువుల విషయంలో కాని, విత్తనం విషయంలో కాని, 5,000 రూపాయలు ఇచ్చే విషయంలో కాని, అందరికీ రుణాలు ఇప్పించే విషయంలో కాని, ప్రతి అంశములో కూడా ఈ ప్రభుత్వం రైతులతో మమేకమై రైతులకు సౌకర్యాలు చేస్తుంది. మీరు వద్దని అన్నారు. రాజ శేఖర రెడ్డి గారి ప్రభుత్వాన్ని రైతుల వ్యతిరేక ప్రభుత్వమని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. రాజ శేఖర రెడ్డి గారి ప్రభుత్వాన్ని రైతు వ్యతిరేక ప్రభుత్వమని చెప్పే వాడు, చెప్పగలిగినటువంటి వాడు ఇంకా ఈ భూమి మీద పుట్ట లేదు. పుట్టబోడు అనే విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను. ఇది రైతు ప్రభుత్వమని, రైతుకు అంకితమైనటువంటి ప్రభుత్వం. మీది దిగజారినటువంటి పార్టీ.

(పోడియం వద్ద వున్న తెలుగు దేశం పార్టీ సభ్యులు ఉపాన్యాసాలు మాకు ఇవ్వవద్దు అనే నినాదాలు చేసారు.)
మీరు అపొజిషన్‌లో గెలువ లేరు. మీరు ప్రభుత్వంలో గెలవ లేరు. మీరు అనర్హులు, మీరు అసమర్థులు. ఇది రైతు ప్రభుత్వం రైతుల కోసం మేము ఎంత వరకైన చేస్తామని నేను మనవి చేస్తున్నాను.

(పోడియం వద్ద వున్న తెలుగు దేశం పార్టీ సభ్యులు రైతులకు ఎరువులు ఇవ్వలేని వ్యవసాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలి అనే నినాదాలు చేసారు.)

డా. వై యస్. రాజ శేఖర రెడ్డిః ఒక రెండు నిమిషాలు కూర్చుటారమ్మా. అయితే రెండు నిమిషాలు కూర్చొరా, o.k.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః మీకు అవకాశం ఇస్తాను. దయచేసి కూర్చోండి.

డా. వై యస్. రాజ శేఖర రెడ్డిః అధ్యక్షా, ఈ సభ ద్వారా సభ్యులకు, రాష్ట్ర ప్రజలందరికీ ఒకే ఒక విన్నపం చేయాలని అనుకుంటున్నాను. ఇది ఎరువులకు సంబంధించిన సమస్య. అనవసరంగా పెద్దది చేయవద్దు.

(పోడియం వద్ద వున్న తెలుగు దేశం పార్టీ సభ్యులు ఉపాన్యాసాలు మాకు ఇవ్వవద్దు అనే నినాదాలు చేసారు.)
ఇనిషియల్‌గా చిన్న చిన్న ట్రాన్స్‌పోర్టు ప్రాబ్లమ్స్ కానివ్వండి. కేంద్ర ప్రభుత్వం కొనటంలో గాని కొంత అలస్యం అయింది. కాబట్టి ఇనిషియల్‌గా కొంత సమస్యలు వున్నాయి. ఏ విధంగాను, ఏ ఒక్క చోట ఇబ్బంది లేకుండా, ప్రతి రైతుకు అవసరమైన ప్రతి క్వింటాల్ ఎరువును కూడా తప్పనిసరిగా ఇచ్చే ఏర్పాటు చేస్తాము. ఏ ఒక్కరు కూడా దీని గురించి అనవసరంగా ఆవేశపడకుండా, ఏదైనా రైతులకు సంబంధించి మేలు చేసే విధంగా ప్రయత్నం చేయండి. మీరు అధికారంలో వున్న 9 సంవత్సరాలలో రైతులకు ఒక మేలు జరుగ లేదు. రైతులు

అన్యాయం అయిపోయారు. ఈ వేళ రైతులు బాగు పడుతున్నారు. ఆ బాగుపడే రైతులను మీరు చేసే చర్యల వల్ల, మీరు చేసే ఆలోచనల వల్ల నష్టపరచవద్దని కోరుతున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకుడు గారి గురించి మాట్లాడుతున్నాను. వారిని చూసి వారి భయం మిమ్ములను వెంటాడుతుంది. అధ్యక్షా, సామెతలు ఊరికే పుట్టవు. సరిగ్గా చంద్రబాబు నాయుడు గారి పరిస్థితి ఎట్లా వుందంటే భయపడే వారందరూ నా చుట్టు భయంతో వుండాలని అంటారు. అట్లాగా భయపడే వారందరూ నా చుట్టు పండుకోవాలని చెప్పి ఒక పెద్ద మనిషి అన్నట్లుగా చంద్రబాబు నాయుడు గారు కూడా ప్రతి రోజు వాళ్లు వస్తారు. కమ్యూనిస్టులు వస్తారు మాతో, సిపిఐ వాళ్లు వస్తారు మాతో, సిపియం వస్తారు మాతో, టిఆర్ఎస్ వస్తాది, చిరంజివి గారు మాతో వస్తారని చెప్పుకుంటున్నాడు. మీరందరూ కూడా కలిసి మమ్ములను ఏమి అయిన చేయాలని అనుకుంటే, ఎవ్వరూ ఏమి చేయ లేరు. రాష్ట్ర ప్రజలు మాతో వున్నారు. రాష్ట్రంలో రైతులు మాతో వున్నారు. రైతు కూలీలు మాతో వున్నారు. అనవసరంగా ఇష్యూను పెద్దది చేయ వద్దు అని మట్టుకు కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM DY. SPEAKER : The House is adjourned to meet again at 8.30 am on Thursday, the 4th September, 2008.

(The House then adjourned at 2.25 pm to meet again at 8.30 am on Thursday, the 4th September, 2008.)